వేంకటరత్నకవి, కోపల్లె

మారుతివిజయము అను మైరావణవధ

తెనాలి, 1924

Record no. 150

Vēṅkaṭaratnakavi, Kōpalle

Mārutivijayamu anu Mairāvaṇavadha

Tenāli, 1924

Record no. 150

Bibliographic Record Target

వేంకటరత్నకవి, కోపల్లె.
మారుతివిజయము అను మైరావణవధ / ఇది కోపల్లె వేంకటరత్నకవి విరచితము. - 1. ముద్రణ. - తెనాలి : తోట వేంకటాచలదాసు, 1924.
(2), 4, 1-18, 18 (a) - 18 (d), 19-84 p. :port. ;19 cm.
Record no. 150

Vēṅkaṭaratnakavi, Kōpalle.
Mārutivijayamu anu Mairāvaṇavadha / idi Kōpalle Vēṅkaṭaratnakavi viracitamu. - 1. mudraṇa. - Tenāli : Tōṭa Vēṅkaṭācaladāsu, 1924.
(2), 4, 1-18, 18 (a) - 18 (d), 19-84 p. :port. ;19 cm.
Record no. 150

తె॥సం॥

శం. కో – వైం

7076

తె॥సం॥

శం. కో – వైం

సారస్వత నికేతనము, వేటపాలెము

గ్రంథసంఖ్య 7076

ఈ గ్రంథమును ఇందుక్రింద కడపటిదిగా వ్రాయబడిన తేదీకి

లో ఇవ్వవలెను.

28.3.42		
4.6.42		
15.3.46		
23.6.46		
3.9.46		
5.10.46		
26.12.46		
9.3.47		
21.4.47		
7.6.47		
15.2.48		
11.4.48		
13.4.48		
3.2.56		
17.12.56		
25.5.65		
6.10.66		
3.4.80		

ఓం

సారస్వతనికేతనము - వేటపాలెము

జయంత్యుత్సవములు

ఆహ్వానము

స్వస్తి శ్రీ వృషనామసంవత్సర ఆశ్వీయుజ శు 3 మంగళవారము నుండి శు ౧౦ లు మంగళవారము (23-9-41 నుండి 30–9–41) వరకు జరుపబడు **24** వ జయంత్యుత్సవసభలకు తాము బంధుమిత్రులతో విచ్చేసి నన్నానందింపజేయ వేడుచున్నాడను.

30–9–41 తేదీ మంగళవారమున జరుగు
ఇరువదిమూడవ వార్షికోత్సవసభకు
గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి

శ్రీ దంతాల రామయ్యనాయుడుగారు

అధ్యక్షతవహించుటకు దయతో నంగీకరించిరి.

వేటపాలెము,
17–9–41.

పూటుకూరు జయరామదాసు,
ధర్మకర్త.

(పోషకవర్గసభ్యులకు కృతానేకవందనములతో)

కార్యక్రమము ప్రకటనాలయమందు ముద్రింపబడినది

కార్యక్రమము

7076

23—9—41 మంగళవారము

'హిందూమతము' (ఉపన్యాసము)—

శ్రీయుత జటావల్లభుల పురుషోత్తముగారు, M. A.

కొవ్వూరు సంస్కృతకళాశాల ప్రధానాచార్యులు

24—9—41 బుధవారము

'ఉత్తమకావ్యము' (ఉపన్యాసము)—

శ్రీయుత జటావల్లభుల పురుషోత్తముగారు, M. A.

25—9—41 గురువారము

'భారతసమస్య' (ఉపన్యాసము)—

శ్రీయుత ముదిగంటి జగ్గన్న శాస్త్రిగారు, B. A.

పల్లెటూరు గ్రంథమండలి సంపాదకులు, తణుకు.

26—9—41 శుక్రవారము

'శ్రీదేవీలాస్యము - మతదృష్టి' (ఉపన్యాసము)—

శ్రీయుత జమ్మలమడక మాధవరామశర్మగారు,

తెనాలి సంస్కృతకళాశాలాచార్యులు.

27—9—41 శనివారము

'ఆత్మదర్శనము' (ఉపన్యాసము)—

శ్రీయుత కొండూరు వీరరాఘవాచార్యులుగారు,

(ఉభయభాషాప్రవీణ, కోపల్లి.)

మారుతి విజయము.

అను

మైరావణవధ.

కోపల్లె వేంకట[illegible] కవి

విరచితము.

ప్రథమ ముద్రణము. 1000 ప్రతులు.

ప్రకాశకుడు

తోట వేంకటాచలదాసు,

తెనాలి.

రజత ముద్రణాలయము.

1924.

ఖండాదారులకు 0—8—0 సర్వస్వామ్యసంకలితము. ఇతరులకు 1—0—0

విజ్ఞప్తి.

పాఠకమహాశయులారా!

నాకీ నాటకమును రచింపవలెననుకోరిక చాల కాలముక్రిందటనే జనించినది. కాని కార్యాంతరములచే నయ్యది కొనసాగదయ్యె. గతసంవత్సరము నాయాప్తులలోఁ గొందఱీ నాటకమును వ్రాయుటకు నన్నుఁ బ్రోత్సహించినందున సుమారొక మాసము కాలములోనే దీనిని ముగింపఁగల్గితిని. కాని ద్రవ్యలోపముచేఁ బ్రచురింప వలనుపడదయ్యె. నేటికి మన్మిత్రులును సుబోధినీ గ్రంథమాలాధ్యక్షులును నగు మ. రా. రా. శ్రీ. తోట వేంకటాచలదాసుగా [illegible] స్వార్థముగా నీ నాటకమును వారి గ్రంథమాలయందుఁ [illegible] దులకు వారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. నాటక [illegible] కిది మే ప్రథమంబుగాన నిందలిదోషంబుల మన్నింపఁ బండితవర్యుల బద్ధాంజలి పూర్వంబుగా వేడుచున్నాడను.

చల్లపల్లి,
24—4—1924.

ఇట్లు
బుధజనవిధేయుఁడు,
కొప్పల్లె వేంకటరత్నం.


ఉ. నాటకముల్ రచించుటకు • నాకు నిదే ప్రథమంబటంచుఁ దా
గాటపుమైత్రి నివ్వటిలఁ • గన్గొని నాటకమందు నెందునే
లోటులు లేకయుండ నవ • లోకనముం బొనరించి తెల్పి తో
డ్పాటయినట్టి సూరకవి • వర్యున కెంతయు నేఁగృతజ్ఞుఁడన్.

ఇట్లు,
గ్రంథకర్త.

Koppalli Venkataratnam

Kommuri Veeraswamy naidu Gara

7086



కొప్పల్లె వేంకటరత్నకవి.

P. V. R

Ch. Krishnarao

... Chowdary Krishnarao

Kommuri Veeraswamy

Chakiri Krishnaswamy

To K. Ch. Kr

7 గుంటూరుజిల్లా

palle. Venkateswarlu

I st form

M. H. S School

Ongole

Kommuri Veeraswamy naidu Garu

సుబోధినీ గ్రంథనిలయము, తెనాలి.

ప్రధాన పోషకులు.

రా. రా. శ్రీ.	సంకాపీరభద్రయ్య శ్రేష్ఠిగారు.	తెనాలి.
,,	కొమ్మూరు చినహనుమంతరావు శ్రేష్ఠి గారు.	
,,	పెద్దిభొట్ల రామయ్యగారు.	,,
,,	పిల్లలమర్రి సోమయాజులుగారు.	,,
,,	మారొతు కోటయ్య చౌదరిగారు.	పేరకలపూడి.
,,	వాశిరెడ్డి కోటయ్య చౌదరిగారు.	చిన్నపాలెం.
,,	కన్నెగంటి వెంకటావుచౌదరిగారు.	నందివెలుగు.
,,	గవిని శాయన్న చౌదరిగారు.	జంపని.
,,	చదలవాడ భ్రమరామహేశ్వరరావు చౌదరిగారు.	...పూడి.
,,	సుంకర ప్రసన్నరాయుడుచౌ...	

పోషకులు.

సు. రా. రా. శ్రీ.	కామిశెట్టి వేంకటస్వామినాయుడుగారు.	తెనాలి.
,,	చుండూరు రామమూర్తి శ్రేష్ఠిగారు.	,,
,,	చుండూరు కామయ్య శ్రేష్ఠిగారు.	,,
,,	చుండూరు చిన్నసాంబయ్య శ్రేష్ఠిగారు.	,,
,,	చుండూరు పెదసాంబయ్య శ్రేష్ఠిగారు.	,,
,,	గుండాబత్తుల కుమారస్వామినాయుడుగారు.	,,
,,	అనుగోలు రుద్రయ్యనాయుడుగారు.	,,
,,	భమిడిపాటి వేంకటరమణయ్యగారు.	,,
,,	గుదిమెళ్ల రామానుజాచార్యులుగారు.	,,
,,	పసుపులేటి తాండవకృష్ణయ్యనాయుడుగారు.	గుంటూరు.
,,	...పుల్లక్క గారు.	తెనాలి.
,,	గోపరాజుల వెంకటసుబ్బారావుగారు.	,,
,,	వి. వి. ...చార్యులుగారు.	ఉప్పుటూరు.
,,	వేమూరి బక్క రామయ్య నాయుడుగారు.	
	...మొంటు.	తెనాలి.

సంపాదకీయ భూమిక.

పాఠక మహాశయులారా!

ఈ మారుతీవిజయమును నాటకరూపమున విరచించి సర్వ స్వామ్య సంకలితముగ మాగ్రంథమాల కొసంగి మాయుద్యమమునకుం దోడ్పడిన శ్రీయుత. కోపల్లె వేంకటరత్నకవిగారికి మాకృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచున్నాము. ఇట్లు,

సంపాదకుండు.

ఈనాటకమందు వచ్చు పాత్రలు.

పురుషులు.

ఆంజనేయుఁడు—కథానాయకుఁడు.

రావణుఁడు—రాక్షసప్రభువు. (లంకాధినాథుఁడు)

[illegible]ణుఁడు—రావణునిచారుఁడు.

[illegible]రావణుఁడు—పాతాళలంకాధీశుఁడు. (రాక్షసప్రభువు)

శ్రీరాముఁడు—అయోధ్యాధిపతి.

లక్ష్మణుఁడు—రామునితమ్ముఁడు.

సుగ్రీవుఁడు—వానరప్రభువు. (కిష్కింధాధిపతి)

విభీషణుఁడు—రావణునితమ్ముఁడు.

దీర్ఘనాశికుఁడు— } మైరావణుని భటులు.
వక్రదంతుఁడు— }

సుచరిత్రుఁడు— } మైరావణుని మంత్రులు.
వ్యాఘ్రదత్తుఁడు— }

సుమతి—మైరావణుని చెల్లెలికొడుకు.

పంచజనుఁడు—మైరావణుని సేవకుఁడు.

స్త్రీలు.

మదనమాలిని—మైరావణుని భార్య.

కుందలతిక— } మదనమాలిని చెలికత్తెలు.
మనోరమ— }

దోర్దండి—మైరావణుని చెల్లెలు.

ఇంకను కొందఱుభటులు మొదలగువారు వత్తురు.



మారుతి విజయము.

శ్రీనా౦బ
కో. వెం—రత్నం

(నాంది)

ఉ. శ్రీరమణీయమై భువిని ♦ జెన్నగు నర్కకుల[illegible]
సారసగర్భుప్రార్థనను ♦ సాధుహితం బొనరింపఁబుట్టి సీ
తారమణిన్ వివాహమయి ♦ దానవులన్ వధియించి భూసతీ
భారమువాపి భక్తులనుఁ ♦ బాలనఁజేసెడి రాముఁ డోముతన్.

(నాంద్యంత్యంబున సూత్రధారుండు ప్రవేశించి)

సూత్ర—సౌందర్యజితరతీవధూటీ! నటీ! నీయలంకారము పూర్తియైనచో నొక్కసారి యిటు రాగలవా?

నటి—(ప్రవేశించి) నాథా! ఏమి సెలవు?

సూత్ర—సఖీ! సకలవిద్వజ్జన పరిశోభితంబగు నీసభను దిలకించితివా? మనమేమో తమ్ములరింతుమను గొండంతయాశతో నిచ్చటికి విచ్చేసిన వీరి నేనాటకమాడి సంతసింపఁజేయనగునా యని యోజించుచుంటిని.

నటి—నాథా! ఈకాలంబున నాటకంబులకై వెదకికొనవలెనా? ఏయింటఁ జూచినను గన్పడే దొచ్చటఁజూచినను నాటకంబులే!

సూత్ర—అవునుకాని యీసదస్యుల నలరించుట కేదేని క్రొత్తనాటక మొకటుండిన బాగుండును.

నటి—క్రొత్తనాటకములకుమాత్ర మేమి కొదువ?

సూత్ర—అట్లుగాదు. అ[illegible] సందర్భమైన క్రొత్తనాటక మని నాయభిప్రాయము.

నటి—అటులైన మొన్నటిదినంబున మీ రేదియో క్రొత్త నాటకమును చెప్పుచుంటిరే! ఆనాటకమైన బాగుండునా?

సూత్ర—(జ్ఞప్తి నభినయించి) ఓహోహో! హనుమద్విజయము మాట యేనా?

నటి—అవును.

సూత్ర—మంచినాటకమును జ్ఞప్తికిఁ దెచ్చితివి. ప్రస్తుతమందిది మిక్కిలి యుపకరించును.

నటి—అట్లయిన దానిలోని కథయేమి?

సూత్ర—ఆంజనేయుఁడు మైరావణుని వధించుట.

నటి—ఇది యేపురాణములోనిది?

సూత్ర—ఇది యేపురాణమందున నున్నట్లు గాన్పింపదు గాని తక్కిన పురాణ గాథలవలె నిదియు జనసామాన్యంబునఁ బరిపాటి యైనది. దీనినే పూర్వకవీశ్వరుఁడగు మారయకవి ప్రబంధ రూపముగ రచియించెను.

నటి—దీని నిదివఱ కెవ్వరు నాటకరూపంబుగ రచియించి యుండ లేదా?

సూత్ర—ఇదివర కెవ్వరును రచియించినట్లు కనుపింపదు. ఏది యెట్లులున్నను యాజన్మబ్రహ్మచర్యవ్రతానుష్ఠానగరిష్ఠుండును,

భక్తాగ్రేసరుండును, భవిష్యద్బ్రహ్మయుఁ, గేవల భగవత్స్వరూపుఁడుగ నెంచి పూజింపఁబడు శ్రీయాంజనేయుని చరితమగుటవలనను, యిది గయోపాఖ్యానాది కథలవలె జనసామాన్యంబున విలసిన కథయైయుండియు నాటకరూపంబుఁ దాల్చుట కిదియే ప్రథమమగుటచేతను ప్రేక్షకుల నుల్లాసపఱుచు ననియే నాయభిప్రాయము.

నటి—సరే! ఇంతకును దీని రచియించిన కవి యెవరు?

సూత్ర—ఇదిగో చెప్పెద వినుము.

సీ. దివ్యతారకమంత్ర ♦ దీక్షాపరుండు వేం
కటరత్నసామఁ డే ♦ ఘనుని తాత
సదయుండు సద్బ్రహ్మ ♦ చారియా రాయ
భిఖ్యుఁ డేసుగుణాఢ్యు ♦ పెద్దతండ్రి
సంస్కృతాంధ్రకవిత్వ ♦ చతురకోవిదుఁడు కో
దండరామాఖ్యుఁ డే ♦ ధన్యుతండ్రి
విమలసచ్చారిత్ర ♦ విఖ్యాతయా శేష
మాంబాఖ్యతరుణి యే ♦ యనఘుతల్లి

తే. గీ. విమల కోపల్లెవంశ మే ♦ వినుతచరితు
నన్వయించెచు నలరారు ♦ నవనిమీద
నతఁడు విబుధజనవిధేయుఁ ♦ డమలయశుఁడు
నయవిదుఁడు వేంకటరత్న ♦ నాముఁ డబల.

నటి—ఓహోహో! ఇతఁడా! సరిసరి. ఈనూతనకవి యొనర్చిన నాటకంబు చేతనా! మనమీసభ్యుల రంజింపఁజేయుట. అందులో నాటక రచన కతని కిదియే ప్రథమముగాబోలు.

సూత్రి—ఓసి! వెఱ్ఱిదానా! నీకాసంశయ మవసరములేదు. ఏనున ప్రాజ్ఞులగు నీసభికులు కథాప్రాశస్త్యమునే జూతురుగాని కవితా

మాధురిమను గణింతురు. అదియునుగాక కవిగూడ వారి కీవిధంబున విన్నవింపఁగోరినాఁడు— ఓ విబుధాగ్రేసరులారా!

చ॥ పరమకృపాళుఁడై పరగు ♦ పాలకుఁ డీశ్వరుఁ డిచ్చినట్టి భా
సురమగు బుద్ధిసంపదల ♦ సొంపెసగదా కవనంబు గాన సా
దరమతిఁ దప్పులన్ విడిచి ♦ తద్దయు నొప్పులె జూడఁగోరెదన్
మురువుగఁ దేనెలాని వెసఁ ♦ బూవులవీడెడి తేంట్లకైవడిన్.

నటి—సరే! అట్లయిన నాలస్యమెందులకు వలయుపాత్రలను సిద్ధపఱుపవలయును గదా!

సూత్ర—అవును. పోదము పద. (ఇద్దరు నిష్క్రమింతురు.)

(ఇది ప్రస్తావన.)

శ్రీ

శ్రీకాకుళరమణసహాయం

శ్రీఆంజనేయస్వామినే నమః

మారుతివిజయము.

ప్రథమాంకము.

రంగము—రావణుని కొలువుకూటము.

రావణుని ప్రవేశము.

రావ—ఆహా! ఏమిది! అబ్బా! రాముబాణంబు లెంత [illegible]

మ॥ అకటా! మర్మములెల్లఁ గాలదొడఁగెన్ ♦ హా! రాముబాణాగ్నిచే
వికలంబయ్యె మనంబు దప్పివడమిన్ ♦ బీరమ్ము వమ్మయ్యెఁగా
ర్ముకఖడ్గాది సమస్తసాధన చయం ♦ బుల్ వోయె నేఁడాజిలో
సకలంబిట్టులు వ్యర్థమయ్యె నరిచే ♦ శౌర్యంబు లింకేటికిన్.

మున్నింద్రాగ్నియమ నైఋతి వరుణవాయు కుబేరేశానులతోఁ బోరితిని; గాని యీచురుకుదనంబును; నీలాఘవలక్ష్యశుద్ధులను, వారి యెడఁగాన. నేటిసంగరంబున యూపాక్షు, విరూపాక్షు, సుపార్శ్వులాదిగాఁగల కుమారవర్గంబును, వృశ్చికరోమ, సర్పరోములు మొదలుగాఁగల దండనాథులును మడసిరి. మూలబలంబంతయు నిర్మూలంబయ్యె. అది యేమిమాయయోకాని

ఉ. ఆలమునందు నేనెచట ♦ నారసి చూచినఁగాని రాముఁడా
భీలశరాళిఁ జిమ్ముచతి ♦ భీకరుఁడై కనవచ్చు దానవుల్
కాలునిరీతి వీనిఁగని ♦ కాల్కొలఁదిన్ బరువెత్తుచుండురా
కాలుఁడుగూడ వీనిగతి ♦ క్రౌర్యముజూపఁడు ప్రాణికోటిపై.

అప్పుడు కాదిప్పుడో! యేవస్తువుఁ గనుగొన్నను, నేనైనఁ జూచినను, నెవరిని బరికించినను, నాకు రామమయమై కాన్పించు. అష్టదిక్పాలయుతుండయిన యమకేశ్వరునిచే సహిత మూడిగ మొనరించుకొన్న నేనిప్పుడొక మానవాధముచే నోటమినొందుటఁ జూడ నాలోనాకే సిగ్గగుచున్నది. (ఆలోచించి) పోనీ! మతిపోయిన నాపిచ్చిజడదారుల మాటచొప్పున మావిభీషణుడన్నట్లీతండా శ్రీహరియౌనేమి? అయిన నేమి? మావిభీషణుడన్నట్లు సీతనొసంగి యాతనిశరణు వేఁడమనియా (క్రోధాట్టహాసముతో) ఆఁ! ఏమీ! దిగ్విజయంబొనరించి సకల లోకంబులఁగెలిచి సకల దేవతలచే నూడిగంబొనరించుకొను నేను! మదీయ భుజాకాండాతిపాటవఁ గైలాసంబెత్తి బంతిమాడ్కి నాడి శంకరునిచే మెప్పొందిననేను! ఒక్కమానవాధముని శరణంబు వేఁడుదునే? వేఁడక చేయునదియేమి? రామునెదిర్చి సంగరంబొనర్చిన (వగచి విలపించి) అబ్బే! అదియునుగాదు! పోనీ! యెవ్వరినైన సాయము గోరెదమన్న అయ్యో! కుమారా! నీవుండిన నాకీకష్టము లేకపోవునుగదా? అయ్యో! నాకంటెముందు నిన్నీయుద్ధమునకుఁ బంపి చంపుకొంటినే! (లక్ష్మణునుద్దేశించి) ఓరీ! లక్ష్మణపాతకా!

మ॥ అనిలోనన్ బలుమారు నాసుతునిచే ♦ నాత్మీయులున్ నీవు నీ
యనుజుండున్ మునున్యాయ యుద్ధమున దై ♦ న్యంబందఁగా లేకనే
మనమందయ్యది విస్మృతిన్ బొరసెనే? ♦ మాయంబుతో నిందుఁ నా
తనయున్ జంపితివేమి పౌరుషమదే ♦ ధర్మంబురా? దుర్మతీ!

కానిమ్ము నీవుమాత్రము జీవింతువా? నేఁడు సంగరంబున మదీయశక్తి ప్రహారంబుచే నీవు మొదటఁ బ్రేతలోకంబు గూరఁ బట్టితివనియే తలంచితిని. కాని సారణుడింతదనుకఁ జెప్పినదానిబట్టి చూడఁగ నింకను బ్రాణంబులున్నవనియుఁ బ్రతికించుటకు కోఁతి సంజీవిని దేఁబోయెననియుఁ దెల్పినది. ఆఁ! కోఁతియన్న జ్ఞప్తికి వచ్చినది. వాడెక్కడ కోఁతి! ఐరావతవిజయచిహ్నాంకితంబై సురాసురులకున్

వెఱకనలవిగాక శ్రీహరివక్షస్స్థలంబునఁ గౌస్తుభంబువలె మదీయ వక్షోభూషణంబగు నైరావతదంతశకలం బొక్కపిడికిటిపోటున కూడి పడునట్లొనర్చె. ఇది యిట్లుండ నొంటిమై సంజీవిఁ దేఁబోయెనఁట. దీనికి విఘ్నంబొనఁగూడిన బాగుండును. సూర్యోదయంబైన లక్ష్మణుండు జీవింపఁడు. లక్ష్మణుండు చచ్చిన రాముండును గడతేరు. (ఆలోచించి) కాలనేమిఁ బంపితిగదా! వాఁడు కడుమాయావి! తండ్రికన్న ఘనుఁడు ఇదిగాక యయ్యౌషధగిరి చుట్టును పదునాలుగు కోట్లగంధర్వులు కాఁపుండిరఁట. ఇది యిట్లుండ స్థూలజంఘాది రాక్షసులఁదోడిచ్చి మనమాల్యవంతుని బంపితినిగదా! అతండనన్యసామాన్య విక్రముఁడు. తొల్లి విష్ణునితోఁ బోరి యాతనిపోటును [illegible] సేయని బాహుబలుఁడు. మొదటఁ గాలనేమినూయ [illegible] వెడలుటయే దుస్తరము. ఒకవేళ నయ్యది నిర్గమించ [illegible] జావుసక్కము. అదియుఁగడచిన మాల్యవంతునిచేఁ జచ్చుట ధ్రువము. దైవకృపచే వీనినన్నిటిని గడచినను గొంతకాలహరణము గాకమానదు గదా! అంతలోఁ బ్రొద్దుపొడిచిన మదీప్సితంబె నెఱవేరు. [పరిక్రమించి] ఇదె ప్రొద్దెక్కుడుగా నున్నట్లు కాన్పింపదు. అల్లదే!

మ॥ సకలామ్నాయ రహస్యవేది ♦ సురదుస్సాధ్యక్రియాదక్షుఁడున్
బ్రకటాలోకన జాయమాన కరుణా ♦ ప్రస్ఫీత దైత్యాన్వయుం
డకలంకాత్ముఁడల్లదే! పొడమెఁ బూ ♦ ర్వాశాస్థలిన్ భార్గవుం
డికఁ బై నాయునుద్భవంబుఁ గనునా ♦ యిష్టార్థ మీడేరఁగన్.

ఇంకఁ గొంచెము సేపులో భాస్కరోదయంబును లక్ష్మణాస్తమయంబును గాఁగలదు. [ఆలోచించి] కాలనేమి వెంటఁ బంపబడిన సారణుఁడింతదనుక రాలేదేమి చెప్పుమా? అప్పటి వృత్తాంతమేమైనదో?

భటు—(ప్రవేశించి) దేవా! జయము! జయము! సారణుఁడు వాకిట దర్శనమునకై వేచియున్నాఁడు.

రావ—శీఘ్రముగాఁ బ్రవేశపెట్టుము.

భటు—చిత్తము. (అని నిష్క్రమించును.)

సార—(ప్రవేశించి) దేవా! జయము. జయము.

రావ—ఏమిరా! అచ్చటివృత్తాంతమేమైనది. ఆవానరుని పని తుదముట్టెనా?

సార—దేవా! అవధరింపుము. దేవరయానతిఁగొని చని మనకాలనేమి సంజీవికై చను మార్గంబున ధాన్యమాలి మకరిరూపంబునున్న కొలనిదాపున నత్యంతదర్శనీయంబగు నొక తపోవనంబును నాశ్రమంబును నిర్మించి యందు దానొక జడదారి వేషముదాల్చి నన్నుఁ దనకు శిష్యునిగా నొనర్చుకొని యావానరుని రాకకై వేచియుండెను. అంత నా హనుమంతుండును వాయువేగంబునఁ బోవుచు నీవనంబు రామణీయకంబున కచ్చెరువొంది మున్నుఁ దానేగినమార్గంబుకాదని భ్రమించి యచటికేతెంచె.

రావ—శభాష్! మనకార్యము గట్టెక్కినట్టె తరువాత!

సార—దేవా! పిమ్మట నావానరుండట్లు సంశయస్వాంతుఁడై గగనంబునుండి భువికవతరించి మునిరూపంబుననున్న కాలనేమిం గాంచి ఋషియనునమ్మకంబున నమస్కరించె. అట్లు నమస్కరించిన కాలనేమి యాతనిదీవించుచు, దివ్యదృష్టింగన్నవాని తెఱంగున నాతనివృత్తాంతంబంతయు నెఱింగించి సంజీవికై యంతదూరమరుగఁ బనిలేదనియుఁ దనయాశ్రమంబున నది దొఱకుననియుఁ జెప్పి యాయోషధిఁ బరిగ్రహించుటకై శుచియై స్నానంబొనరించిరమ్మని చెప్పి స్నానార్థము మున్నె నాకెఱింగించిన యానకంబున్నకొలని మార్గముజూపుటకై

నన్ను నిర్దేశించె. నేనును నాతనిఁగొనిపోయి నాకొలనుజూపితి. ఆవానరుండును నీమోసంబెఱుంగక నిశ్చింతతో నాకొలనిలోదిగె.

రావ—బళే! (కాలనేమినుద్దేశించి) నీవు నీతంత్రశక్తిచే మాయలయందేఁడాకులెక్కువచదివితివిరా! పిమ్మట

సార—స్వామీ! యాతఁడట్లా కొలనిలోనికి దిగునంత నొక్కగ్రాహం బాతని బట్టిమింగె.

రావ—(సంతోషముతో) స్వామిభక్తియన్న నిట్లుండవలె. కాలనేమియెక్కడ! వానికి నాయర్ధరాజ్యం బిచ్చెద వాని నాయెదుటకుఁ గొనిరమ్ము.

సార—దేవర సాంగముగా జిత్తగింపవేఁడెద.

రావ—చిత్తగించుటకేమున్నది. హనుమంతుని రాకకై వేచి యతఁ డంతకును రానందున విసిగి లక్ష్మణునిపై నాసవీడి రాముండును ననుజు ననుసరించెననియా? సరే! యిఁక జెప్పనవసరము లేదు! ఓరీ! ఎవఁడురా! అక్కడ.

భటు—(ప్రవేశించి) దేవా! ఏమి సెలవు!

రావ—వీనిని మావిద్యుజ్జిహ్వునికడకుఁ గొంపోయి తగు బహుమానము సేయుటకు మాయాజ్ఞయైనదని చెప్పుము. సారణా! నేటితో నావైర మంతరించినట్టే! పొమ్ము.

సార—దేవా! అట్లు జరుగలేదు. చివఱివఱకవధరింప వేఁడెద.

రావ—(తెల్లఁబోయి) ఏమీ! అట్లు జరుగలేదా! మఱెట్లు జరిగినది? చెప్పు చెప్పు.

సార—అట్లా మకరంబుచే మ్రింగఁబడి యాతండొక్కపెట్టున శరీరంబు పెంచిన నాగ్రాహంబునమాపిరి వెడలక యుండ

వచ్చె. అట్లు వచ్చి యారూపంబు విడిచి తన పూర్వరూపం బగు నప్సరరూపంబుఁగొని యంతటఁబోక మనకాలనేమిని గురించి యాతఁడు ముని కాఁడనియుఁ దమచేఁ బంపఁబడిన రక్కసుండనియు నెఱింగించి దివంబునకరిగె.

రావ—అటులనా, (విచారముతో) ధాన్యమాలికి శాపమోచనమైన దా? అయ్యో! పాపము దానికి నావలనగదా! అట్టి ఘోర రూపంబు గల్గుట! అకటా! శాపమోక్షణమైన వెనుక జూచుటకు దాని కొమరుండైన లేకపోయెనే! కుమారా! అతికాయా! నిన్నుఁగూడ నాలక్ష్మణ హతకుని పొట్టనెపెట్టితిని గదా తండ్రీ! పిమ్మట.

ఇట్లు కపివీరుండా వనితవలన నిక్కంబెఱింగి ఘోరాకారుండై కాలనేమిఁగదిసి పిడికిటఁ బొడువ నాతండును దానిఁగలయొక మాయఁబన్ని మృగపక్షిరూపంబు లనేకంబులుగైకొని పోరు తుద నాతనిచే మడసె. నేనును స్వామికార్యముకొఱకై యాతనితోఁ బోరనెంచితిని; కాని యొకవేళ నేనును మడసిన దేవరకీవృత్తాంతంబుఁ దెలుపువారుండరనియెంచి యదృశ్య రూపంబునఁ దుదవఱకుండియే వచ్చితిని. కాని మార్గమధ్యం బున మన మాల్యవదాదులగుపడిన నచ్చటివృత్తాంతంబుఁగూడ జూచి దేవరకెఱిఁగింపనెంచి యచ్చటనిలిచితి.

రావ—సరే! బాగుగనేయున్నది. ఇఁక నచ్చటిసమాచారమేమి?

సార—చిత్తము. విన్నవించెద. అట్లు మనస్థూలజంఘాది రాక్షసులు మాల్యవంతుని ముందిడుకొని వార్ధిమధ్యంబున వియత్తలంబున మోహరంబుఁబన్ని నిలుచునంతలో నా వానరవీరుండొక్కకేల పంచయోజనాయతంబును, దశయోజన విస్తీర్ణంబును నగు ద్రోణశైలంబుఁగీలించి ఘోరరూపంబుఁదాల్చి కిలకిలారావంబుల రోదసికుహరంబు భేదిల్లఁజేయుచు వచ్చుచుండె.

రావ—గిరినే పెల్లగించి తెచ్చెనా? ఔరా! వానిసాహసము. తరువాత?

సార—అట్లువచ్చు నా వానరవీరునిఁ గనుఁగొని మనవారు వానిఁ బోనీయక చుట్టుముట్టి పరశు, పట్టిస, భిండివాలాద్యనేకా యుధమ్ము లొక్కుమ్మడిఁ బరపి వేఁడి చూపుటయు నావీరుండు నేయివోసిన మంటయగ్నియుఁ బోలె మండిపడుచు విజృంభించి యొక్కకేల నప్పర్వతంబుఁ బదిలపరచి వాలంబుఁబెంచి యొక్కొక్కపరి వందలకొలఁది రాక్షసవీరుల నావాలంబునఁజుట్టి సంద్రంబునఁ బడవైచుచుఁ గొందఱనఖంబులఁజీరియుఁ గొందఱ ముష్టిఘాతంబులనొంచియు, గొందఱ పాదంబులఁ జదిపియు, మన సేననేలకుఁగూలఁ ద్రెచ్చుటనుజూచి సహింపక మాల్య వంతుండు సింహనాదంబుఁజేసి ధనువు సజ్యంబు [illegible] యావానరునిమీఁద శరవర్షంబు గురిపింప నా [illegible] సేయక వాలంబుచే నాతని విల్లువిఱిచి తలద... వీరుండు సొమ్మసిలి యంతలోఁ దెలిసి రోషతామ్రాక్షుండై సవ్యాప చరునిపై శక్తిశూలంబుల వైవ నాతండా రెండింటినిఁగూడ విఱువ మాల్యవంతుండు నాకినోత్తముని పరాక్రమంబున కచ్చెఱువొందుచు, గాలికటాక్షలబ్ధంబగు కరవాలంబుచే నా కపివీరుని వక్షంబు నడవ నదియు వజ్రకర్కశంబగు నాతని యురంబు భేదింపఁజాలక రెండుతునియలయ్యె. అంత నాహనుమం తుండు కోపోద్దీపితుండై తనవాలంబున మాల్యవంతుని కంఠంబు నకుఁజుట్టి గిరగిరఁ ద్రిప్పి సంద్రంబునవైచె. అట్లు త్రేటుపడి కొంతవడి నిశ్చేష్టితుండై పదపడిఁ దెలిసి రసాతలంబునకుఁ జనియె. హతశేషులగు రక్కసులును నాతనినే యనుసరించిరి. అంత నా హనుమంతుం డెదురులేకపర్వతంబుఁ గొంచుఁ జనియె.

రావ—(విచారముతో) సరియు! ఇంతకును దైవ ప్రాతికూల్యంబునకు జేయునది లేదు. లేకున్న జగదేకవీరులగు నింతమంది రాక్షస

వీరుల నొక్కఁడు వానరుండెట్లు సహాయింపఁగోవు. ఇఁకనీ వరుగుము.

సార—చిత్తము (అని నిష్క్రమించును.)

రావ—ఆహా! గంధర్వ సిద్ధ సాధ్య విద్యాధరాద్యఖిల సుపర్వుల మున్నొక్కఁడొక్కఁడె పెక్కు చిక్కులఁ బెట్టి యలయించిన రాక్షసవీరు లిందఱిట్లొక్కఁడిచే మ్రందుటజూడ నాకుఁగడు నాశ్చర్యంబై తోఁపఁబడెను. నేను మున్నాయజునిచే వరంబులఁ గొను నప్పుడు దానవభోజన భాజనంబులే కదాయను నిర్లక్ష్యముచే నరవానరులచేఁ జావకుండునట్లు వరంబులు గోరనైతి. దాని నూహించియే దేవతలీ నరవానరరూపంబుల నన్ను సాధింప నడఁగిరని తలంచెద. కానిమ్ము భవితవ్యమెట్లున్నదో యట్లుకాక మానదు. (యోజించి) మాల్యవదాదులచే హనుమంతుండు మడియును, దాన నాయభీష్టంబు నెరవేరునను నాశతోనుండ నదియు వమ్మయ్యె. అల్లదే! తెల్లవాఱుచున్నది. ఈయెడ యాసలంబడి చింతించుచు నీరేయియంతయు నొక్క త్రుటిగా వెళ్ళఁబుచ్చి నానిశాచరత్వమును సార్థకపఱచుకొంటిని. (ఆలోచన మభినయించి) బళే మంచియోజన పొడకట్టినది. ప్రస్తుతమందాతఁడే నాపగ నీఁగఁగలవాఁడు.

మ. నరదివ్యాస్త్రవిశారదుండు పటుదో ♦ స్సార ప్రమత్తారివి
స్ఫురగర్వాపనయ ప్రవీణుఁ డసుర ♦ స్తుత్య ప్రభావోదయుం
డురుమాయావిధ భాసురుండు నిరపా ♦ యుండైన మైరావణుం
డరయన్ నాదగు సూడుఁదీర్పఁగల ధ ♦ న్యాత్ముండు ధాత్రీస్థలిన్,

అదియునుగాక మున్నొకప్పుడు నీకుఁ దీర్పరాని యిక్కట్టు సంభవించినప్పుడు నన్ను దలంచుమని, తత్క్షణంబ యన్నిహితుండనై దానిం దీర్చెదనని వాగ్దత్తంబొసఁగాన నాతనిఁ దలంచెద. (ధ్యానము నటించును.)

రావ—పిమ్మట.

సీ. భార్యా వియోగంబు ♦ భరియింపఁజాలక
తమ్మునిఁ దోడ్కొని ♦ దండకవని
నెల్లెడఁజరియించి ♦ యినసూనుఁడున్నట్టి
ఘనఋశ్య మూకాద్రి ♦ కడకుఁజేరి
సుగ్రీవుతో మైత్రి ♦ సొరిదిఁ గావించి
దొంగపోటున వాలిఁ ♦ ద్రుంగఁజేసి
కపిసేన సమకూర్చి ♦ కడలికి సేతువు
నిర్మించి మనలంక ♦ నెలవుఁజేసి
తే. గీ. సుతుల హితులను మఱి బంధు ♦ తతుల నెల్ల
నవనిఁగూల్చిరి ననుఁదక్క ♦ నక్కజముగఁ
గడకుఁ బులితోఁకఁగని గొఱ్ఱె ♦ కతిచె[illegible]
చందమయ్యెను నాగతి ♦ సఖుఁడ నేఁడు.

ఇంతకును మన విభీషణుఁడు పగవారిని జేరఁబట్టియే నాకీగతి వచ్చినది. ఇచటి మర్మంబులెల్లఁ బూసగ్రుచ్చినట్లక్కడి వారికిఁ జెప్పనుండఁబట్టియే వారికి విజయమింత సులభ సాధ్య [illegible]

[illegible]—స్వామీ! మన విభీషణుఁడు పగవారిఁ జేరెనా? అతఁడట్లేల చేయవలసివచ్చెను?

రావ—ఎందులకా!

చం. చెలిమిలి చేటునైనదన ♦ చిత్తమునన్ దలపోయుచుండ న
వ్వలఁ బగవానిచేఁతలను ♦ పల్కుచు దాసునిభంగిఁ దెల్పుచున్
వలదిక వైరిపాదములఁ ♦ బట్టుము చంపఁదలంచుఁబల్కు న
వ్వలుకుల కాగ్రహంబొదవ ♦ వారకతన్నిన నేగె కోపియై.

ఇట్టి విషద్దశయం దుండఁబట్టియే నిన్నుఁ దలంచితిని. "శ్లో॥ కేనా ప్యుత్తమయా స్ఫుట మితమిత్యు[illegible]రిదల్పతామ్ | అపదంచ పరి

త్రాణం శోకసంతాపభేషజమ్॥" అను నార్యోక్త్యనుసారంబుగా నాపదలయందు మిత్రసహాయ మవశ్యాపేక్షణీయ మనుమాట సత్యము. మఱియు,

సీ॥ విపదంబురాశిని ♦ వేగిరంబుగ దాట
మేలైన నావ యా ♦ మిత్రుఁడరయ
దారిద్ర్యమనుఘోర ♦ తమమును మాయింప
మిత్రసమానుండు ♦ మిత్రుఁడరయ
శత్రుకల్పిత మోహ ♦ జంబాలమునుదాట
మేటి చేయూఁత యా ♦ మిత్రుఁడరయ
చిత్త వ్యథామయ ♦ చిహ్నంబులను బాప
మేటియౌ వైద్యుండు ♦ మిత్రుఁడరయ
ధరణిమిత్రాహ్వయాక్షర ♦ ద్వయముఁజూడ
పట్టియమృతంబుఁ గలిపి సృ ♦ జింపఁబడెనొ
దెలియఁగారాదు దానికి ♦ విలువలేదు
దీనిమది నెంచి కార్యంబు బూనుమయ్య.

కావున మిత్రవర్యుండవైన నీవు నన్నీవిపదంబుధినుండి దాటింప వేఁడెద.

మైరా—మిత్రమా ! నీ దైన్యంబుఁగననాకుఁ గడునాశ్చర్యంబగు చున్నది. ఏలయన ! సురాసురులందఱకుఁ బ్రభువవై శంకరునితోఁగూడ రజతాచలంబెత్తి యప్పరమేశ్వరునిచే సహితము మెప్పొందిన నీవొక్క మానవాధమునికింత జడియనగునే ? అదియునుగాక నీవితరుల సాయమపేక్షింపవలెనే ? అయినను నీవు నన్నొక పెద్దనుగావించి యడుగుచుంటివి కావున నేనొక్క సాయ మెఱింగించెద వినుము.

మ॥ సురవిద్యాధర సిద్ధసాధ్యగరుడుల్ ♦ చోద్యంబుతోఁ జూడ వా
నరసైన్యంబులు తోఁకలెత్తుకొని స ♦ న్నాహంబులన్ వీడి యా

శరధిన్ జేరెడి త్రోవ వెంబడిఁ జనన్ ♦ సత్యంబుగా నేఁడు దా
శరథిన్ దమ్మునితోడఁగూల్తు నిక నే ♦ సంగ్రామరంగంబునన్.

ఇఁక నాకు సెలవొసంగుము నేఁబోయెద. (పోఁబోవును.)

రావ—(చెయ్యిఁబట్టియాపి) మిత్రమా ! కొంచెమాగుము. ఎదిరినిఁ దన్ను నెఱుంగకముందు సాహసింపఁ జనదు. రాముఁడన, సామాన్యుఁడనుకొంటివా యేమి? అతని పరాక్రమం బించుక తెల్పెద వినుము.

మ. అనుమానంబునువీడి తాటకను ఘో ♦ రాజిన్ వెసన్ ద్రుంచెఁ, ద
త్తనయున్ గూల్చె, సుబాహు పిమ్మట ♦ జనస్థానంబునన్ దైత్యులన్
ఘనదుర్వార పరాక్రమాఢ్యులను ♦ ఖండించె, నిర్భీతిన
య్యినవంశోత్తము బాహువీర్యపటిమం ♦ బెన్నంగ సామాన్యమే?

మఱియు

సీ॥ చిరుత ప్రాయమునందె ♦ శితికంఠువిల్లును
జెఱకుగట్టియవోలె ♦ విఱిచివైచె
రాజకులైక వి ♦ రాముఁడై రాజిల్లు
భార్గవరాముని ♦ భంగపఱిచెఁ
బ్రతివీరుఁ గానక ♦ క్షితిమీద విలసిల్లు
వాలినినొకకోలఁ ♦ గూలవైచెఁ
దులలేని బలశక్తిఁ ♦ జెలఁగుచుఁ బొగడొందు
మన కుంభకర్ణుని ♦ మడియఁజేసెఁ
తే॥ గీ॥ నరయ రాముని సాటివా ♦ రొరులుకారు
బాహువిక్రమ గాంభీర్య ♦ బలములందుఁ
గాన నెదిరించి పోరఁగాఁ ♦ గాదుసుమ్ము
మాయఁగైకొని పోరుటే ♦ మనకు లెస్స !

కావున దనుజుల కవశ్యాచరణీయంబగు మాయాయుద్ధంబుననే వానిఁ జయింపవలయు.

మైరా—(ఆలోచించి) అవును. నిజమే. నీవుచెప్పినదికూడ బాగుగనే యున్నది. ఎదిరించి పోరిన జయమంత సులభసాధ్యము కాదు. కావున మాయచే నెట్టులైన నారామలక్ష్మణుల నిద్దఱ నేటిరేయిం గొనిపోయి నాలంకయందలి కాళికకుం బలినొసంగెద. నీవు నిశ్చింత నుండుము. ఇదే పోయెద.

రావ—మంచిది. కార్యమునం దప్రమత్తుండవై జరియింపుము. కార్య సాఫల్యంబైన వెనుక నొక్కమారు పునర్దర్శన మీయవేండెద.

మైరా—నేనొనరించు గార్యంబుల కెన్నండైన విఘ్నంబు లొదవునా! నీవు కోరినరీతిని కార్యము సఫలంబైన పిమ్మట నిన్నుం గలిసి కొనెద. (నిష్క్రమించును.)

రావ—(తనలో) ఈతం డెట్టులైనను దన పట్టినపట్టు విడుచువాండు కాండు. కార్యం బెట్టిదైనను దుదవఱకుం జూచితీరును. వీనిచే నావైర మంతరించునని తోంచుచున్నది. (ఆలోచించి) ఛత్తే! అంతటి యదృష్టమా? కాని! దీనినిగూడం జూచెదంగాక.

(నిష్క్రమించును.)

ప్రథమాంకము సంపూర్ణము.

శ్రీ ఆంజనేయార్పణమస్తు.

శ్రీ

శ్రీ కాముళరమణసహాయం.

శ్రీ ఆంజనేయస్వామినేనమః.

మారుతి విజయము.

ద్వితీయాంకము.

రంగము—సువేలాచలపర్వతము.

[రాముండు, లక్ష్మణుండు, సుగ్రీవుండు ప్రవేశింతురు.]

రాము—సుగ్రీవా! రాత్రి మనయాంజనేయుం డొనర్చి[illegible] మత్యంత స్మరణీయము సుమా!

మ॥ దనుజాస్త్రక్షత రక్తసిక్తతనుండై ♦ ధాత్రీస్థలింగూలు ల
క్ష్మణునిం గాంచి యమోఘవేగమదరం ♦ సంద్రంబులం దాటి యా
యినుండే తేరక మున్నద్రోణగిరినే ♦ హేలాగతిం దెచ్చినా
యనుజుం జీవితుంగాంగంజేసెం గరుణా ♦ స్వాంతుండతం డల్పుండే?

మఱియు

శా॥ ఘోరాకారములొప్ప దైత్యులురవి ♦ ఘోరోద్యోగసంరంభులై
దారిం ధీరత నడ్డమై పెనగ దో ♦ ర్దర్పంబునం బొంగి గం
భీరాకారముం దాల్చి రక్కసుల ప్రా ♦ ణీర్యంబు మాయించెనా
వీరోత్తంసుని బాహువిక్రమ బలో ♦ ద్వేలంబు సామాన్యమే?

ఇదిగో కప్పర్వతంబుం గొనివచ్చునప్పు డాతనిమూర్తి యత్యంత దర్శనీయమై చూపట్టెడిని

మ॥ అరుణాంశూజ్జ్వల బింబదీప్తిసమమై ♦ యాస్యంబు సొంపార స
త్యురువజ్రోపల కర్కశంబులగు బా ♦ హుద్వంద్వమేపార వి

స్ఫురదుగ్రాశనితుల్యవాలమమరన్ ♦ జోద్యంబుగా వచ్చునా
వరవీరోత్తముభవ్యమూర్తిఁ గస నా ♦ స్వాంతంబు శోభిల్లెడిన్.

ఈపరోపకార పారీణుఁడు మమ్ముద్ధరించుట కిదియే ప్రథమంబు గాదు.

సీ॥ అతివను గోల్పోయి ♦ యడవులఁ దిరుగాడు
నాకును నీకును మైత్రి ♦ నడుపఁ జేసెఁ
గపిసేన సమకూర్పఁ ♦ గాలంబు వృథసేయు
నిన్ను నాలోకనఁ జేసె ♦ నైఋతోడ
దరుణి ప్రాణముఁ బాయఁ ♦ దలపోయు నాదునే
మముఁ జెప్పి నాతి ప్రా ♦ ణమును నిలిపె
నింద్రజిద్బాణాగ్ని ♦ నిలఁగూలు కపిసేన
జీవింపఁ జేసె సం ♦ జీవిఁ దెచ్చి
తే. గీ. ఆలమున నేఁడు లక్ష్మణుం ♦ డవనిఁ గూల
వాని బ్రతుకంగ జేసె న ♦ వార్యశక్తి
మొదటినుండియు నాపుణ్య ♦ మూర్తి కరుణ
మాకుఁ జేసిన లగ్గుల ♦ మఱువఁ దరమె?

సుగ్రీ—దేవా! భృత్యుఁడింత పొగడ్తకుఁ దగఁడు. దేవరయెడ దన విద్యుక్తమును నెరవేర్చుకొనెను. దానికింత పొగడ్తయేల?

రాము—కపిరాజా! మాకింత మహోపకార మొనర్చిన మారుతి మాకు భృత్యుండెట్లగు? నాకాతడు సోదరతుల్యుండు.

లక్ష్మ—భానుజా! నాకుఁ జాలకాలమునుండి యొక విషయంబుఁ దెలిసికొనఁ గోరిక కలదు. ఏమన ఇంతటి పరాక్రమోపేతుండగు సచివుండుండియు నీవు వాలినిఁ జయింపలేక పోవుటకు గతంబేమి?

సుగ్రీ—సుమిత్రాపుత్రా! దానికిఁదగు కారణంబు లేక పోలేదు. ఆంజ

నేయుండు, నేనును వాలియుఁ గలసి యున్నప్పుడు మమ్ముల నిద్దర నొక్కరీతిగనే సేవించుచుండె. అది కతంబున నాతఁడు వాలితోఁ బోర నిచ్చగింపడయ్యె. వాలియు నీతఁడు నాయుద్ధయునికిన్ జేసియే నన్నుఁ జంపుట కంతగా సాహసింపఁడయ్యె. ఇదిగాక దీనికింకొక ప్రబల కారణంబుఁ గలదు.

ఉ. చిన్నతనంబునందితఁడు ♦ జెన్నగు నైజపు చాపలంబునన్
మిన్నక మౌనివర్యులను ♦ మేరఁ దొలంగి గలంచుచుండ నా
పన్నతనొంది కోపమున ♦ వారలు శాపమొసంగిరయ్యెడన్
సన్నుతపాత్రమైన తన ♦ సత్త్వము దానె యెరుంగకుండగన్.

దాన దన సత్త్వంబొరు లెరింగించినఁగాని తెలియనేరఁడు.

లక్ష్మ—అటులనా?

రాము—సుగ్రీవా! రావణుఁడిఁక నేమి చేయునని తల[illegible]

సుగ్రీ—దేవా! లంకయందు సన్నాహంబున్నట్లు కాన్పింపదు. నిన్నటి పరాభవంబుతోనే యాతఁడు నిరుత్సాహుఁడైనట్లు తోఁచెడిని.

చం. తలముడిపీడఁ బాదములు ♦ దద్దయుఁ దొట్రిలుచుండ వానరు
కిలకిలమంచు నవ్వుచును ♦ గేకిసలాడుచు వెన్కొనంగఁ దా
బలుమరు వెన్కఁ జూచుచును ♦ బాఱెడు దైత్యుఁడు లంకలోనికిన్
దలపఁడటంచు నెంచెదను ♦ దానయి యుద్ధముసేయ నెప్పుడున్.

రాము—అట్లెన్నడును దలంపఁగూడదు. యుద్ధమందొకప్పుడపజయంబు కల్గినంత మాత్రమున శూరులు యుద్ధ విముఖులగుట కల్ల. రావణుఁడుగూడ శూరుఁడనవొప్పు. అదియునుగాక పట్టినపట్టు విడుచువాఁడునుగాఁడు. ఇంకేదియో ప్రబలయత్న మొనరించుచుండెనని తోఁచెడిని.

లక్ష్మ—రావణుఁడుగూడ నొక శూరుఁడేనా! శూరుఁడగువాఁడు సంగరంబున వైరికి వెన్నిచ్చి చనునే? దొంగమాటునఁ బర

స్త్రీల దొంగిలించుటయందు మాత్రమితఁడు కడుశూరుఁడనియే చెప్పవచ్చును.

రాము—అట్లనకుము. రావణుఁడు మున్నొనర్చిన శూరకృత్యము లనేకములుకలవు. శంకరునితోడ రజతాచలంబెత్తుటయును సామాన్యమా? త్రిజగంబులకుఁ బ్రభువైన దేవేంద్రునిచే సహిత మూడిగ మొనరించుకొనుటయును సామాన్యమా? సుగ్రీవా! నేడు వారలు తమంతట దాము మనపైకి యుద్ధమునకువచ్చునట్లు గాన్పింపదు. కావుననీవేగి మనసైన్యంబుల నెప్పటియట్ల ఎగ్గలుపట్టు నల్లొనర్పుమని మననీలుని కాజ్ఞాపింపుము. సౌమిత్రీ.

సుగ్రీ—చిత్తము. (అని నిష్క్రమించును.)

రాము—లక్ష్మణా! నేటిరీతిఁజూడ మనల జయింప రావణుండు మరల నేదియో గొప్పయత్నముఁ జేయుచుండినట్లు తోఁచుచున్నది. మనవిభీషణుఁ డుదయంబునుండియు నాకడకురాకతడసె. అతఁడు వచ్చినఁగాని యచ్చటివృత్తాంతంబు దెలియనేరదు.

లక్ష్మ—అన్నయ్యా! మీ రెప్పుడిట్టి యూహలచే నూరకఁ బెదరుచుందురు. ఇంకను వాడొనర్చునదియేమి?

చ॥ అనుజుఁడు కుంభకర్ణుఁడును ♦ నాత్మజుఁ డాహరిజిత్తు మిత్రులున్
ఘనభుజులైన పుత్రులును ♦ గార్యవిచక్షణులైన మంత్రులున్
దనుజులనేకులీకలన ♦ ధారుణిఁగూలిరి దానవుండిఁకన్
గనుఁగొనఁజేయఁగా గలుగు ♦ గార్యమదెయ్యది చూడభూవరా!

రాము—అట్లుతలంపఁ గూడదు. రావణుఁడుమాత్రముసామాన్యుఁడా? వాఁడు పట్టినపట్టు తుదముట్టువఱకును విన్నకుండువాఁడు కాఁడు. మనల జయింప నేదేని మాయోపాయము నెమకుచుండుననియే నాయభిప్రాయము. (చూచి) అల్లదే! మన

యాంజనేయుండేదియో గొణుగుకొనుచు నీదిక్కునకే వచ్చుచున్నాఁడు.

లక్ష్మ—అతనికి గొణుగుకొనుటకేమున్నది? సంతతము మీనామస్మరణమే గదా!

(ఆంజనేయుండు ప్రవేశించును.)

ఆంజ—ఆహా! రామభక్తికి మించినదింకొకటేదియును లేదుకదా?

సీ॥ పారంబులేని సంసార ♦ వార్ధినిదాట
రమ్యతరీయుక్తి ♦ రామభక్తి
కామాదిరోగ సం ♦ ఘాతభీతిని బాప
ప్రణుతభేషజశక్తి ♦ రామభక్తి
అజ్ఞాన తిమిరంబు ♦ హరియింప మహిమీఁద
రవిబింబ సమదీప్తి ♦ రామభక్తి
ప్రబలనారకకూప ♦ పాతభీతులకును
రవిజహస్తవిముక్తి ♦ రామభక్తి

తే॥ గీ॥ గ్రసితపాతకంపునివృత్తి ♦ రామభక్తి
రహిని మోక్షజనాసక్తి ♦ రామభక్తి
కామితజనసుఖప్రాప్తి ♦ రామభక్తి
శ్రీమదతిసంపదవ్యాప్తి ♦ రామభక్తి

మఱియు,

మ॥ సరసీజాసన శంకరాదిజగదీ ♦ శస్తోత్రపాత్రంబు, దు
ష్కరపాపాటవి దావకీలి, భవరో ♦ గవ్యాప్తికిన్ మందు, సు
స్థిర మోక్షప్రద, మార్తరక్షణమునై ♦ దీపించి లోకాళికి
ద్ధర రామాఖ్యతఁబొల్చు మంత్రమును నే ♦ ధ్యానింతు మోక్షార్థినై

(రామునికై తిరిగి చేతుల జోడించి)

సీ॥ వనరుహనేత్రాయ ♦ ఘననీలగాత్రాయ
భక్తమిత్రాయ తు ♦ భ్యన్నమోస్తు !
తాటకదమనాయ ♦ హాటకచేలాయ
భానుతేజాయ తు ♦ భ్యన్నమోస్తు !
హరధనుర్భంగాయ ♦ కరుణాంతరంగాయ
భరతాగ్రజాయ తు ♦ భ్యన్నమోస్తు !
పావనాభిఖ్యాయ ♦ పరమాత్మరూపాయ
భక్తావనాయ తు ♦ భ్యన్నమోస్తు !
వాలినిగ్రహణాయ తు ♦ భ్యనమోస్తు !
ఆశ్రితజనరక్షాయ తు ♦ భ్యనమోస్తు !
అఖిలవేదవేద్యాయ తు ♦ భ్యన్నమోస్తు !
భగవతేరామచంద్ర తు ♦ భ్యనమోస్తు !

(అని నమస్కరించును.)

రాము—(లేవఁదీసి కౌఁగిలించుకొన్ని) దీర్ఘాయురస్తు ! ఆంజనేయా ! ఇటు కూర్చుండుము. (అని తనప్రక్కను గూర్చుండుటకు సూచించును. ఆంజనేయుం డట్లు కూర్చుండక రాముని పాదముల సమీపమునఁ గూర్చుండును.)

రాము—పావనీ ! నిన్ను నీవొనర్చిన మహోపకారమెన్నటికిని మఱువదగినదికాదు.

ఉ. తమ్ముని భంగపాటుగని ♦ వాలిమిఁ దూలఁగఁ గోపమొంది ధ
ర్మమ్ములు దాటువారఁగను ♦ రక్కసునేసితి నంతెకాని నా
తమ్ముని ప్రాణమీయఁగను ♦ దార్ఢ్యముకల్గెనె నాకుఁజూడనీ
విమ్మహిదాని నిచ్చితి వి ♦ కేగతిఁ దీరెడి నీఋణంబహో !

ఆంజ—దేవాది దేవా ! శ్రీరామచంద్రా ! ఏల నీగతి నీపొగడ్తఁ గుఱిఁజేసెదవు నీవు భూభారంబు హరియింప మాయామానుషరూపంబుఁ గైకొనిన యాదినారాయణుండవు. సమస్త స్థావర జంగమంబుల కాత్మవునీవ. ఇట్టి నీవు మమ్ముల నిమిత్తమాత్రములుగా నొనర్చికొని సకల కార్యంబులు నడుపుచుందువు. ఇట్లు నీవేయొనర్చిన పనికి నన్నేల పొగడవలె ?

రాము—ఆంజనేయా ! నీభక్తికిఁ గడు సంతసించితిని.

లక్ష్మ—అదిగో ! మనసుగ్రీవుఁడు విభీషణువెంటనిడుకొని వచ్చుచున్నాఁడు.

రాము—ఏదియేని విశేషముండితీరవలయును. లేనిచో మన విభీషణుఁడాలసింపఁడు.

(విభీషణ సుగ్రీవులు ప్రవేశింతురు)

ఇద్దరు—రామచంద్రా ! జయము, జయము,

రాము—విభీషణా ! నేఁడేల యింతయాలసించితివి. క్రొత్తలేమైన గలవా ?

విభీ—నేఁడు దేవర సావధానముగ నవధరింపవలసిన విశేషమే కలదు.

రాము—ఏమీ ! సావధానముగ నవధరింపవలసిన విశేషమేకలదా ? లక్ష్మణా ! నేనుజెప్పలేదా ! వాఁడేదియో మనలను జయించుటకుఁ గొప్పయత్నముఁ జేయుచుండునని; విభీషణా చెప్పుచెప్పు

విభీ—దేవా ! అవధరింపుము. రావణునకుఁ బ్రియమిత్రుండును పాతాళలంకాధినాథుండును నగు మైరావణుండను దైత్యనాయకు

డొకఁడుకలఁడు. వాఁడు కడుమాయావి. రావణునికంటె భుజబలంబునం దధికుండు. రావణుండు కడచినరాత్రి నిన్ను దేవరచే దనకుఁగల్గిన పరాజయంబునకు దుఃఖించి తన ముప్పఁదీర్పఁగల తనవారందరు గతించినందున నీమైరావణునిఁదలఁచి యాతనికి వృత్తాంతంబు దెలిపి తనకుఁ దోడుఁగమ్మని ప్రార్థించెను. దాని కతఁడుసమ్మతించి నేటిరాత్రి రామలక్ష్మణులఁ గొనిపోయి నాలఁకయందలి కాళికకుఁ బలినొసంగెదనని ధైర్యంబుఁజెప్పి చనియెనఁట.

లక్ష్మ—ఏమీ! రాత్రివేళ చోరునిగతి మమ్ముఁ గొనిపోవునా? (మైరావణు నుద్దేశించి) ఓరోరి! నిశాటా!

శా॥ ఓరా! దానవ! కొవ్వియాగతిని గ్రూ ♦ రాత్ముండవై మమ్ములన్
ఘోరాజిన్ దలకింపఁజాలకిటు సం ♦ కోచంబు లేకుండనో
క్రూరా! రాతిరివేళ చోరుగతి వే ♦ గొంపోవ నూహించితే
రారా! చూచెద నీదు వేడబములన్ ♦ రాకుండెడే మోసుమీ!

రాము—లక్ష్మణా! శాంతింపుము. విభీషణా! నీకీసంగ తెటులఁ దెలిసెను?

విభీ—నాతోఁగూడఁదమకు శరణాగతులైన నామంత్రులు నల్వురును మదాజ్ఞచే ననేకంబులగు మాయారూపంబుల లంకయందుఁ దిరుగుచు నచ్చటివృత్తాంతంబులఁ గొనితెచ్చి నాకెఱిఁగింపుచుందురు. కడచినరాత్రికూడ నామంత్రులలో వజ్రదంతుడను వాఁడీ యుదంతంబుఁ గని నాకెఱిఁగించె.

రాము—అట్లైన యనృతము కానేరదుగదా?

విభీ—స్వామీ! తమసేవకులలో ననృతమాడువారుకూడఁ గలరా?

రాము—అట్లైన మనము జాగరూకులమై యుండవలదే! ఇదివఱకొక్క రావణునిచేతనే పడలేకయుండ నీ మైరావణుఁడుగూడ దాపరించెనే?

విభీ—దేవా!

తే॥ గీ॥ దశముఖునికంటె! నాతని ♦ తనయుకంటె!
మాయలందున నీతఁడ ♦ మేయుఁ డధిప!
సంగరంబున శస్త్రాస్త్ర ♦ సమితిచేత
మరణమొందఁడు పద్మజు ♦ వరమువలన.

రాము—అటులనా! అట్లైన మనము మిక్కిలి జాగరూకత[illegible] నలసినదే. సుగ్రీవా! నీవేమనెదవు?

సుగ్రీ—దేవా!

శా॥ ఏలా భీతినిఁ బొందెదవిటులనో ♦ యిక్ష్వాకువంశాగ్రణీ!
ప్రాలేయాచలసానుసన్నిభతనుల్ ♦ ప్రస్ఫార బాహాగ్రులు
జ్వాలాభీల పరాక్రమక్రమములు న ♦ వ్వీరోత్తముల్ వానరుల్
లీలన్ గాలుని దూలవై చెదరు దో ♦ ర్వీర్యంబునన్ భూవరా!

మఱియు,

శా॥ వీరేలా? భువి నేను గల్గునెడలన్ ♦ క్షితిల్లఁగానేల నే
బోరాటంబునకున్ గడంగినయెడన్ ♦ బోరన్ గలం డెవ్వఁడా
మారద్వేషి గడంగినన్ గెడపెదన్ ♦ మైరావణుండేల నా
క్రూరాత్మున్ దలఁపంగనేల మది సం ♦ కోచంబులన్ వీడుమా!

మదీయ బాహుబల రక్షితులగు మిమ్ము[illegible] జేరి[illegible] మైరావణునకే కాదవ్వాలనేత్రునికైన శక్యంబే? కావున భయంబుఁ దక్క సుఖంబుండుఁడు.

రాము—సుగ్రీవా! నీవంతటివాఁడవే యగుదువు కాని,

మ॥ ఎదురై పోరినఁగాదె శాత్రవుని నీ ♦ వేరీతిగానైన నా
పద నొందించెద వట్లుకాక మదమే ♦ పారంగ మాయావియై
కదనంబందునఁ గానరానియెడలం ♦ గారింపనెట్లౌను న
య్యాదనన్ బ్రాణముఁ గోలుపోవుటయెగా ♦ కాత్మన్ విచారింపఁగన్.

ప్రత్యర్థి ప్రత్యక్షంబుగా నిల్చి యుద్ధంబొనర్చిన వాఁ డేలోకంబున డాఁగినను, నెవ్వరడ్డంబైనను, మద్బాణాగ్ని కాహుతి యొనర్చెద. అట్లుగాక నాఁడా రావణి యొనర్చినవిధంబున నీమైరావణుండు గూడ మాయాయుద్ధంబునకున్ గడంగిన నేమి సేయునగునాయని యోజించుచుంటిని.

—స్వామీ! వాఁడు తప్పక మాయాయుద్ధంబుకే కడంగును.

లక్ష్మ—అన్నయ్యా! ఎందుల కీవిచారము. ఇంచుక తమ రాజ్ఞ యొసంగినచో!

శా. ఖద్యోతంబులభంగి రాత్రిచరులా ♦ కంపించుచున్ గాలఁగా
సద్యోజాతశరాగ్నిభీమశిఖలన్ ♦ సౌధంబులున్ గూలఁగా
విద్యోతంబగు బ్రహ్మబాణమున నే ♦ వ్రేల్మింతు లంకాపురిన్.
ప్రద్యోతప్రభఁగప్పు ధూమశిఖలన్ ♦ భస్మావశేషంబుగాన్.

శత్రువిధ్వంసనంబును, ప్రళయకాలానలాభీల జాజ్వల్యమానంబును, గాధేయప్రసాదలబ్ధంబును నగు బ్రహ్మాస్త్రం బీలంకపైఁ బ్రయోగించి యాబాలవృద్ధంబుగా నీలంక భస్మావశేషంబుఁ గావించి వార్ధిన్ గలిపెద. దాన మనవైర మంతమొందు.

రాము—తమ్ముఁడా! ఒక్కనికై పెక్కుమంది నిరపరాధుల వధించుటధర్మము? రావణుఁడొక్కఁడేగదా! మనకపకార మొనర్చినది, అట్టియెడ నాబాలవృద్ధంబుగా లంకనుగాల్చుటేటిధర్మము. అదియునుగాక రావణుఁడుమాత్రమీ యస్త్రవిధానమెఱుఁగకుండునా? అతఁడుగూడ నీయస్త్రమునే ప్రయోగించిన రెండ

స్త్రంబులును బోరి తుదకు లోకంబులు భస్మంబులుగానొనర్చు. దాన మనము లోకోపకార మొనర్చుటకు బదులు లోకాపకార మొనర్చినవారమగుదుము. కాన నది సరియైనపనిగాదు. ఆంజనేయా! నీయభిప్రాయ మేమి?

ఆంజ—స్వామీ! విన్నవించెద.

చ॥ అరియెదురైనవాని నెటు ♦ లైనను గూల్పఁగవచ్చుఁగాక శాం
బరిమెరయంగఁ బోరుగతి ♦ వచ్చెను వాని వధింపనెట్లు? లీ
తరుణమునందు దానవుఁడు ♦ దానటువచ్చెడి చొప్పుఁదోఁచు ని
ప్పరుసున గట్టి రక్షణము ♦ బాయక చేయుటమేలు భూవరా!.

కావున మనవిభీషణుఁడు చెప్పెడి మాటలనుబట్టిచూడ వాఁడు మనలనెదిరించి పోరినఁ దానును వెనుకటివారినే యనుసరింపవలసివచ్చునను భీతిచే నేదైనఁ గపటోపాయంబున మమ్ముఁ గికురించి మిమ్ములఁగొనిపోవ నూహించినట్లు కాన్పించెడిని. లేకయున్న మిమ్మెదిరించిపోర వానివశమా? కాన మనము జాగరూకులమైయుండుట యుత్తమము. దీనికి నాకొకయోజన పొడకట్టుచున్నది.

శా॥ భూతవ్రాతము జోద్యమొంది కనఁగాఁ ♦ బొల్పారువాలంబునన్
జాతుర్యంబొదవంగఁ గోటనొకటిన్ ♦ సంధించియామీఁద ని
ర్భీతిన్ మిమ్ములనుంచి వాకిటను దో ♦ ర్వీర్యంబుతోనుండ నే
రీతిన్ శత్రుఁడు మిమ్ముఁ జేరఁగలఁడీ ♦ రీతిన్ విచారింపఁగన్.

ఇట్లు సురక్షితులరగు మిమ్ములఁ దేచూచుటకునైన [illegible] సమర్థుండుకాఁడు. ఇట్లీరాత్రిఁగడిపిన రేపటివిషయ[illegible]చించుకొనవచ్చును.

రాము—ఆంజనేయా! నీవు చెప్పునది మిక్కిలి యుక్త[illegible]నున్నది. అట్లెయొనర్తము. అల్లదే! చండకిర[illegible]చరమాద్రిఁ బ్రాపించుచుండె.

చ॥ కదనమునందు దానవుల ♦ ఖండితగాత్రులఁజేసి దేహమున్
తదనుజరక్త మొప్పఁగను ♦ దద్దయురక్తిమఁజెంది వార్ధిలో
ముదమునఁగ్రుంక భానుఁడదె ♦ పోయెడిపశ్చిమవార్ధికింకన
య్యుదయమునుండి యీయినున ♦ కుగ్రపురక్కసిపోరె, నావలెన్.


ఇంక మనము సాంధ్యకృత్యంబులఁ దీర్చికొని మనయాంజనేయుండు సూచించినరీతి నీరేయి జాగరూకతతో వర్తింపుదము. సుగ్రీవా! మనవానరవీరుల నందర నీరేయి కడుజాగరూకులై యుండునట్లాజ్ఞాపింపుము. విభీషణా! నీవాదానవుని మాయల నెఱింగినవాఁడవగుటచే నీరాత్రినీవును నీవారును గడునప్రమత్తులరై యాదనుజుని రాకపోకలను గనిపెట్టుచుండవలయునుమా!. ఆంజనేయా! నీవిప్పుడు చెప్పినరీతి [illegible]సన్నాహంబున నుండుము. మేమిదే సాంధ్యకృత్యంబులఁ దీర్చికొని వచ్చెదము. లక్ష్మణా! పోదమురమ్ము. [అందఱు నిష్క్రమింతురు.]

ద్వితీయాంకము సంపూర్ణము.

శ్రీఆంజనేయార్పణమస్తు.

Drawn by M. Veeraswamy naidu Garu





K. Sh. Kristnaiah

శ్రీకాకుళరమణసహాయం.

శ్రీ ఆంజనేయస్వామినేనమః.

మారుతి విజయము.

రంగము—సువేలాద్రి

[ఆంజనేయుండు వాలము వలయాకారముగా జుట్టి[illegible]]

ఆంజ—ఇప్పటికి రాత్రియందొక యామముమాత్ర[illegible]. ఇక మూఁడుయామములు గడువవలె. ఇంతదనుకా దానవుని జాడ యేమియుఁ గానిపింపదు. ఇప్పటికే కాదిఁక ముందు మాత్రము!

ఉ॥ ఈవిధి నాదురక్షితుల ♦ నిమ్మహి నాపద నొందఁజేయఁగా
నావనజాక్షు వాసవపు ♦ రారులకైన నశక్యమింక మై
రావణుఁడేమి సేయునిటు ♦ రాతిరియంతయుఁ గాచుచుండెదన్.
దేవవిరోధివచ్చినను ♦ ధీరతనిల్చి కలంతునాజిలోన్.

కాని, జగదేకవీరులగు నీ మహాత్ములకుఁగూడఁ బగవారిభీతిచే ననదలవలె దాఁగియుండవలసె. అవును! యెదుటనిల్చి పోరిన నెట్టివారినినైన జయింపవచ్చునుగాని చోరులరీతి దొంగపోటున వచ్చువారి నెవ్వరు వధింపఁగలరు? కానిమ్మాతం డేమి చేయునో! చూచెదఁగాక. (అని కూయుచుండును.)

[దీర్ఘనాసికుఁడు, వక్రదంతుఁడు ప్రవేశింతురు.]

దీర్ఘ—అరే! వక్రదంతా! మనరాజుగారైన మైరావణచక్రవర్తి నేఁడీనరుల నిద్దరినెట్టులైనఁ దీసుకొనిరమ్మనుటకుఁ గారణమేమి?

వక్ర—అరే! దీర్ఘనాసికా! బహుశా వీరిని కాళికకు బలియిచ్చునని తోఁచెడిని. ఇందాఁక మనచార్వాకునితో దేవినలంకరింపుమని యాజ్ఞాపించె.

దీర్ఘ—అటులనా? అయితే యీవేళమనకు నరమాంసముదొరకునా? (అనినాలుక చప్పరించును.)

వక్ర—మనదాఁకావస్తుందటరా? ఎక్కడిది మనరాజుగారికేచాలదు.

దీర్ఘ—అయితే మనమీనరులను గొనిపోవుటవలన ఫలమేమిరా?

వక్ర—ఇందాక మనరాజుగారు చెప్పినమాటలు వినలేదురా? ఈనరులను తీసికొనివచ్చినవారికి గొప్పబహుమతిఁజేసెదనని.

దీర్ఘ—అట్లయిన నీనరులను గొనిపోవుటేమిలెక్క. పోదముపద.

వక్ర—(మెల్లఁగా) అరే! ఆగుము. ఇచ్చటెవ్వఁడో గూరుచున్నాఁడు. వానరునివలెనున్నాఁడు.

దీర్ఘ—అరే! మనరాజుగారు మనలనెవ్వరికిఁ గనఁబడవద్దని చెప్పినారుకాదురా?

వక్ర—అవునురా. అరే! వీఁడెంతవానరుఁడురా. వీనికగుపడిన మనలనిద్దరిని నొక్కపెట్టునఁజంపును.

దీర్ఘ—అవును రా! మెల్లఁగా నీవైపునుండి పోదముపద.

(అని యిద్దరును నాంజనేయునికగుపడకుండ వాలపుచుట్టదరికిఁ జేరుదురు)

వక్ర—ఇదేమిరా! మనలోకములోని పాముచుట్టవలె నున్నది.

దీర్ఘ—ఇది యీవానరుని తోఁకవలెనున్నది. అమ్మయ్యా! యెంత తోఁకరా?

వక్ర—(బాగుగా పరిశీలించి) అరే! దీనికెక్కడా త్రోవ యున్నట్టు లేదే! తప్పక దీనిలో నానరులిద్దరున్నారురా.

దీర్ఘ—అవును. దీనికెక్కడయినా త్రోవయున్నదేమో చూడరా.

వక్ర—(చూచి) ఎక్కడాలేదుగాని! నేను మెల్లగాత్రోవచేస్తాను నీవు లోపలికి వెళ్ళుము.

దీర్ఘ—సరే కానిమ్ము.

వక్ర—(చుట్టనుసమీపించి చేతితో త్రోసి) అరే! దీర్ఘనాసికా! ఇది కదలునట్టులేదురా! (అని తన నోటిదంతములతో కదిలింపఁగా నవి యూడిపడును)

దీర్ఘ—నీచేత కాదురా? నేను సందుచేసెదను చూడు. (అని ముక్కుతో చుట్టను లేవనెత్తబోవును ముక్కూడిపడును.)

వక్ర—(బోసినోటితో) అయ్యో! నాపండ్లు.

దీర్ఘ—(బోసిముక్కుతో) అయ్యో! నాముక్కు.

ఆంజ—(స్వగతము) ఎచ్చోటనో సవ్వడి వినవచ్చుచున్నది. రాక్షసుండువచ్చి యుండనోపు. (వెనుకకుఁ దిరిగిచూచి) అదిగో! అచ్చటేవో నల్లఁగా గార్మొగుళులవలె రెండువ్యక్తులు గాన్పించుచున్నవి. (లేచి ప్రకాశముగా) ఓరోరి రాక్షసాధములారా! నిలుండు నిలుండు మిమ్ము మదీయ ముష్టిప్రహారంబుల కెఱఁగావించెద. కాచుకొనుఁడు.

దీర్ఘ—(భయముతో) మనము వీనికంటఁబడితిమి. వీఁడు మనలను బ్రతుకనివ్వడు ఏమిదిక్కు.

వక్ర—అరే మనము వీనికంటఁబడకుండఁ బరుగెత్తిపోదము పద.

ఆంజ—ఓరోరి పిరికిపందలార! పారకుఁడు, పారకుఁడు (స్వగతము) నేనిచ్చటనుండి కదలరాదు. కానిమ్మీ రాక్షసాధములేమి చేయుదురో చూచెదఁగాక.

[సుగ్రీవుఁడు ప్రవేశించును.]

ఆంజ—ఎవరక్కడ!

సుగ్రీ—ఆంజనేయా! నేను సుగ్రీవుఁడను.

ఆంజ—అటులనా! ఇప్పుడెంత ప్రొద్దుపోయినది.

సుగ్రీ—రెండవయామము గతించుచున్నది. ఇప్పటికి రాజపుత్రులు సురక్షితులే కదా?

ఆంజ—ఆఁ! ఇంతకుముం దెవ్వరో రాక్షసు లిరువురీ ప్రాంతమునకు వచ్చిరి. నన్నుఁగని పాఱిరి. ఇచ్చట విడిచి వెళ్లుట కూడదని యూరకుంటిని.

సుగ్రీ—అటులనా! అటులైన దానవుం డేదియో యత్నమొనర్చుచుండెనని యే తోఁచెడిని. కావున నీవతిజాగరూకుఁడవై యుండవలయును సుమా!

చ॥ [illegible]ముఁగ రామభక్తుఁడవు ♦ నై యలరారెడి నీకు వేఱుగాఁ
గఱుపఁ బనేమి లేదయినఁ ♦ గార్యముఁబట్టి వచింతు నిప్పు డే
మఱక నృపాలపుత్త్రులను ♦ మానుగ రక్షణఁజేసి పిమ్మటన్
ధరణిపు మన్ననల్ వడసి ♦ తద్దయుఁగీర్తిఁ జెలంగుమా వెసన్.

మఱియు

మ॥ వెనుకన్ జేసిన నీదువిక్రమములన్ ♦ వేమాఱుఁజిత్తంబులం
దునభావింపుచు విస్మయాత్ములగుచున్ ♦ దోరంబుగా బొంగుచుం
డిన నీవారలు నేఁడుగూడ నినుదం ♦ డిన్ స్తోత్రముల్ జేయని
య్యినవంశోత్తముఁ గాచుమా! కపికులం ♦ బేపారు కీర్తిన్ గనన్.

మేమందరముఁ గూడ నీరేయి నీరీతిగనే వచ్చుచున్ పోవుచుండెదము. నేనిదే పోయివచ్చెద.

ఆంజ—సుగ్రీవా! నీవింతగాఁ జెప్పవలెనా?

మ॥ అరయన్ నాదగు బాహువప్రబల ర ♦ క్షాధీనులన్ జేరఁగా
గిరిజానాథునికైన శక్యమగునే ♦ గీర్వాణులెల్లన్ గనన్

ధరణీనాథుల నేఁడుగాచెదను దో ♦ ర్దర్పంబునన్ వచ్చినా
సురవైరిన్ ధరఁగూలవైచి వెసనేఁ ♦ జూపింతు మద్వీర్యమున్

కావున మీరెల్లరీరేయి దాశరథులఁ గాచు భారము నాపైనిడి సుఖసుప్తిన్ జెందుఁడు. ఒకవేళ నా దైత్యుండు నన్నుఁగూడఁ గికురించి రాజపుత్రులఁగొని పోవునేమో యను భీతికల్గిన నిటు వినుండు.

శా॥ లోకాలోకపరీతభూభువనము ♦ ల్లోలంబుగా వార్ధిలో
నేకంబాగతిఁ గల్పివైచెద దివిన్ ♦ హేలాగతిన్ జించెదన్
లోకానుగ్రహవేషు రామునిఁక నే ♦ లోకంబునన్ దాచినన్
నాకద్వేషి సడంచి సోదరునితో ♦ నాభూవరున్ దెచ్చెదన్.

కాన మీరా సంశయంబుఁగూడ వీడి నిశ్చింతతో నుండుఁడు.

సుగ్రీ—ఆంజనేయా! నీవట్టివాఁడ వేయగుదువు. రాజపుత్త్రులఁ గాచు భారమంతయు నీదేయయినను స్వామిభక్తిఁ జూపుటకై యప్పుడప్పుడు నిన్ను హెచ్చరించుటకై వచ్చుచుందుము. దానికి నీవు గనలవలదు.

ఆంజ—భానుజా! నేనేమరుపాటున నుండకుండ నన్నెచ్చరించుటయు మంచిదే. కాని భృత్యుఁడనగు నేనుండ రాజవగు నీకేల. శ్రమయనికాని మఱొక్కటి కాదుసుమా.

సుగ్రీ—వాయుజా! నీవు నాకు భృత్యుండవనుకొను దినంబులుగతించె. నీబాహువిక్రమం బెఱుంగక నిన్ను సామాన్యునిగాఁ దలంచినప్పుడు నిన్ను భృత్యమాత్రునిగాఁ జూడవలసె. కాని నీవిప్పుడు రామకార్యార్థ మొనర్చిన యమానుషకృత్యంబులఁ గని వినిన నాటినుండియు నిన్ను భృత్యమాత్రునిగాఁ గాక కపికోటి కంతకును బ్రభువుగాఁ దగుదువను దలంపేర్పడె. అదియునుగాక నాస్వామియగు రామచంద్రునకు నీ వత్యంతాప్తుఁడవగుటచే నిన్నాతఁడు సోదరతుల్యునిగా మన్నించుటఁజేసి మేమును

"యథారాజాస్తథాప్రజా" యను సామ్యంబుగ నిన్ను నారీతిగనే మన్నింపవలయు. అట్టియెడ నీవు మాకుభృత్యుండ వెట్లగుదువు. పరేంగితజ్ఞుండవగు నీవాడుపలుకులయందెన్నటికిని బరుల మనంబుల నొప్పించు పలుకులుండునే? ఇఁక నేబోయివచ్చెద. జాగరూకుండవై యుండుము.

ఆంజ—సుగ్రీవా! నావిషయంబున నీవెన్నటికిట్లుగాఁ దలంపవలదు. నేనెప్పటికిని నొక్కతీరువాఁడనే. నీవు మాకు ప్రభువువును మాన్యుండవును. నేనెప్పటికిని నీకు భృత్యుండనై యుష్మదాజ్ఞానువర్తినై మెలంగెద.

సుగ్రీ—నీభక్తికి సంతసించితిని నేబోయివచ్చెద. (నిష్క్రమించును)

(మైరావణుని ప్రవేశము)

—నేనుపంపిన రాక్షసులిరువురుఁ గార్యసాఫల్య మొనర్పలేక పోఁగా పైపెచ్చు భగ్నావయవులుఁగూడనైరి. లేకున్న వీరలచే నీకార్యమగునా? (పరిక్రమించి) నేఁడీకపిసైన్యమంతయు గడుజాగరూకతతో మెలఁగుచున్నది. నేనదృశ్యరూపుండనై వచ్చుటచే వీరు నన్నుఁగనిపెట్టఁజాలరైరి కాని వీరిలో నానరులిద్దరున్నట్టుగాన్పింపదు (ముందుకుఁజూచి) ఇదిగో! వక్రదంతుఁడు చెప్పిన వాలపుఁజుట్టయిదియే (సమీపించిచూచి) దీనికెక్కడను దారియున్నట్టు గాన్పింపదు (ఆలోచించి) నేను వారివలె నీచుట్టను భేదించుటకుఁ బ్రయత్నింపకేదేని మాయోపాయంబునఁ గార్యంబు సాధింపయత్నించెద. (అనిపరికించిచూచి) అదిగో! యావానరునిపక్కను మాత్రము కొంచెము దారి యున్నట్టు గాన్పించుచున్నది. వీఁడేకాఁబో లాంజనేయుఁడు. వీని పరాక్రమమునుగురించి యిదివరకే కొంతవినియున్నాఁడను. వీఁడనన్యసామాన్య విక్రముండఁట. నేనిప్పుడు వీనినేవిధంబున మోసపుచ్చవలె? (యోజించి) బళే! మంచియోజనపొడఁగట్టి

నది. "ఏకక్రియాద్వ్యర్థ్యకరీబభూవా" అన్నట్లొకపనిచే రెండు కార్యములు సమకూరఁగలవు. ఇప్పుడు నేను విభీషణరూపముఁ గైకొనిన వీరు తప్పక మోసపోయెదరు. దానివలన లోనికిఁ జని యానరుల నిద్దఱఁ గొనితెచ్చుటయొకటి. ఇఁక రెండవది విభీషణుఁడు మాదానవులవీడి యానరుల నాశ్రయించి మాకులంబంతకును నపకీర్తి తెచ్చెఁ గావున వీనిరూపముతో వీరలఁ గొని చనిన వీఁడే యీపనినొనర్చెనని నమ్మి వీనిఁ దెగడ తేర్తురు. దాన రెండవకార్యముఁగూడ సఫలముకాఁగలదు. భేష్! ఇట్లుండవలె. మైరావణుఁడు తలఁచినకార్యంబున కెప్పుడైన విఘ్నముండునే? అట్లొనర్చెదఁగాక (అని నిష్క్రమించి మరల విభీషణరూపముతోఁ బ్రవేశించి) ఆంజనేయా! ఇప్పటికి రాత్రియందు రెండుయామములు గతించినవి. ఇఁక నీరెండుయామములు వీరినెట్లైనఁ గాపాడిన నికభయంబులేదు. కాని

మ॥ కరుణాదూరుఁడు పాపచిత్తుఁడును దు ♦ ష్కార్యక్రమాధుర్యుఁడుఁ
వరమాయావిదుఁ డిద్ధకోపనుఁడు దు ♦ ర్వారుండు మైరావణుం
డునునానావిధ వేషుఁడై తిరుగు నీ ♦ యుర్వీస్థలిం గాన ని
త్తరినామాయకు లొంగకుండకయ యీ ♦ ధాత్రీశులం బ్రోవుమా!

ఏదీ తెఱువిమ్ము. వారల నొకపరిజూచివచ్చెద (ఆంజనేయుండు తెఱువొసంగును లోనికిఁజని రామలక్ష్మణులున్న పేటికతోఁ బ్రవేశించి) ఆంజనేయా! నేపోయివచ్చెద జాగ్రత్త సుమా!

ఆంజ—మంచిది పోయిరమ్ము.

మైరా—అమ్మయ్యా! ఇప్పటికి వీనికండ్లలో దుమ్ముఁగొట్టి కార్యసాఫల్యమొనర్చికొంటిని. ఇఁకమీఁదటి కార్యమునకై యోజింపవలె. కాని కార్యమింత సులభముగా సమకూరునని నేమొదట ననుకొనలేదు. కొదువపనిఁగూడఁ గావించెద. (నిష్క్రమించును

(సుగ్రీవుఁడు, విభీషణుఁడు ప్రవేశింతురు)

సుగ్రీ—ఆంజనేయా!

ఆంజ—ఎవరక్కడ?

విభీ—నేను విభీషణుండను. ఈయన సుగ్రీవుఁడు. జాగరూకుఁడవై కాచుచుంటివా?

ఆంజ—ఏమీ! విభీషణా! నీవిప్పుడేగద యిచ్చటికివచ్చితివి. మఱల నింతత్వరలో వచ్చుటకు గతంబేమి!

విభీ—ఆఁ నేనీరేయి నింతదనుక నిచ్చటికి వచ్చియేయుండలేదు. ఏదో! మోసము జరిగియుండనోపు. ఆంజనేయా! తెఱువిమ్ము (అని లోపలికిఁజని మరలప్రవేశించి) మోసము మోసము! (అందరు నివ్వెఱపడి చూచుచుందురు)

మోసముఁజేసి రాములను ♦ మ్రుచ్చిలిపోయెను దైత్యుఁడింక నా
వేసముతోడ వానిఁదగు ♦ వేసముఁగన్గొనఁ జాలవైతివో
కేసరిపుత్త్ర! నేఁడిటుల ♦ క్లేశమునొందితి మిందరుండియుం
మోసముఁగానలేక కడు ♦ మోహితులైతిమి వానిమాయకున్.

ఆంజ—ఆఁ ఏమీ! రామచంద్రుని గొనిపోయెనా? హా! రామచంద్రా! (అని మూర్ఛిల్లును)

సుగ్రీ—ఎంత మోసముజరిగినది. హా! రామచంద్రా!

ఆంజ—(మూర్ఛదేఱి) హా! రామచంద్రా! సద్గుణసాంద్రా! కౌసల్యాగర్భజలధిరాకాసుధాకరా! అయ్యో! మేమిందరమింత జాగరూకతతో నిన్నుఁగాపాడుచుండినను నిన్నా దైత్యుండు మాయఁజేసెనే! రాకాసుధాకరబింబంబు విడంబించు నీముఖబింబంబు మఱలఁ జూచుభాగ్యంబు నాకుఁగల్గునే! అయ్యో!

శా॥ రాకాచంద్రు నిరాకరించుముఖమున్ ♦ రాజీవసామ్యంబులౌ
నాకన్నుంగవయున్ వెడందయురమున్ ♦ హా! గొప్పలౌ బాహులున్

శ్రీకారాకృతిమించు కర్ణములతోఁ ♦ జెల్వొందు నీరూపమున్
నాకీకన్నులకింకఁ జూచుసుఖమ ♦ న్నా! నేటితో దీరెనే!

మఱియు

ఉ॥ పాతకుఁడైన రావణుని ♦ బాధలదీనతనొందియాసుర
వ్రాతముఁదన్ను వేఁడఁగను ♦ రక్కసుఁజంపగ భూమియందు సం
జాతమునొందినట్టి దను ♦ జాంతకుఁడంచును నిన్నుఁదెల్పు నా
పూతచరిత్రులైన ముని ♦ ముఖ్యులమాటలు రిత్తవోయెనే?

మఱియు

మ॥ పదునాల్గేండ్లు గతించునాటికిఁక నీ ♦ పంతంబుజెల్లించి స
మ్మదమేపారఁగ బట్టణంబునకు సా ♦ మ్రాజ్యాప్తికై రానిచో
సదయుండా భరతుండు ప్రాణముల ని ♦ స్సందేహతన్ బాయునే
కద! యాధన్యునికేమి చెప్పితివి నీ ♦ కై ప్రాణమీఁకుండఁగన్.

అక్కటా! దానవునింటఁ బడరాని యిడుములఁగుడుచుచు నెన్నటికయిన నా మ్రుక్కడిరక్కసు నుక్కడించి తన్నుద్ధరింతువని గంపెడాసతో నెదురుఁజూచు నాపూతచరిత్రయగు సీతాదేవికేమిచెప్పితివి? జగదేకవీరుండవగు నీవనదరీతి నొక్కదైత్యాధముని మాయకిట్లు జిక్కవలసివచ్చెనే? అయ్యో! లక్ష్మణా! నీకన్నియు గండములేగదోయీ! మొన్న నా రావణునిశక్తిప్రహారంబుచేఁబడిన నిన్నెట్టులో బ్రదికించుకొంటినిగదాయని సంతసించుచుండ నింతలో నిదియొకటిసంప్రాప్తమయ్యెనే?

సుగ్రీ—ఆంజనేయా! నీవీరీతిగ దుఃఖింపుచుండిన నేమిలాభము! ముందు జరుగఁదగుదానికై యోజింపవలయునుగదా? ఈ రేయి నీయొద్ద కెవ్వరెవ్వరువచ్చిరో తెల్పుము.

ఆంజ—నీవొకసరివచ్చితివి. విభీషణుఁడొకమారువచ్చె. నింకెవ్వరును రాలేదు.

విభీ—అయ్యో! నేనా? నేనురాలేదే.

సుగ్రీ—(కోపముతో) ఓరోరి! రాక్షసపాతకా!

ఉ॥ భీతుఁడనైతి సోదరుఁడు ♦ ప్రేమదొలంగి గృహంబునుండి ని
ర్భీతిని నన్నుఁబోనడచ ♦ వేఁడునిమహిమంబుఁదెల్పనో
పూతచరిత్ర! ప్రోవుమని ♦ భూమిపుచెంతను జేరి నేఁడరి
ప్రాతము కప్పగించితివె ♦ రాఘవుఁ గప్పమెలుంగు పామవై.

ఇంతటిద్రోహమొనర్చిన నిన్నుమాత్రము బ్రతుకనిత్తుమా? ఇప్పుడైన

ఉ॥ నిక్కము దాపకింక ధర ♦ ణీశుల నెవ్వరికిచ్చినావొ! వా
డెక్కడికేగినాఁడొ! నెల ♦ వెచ్చటనో! యెఱిఁగింపు దానికిన్
దక్కిన నిన్ను జంపుటది ♦ తథ్యముఁ కెవ్వరుఁగాచిరేని నీ
వక్కట! చావనేల భయ ♦ మందక చెప్పుము దాచకుండఁగన్.

అంజ—ఆఁ ఏమీ! సుగ్రీవా! నీవీగతి నిష్టురంబులాడఁజెల్లునే? మన విభీషణు నేమిగాఁ దలంచితివి.

ఉ॥ అక్కట! యిట్టులాడదగు ♦ నయ్య? విభీషణు భూమియందు పెం
పెక్కిన పుణ్యమూర్తియత ♦ డిట్టి యకార్యమొనర్చునొక్కొ!
యెక్కరణిన్ దలంచితివొ! ♦ యీతనిఁజూడఁగ నీమనంబునం
దెక్కుడు శోకవేగమున ♦ నీగతివాడితివంచు నెంచెదన్.

ఈతఁడిందులనిర్దోషి. అదియునుఁగాక మనలనందఱమించిన రామభక్తుఁడు. అతఁడీయకార్యమొనర్చెననుటఁ యొప్పదు. దానవుఁడీవేసమునఁ జేసినపనియని తోఁచెడిని.

విభీ—ఆఁ ఏమీ! సుగ్రీవా! నేనే రామచంద్రుని శాత్రవునికప్పగించితిననియా? అవును! నిజమే!

ఉ॥ కాచెదనేఁడు శాత్రవునిఁ ♦ గాచెద మిమ్ములనంచు బీరముల్
దోఁచినరీతి రాఘవుల ♦ తోడుతఁబల్కి విరోధిరాగఁదాఁ
గాచుకొనంగలే కొరులఁ ♦ గాఱులుఁగూసెదవేల నిప్డసం
కోచమువీడి నీదయిన ♦ కోయతనంబును బైటవేయుచున్,

నేనట్టివాఁడనేయైనచో

సీ॥ మాయసీతను దెచ్చి ♦ మామేఘనాథుండు
తలద్రుంపవెతఁజెంద ♦ దెలుపలేదె?
మిముఁగూల్ప దనుజుండు ♦ మేటిహోమముఁజేయఁ
గనిదానిఁజెరుప మిమ్మనుపలేదె?
మావారిగుట్టంత ♦ మహిమీఱ నెఱిఁగించి
ప్రీతితోవారి జం ♦ పింపలేదె?
మైరావణుఁడు నేఁడు ♦ మనలను వంచింపఁ
బ్రతినఁజేసెనని జె ♦ ప్పంగలేదె?

తే॥ గీ॥ అనుదినంబును మావార ♦ లరయ మిమ్ము
నెన్నిమాయలఁజేసిన ♦ నెఱిఁగి తెలుపఁ
బట్టియేకద విజయముల్ ♦ బడసినారు
దానినైనను మనమందుఁ ♦ దలఁపవలదె.

నాకట్టిదుశ్చింతయే యున్నయెడల మీరీలంకవైపునకైన జేరి చూడఁజాలరు నేనుజన్మముచే రాక్షసుఁడనైనను నీవలె నేనంత ద్రోహినిగాను.

సీ॥ అన్నవాకిటనుంచి ♦ యసురుతోఁబోరంగ
బెద్దరాతినినడ్డు ♦ పెట్టలేదు
అగ్రజుండు గతించె ♦ ననిలోన దైత్యుచే
నని, వానిరాజ్యంబుఁ ♦ గొనఁగలేదు
అనిలోన నన్నదా ♦ వెనుకొనభయమంది
దిశలన్ని గతిలేక ♦ దిరుగలేదు
పరుని సాయంబున ♦ భ్రాతను బరిమార్చి
వానిభార్యను గొని ♦ వఱలలేదు

తే॥ గీ॥ అడుగు నలువునుగానక ♦ యలదియొరుల
కేగరించెడి గురువింద ♦ గింజరీతి

నిన్నియును జేసి తనతప్పు ♦ లెన్నకొనక
పరుల ద్రోహులటంచని ♦ బలుక లేదు.

నేననినచో—

మ॥ ధరణీభార నివారణార్థమయి ♦ దైత్యశ్రేణిమర్దింప ని
ర్ధరణిం బుట్టువు నొందినట్టి యల శ్రీ ♦ దైత్యాంతకుండంచు నీ
ధరణీనాథుని రాముఁగూర్చి మునుల ♦ త్యంతంబుగాఁబల్కఁ నీ
తరుణంబందున రాముఁజేరితిని స్వాం ♦ తంబందు మోక్షార్థినై.

అంతేగాని నీవలె స్వలాభంబుఁగోరి యన్నను వధియించి యతని రాజ్యంబుగొన నుద్దేశించికాదు. రావణుఁడు లోకాపకారి యనుటదక్క వానియందు నాకు వేరుకారణంబులేదు. లోకకంటకుండగువాఁడు సుతుండైనను వధార్హుండనునార్యోక్తి ననుసరించి దైత్యుల వధియించుటలో రామునికి సాయమొనర్చితిని.

సుగ్రీ—ఒరీ! దుర్మదాంధా! మర్యాద నతిక్రమించి ప్రేలుచున్నదే మదీయముష్టి ప్రహారంబున కెఱుఁగావించెద.

(అని మీఁదికి పోబోవును)

ఆంజ—(అడ్డుపడి సుగ్రీవునొకచేతను విభీషణు నొకచేతను బట్టుకొని) సుగ్రీవా! శాంతింపుము. విభీషణా! ఎన్నడును బరులమనంబులనొప్పించి యెఱుఁగని నీవీరీతి నిష్ఠురవాక్యంబులాడఁ జెల్లునే? ఇట్లు మనలో మనమే కలహించుచుండిన నేమనవలె? రామచంద్రుఁడు పగతునిచేఁజిక్కె. నీతరుణంబున ముందుజరుపవలసిన దానిని యోజింపకీరీతిఁ గలహించిననేమిలాభము? కావున శాంతించి జరుపవలసినదానిని యోజింపుఁడు.

విభీ—ఆంజనేయా! నేనేమిచేసితిని! నిరంతరరామపదచింతనాపరుండనగు నన్నీరీతి రామచంద్రుని ద్రోహంబున శాత్రవున కప్పగించితి ననుటపాడి యే?

సుగ్రీ—ఆంజనేయా! నీవసురుల మాయల నెఱుఁగజాలవు. వీడు తప్పక రాఘవుల వైరికప్పగించెను.

ఆంజ—సుగ్రీవా! అట్లెన్నడును దలంపవలదు. విభీషణు నే నాది నుండియు నెఱుంగుదును. ఈతడు దక్కినరక్కసులలో గణింపఁదగినవాఁడుకాడు. నీమనంబున సంశయంబును వీడుము.

సుగ్రీ—సరే! నీ యిష్టము.

ఆంజ—విభీషణా! ఇఁకముందు జరుగవలసినదేమి?

చ॥ అనఘుఁడు రామచంద్రుఁడటు ♦ లాపదనొందె విరోధిచేత మీ
మనముల దానినెంచకయె ♦ మానుగఁ బోరదొడంగినారదే
ఘనమనిదోఁచె మీకరయఁ ♦ గావున వేఁడెదఁబోరుమాని నీ
యనువుననెట్లు శత్రువిధ ♦ మారయునచ్చునో! చింతసేయుఁడీ!!

సకలదానవ మర్మవిదుండవగు నీకుఁదెలియనిదేమియు లేదు. ఏయుపాయంబుననైన రామచంద్రు నపాయమ్ముఁ బోరయుండ రక్షింపవలయు. గావున నీక మాసుగ్రీవునిమాటలకు గినియక కర్తవ్యమాలోచింపుము.

విభీ—ఆంజనేయా! నీవింతచెప్పవలయునా? యీ సుగ్రీవుతోనేమి. రామచంద్రుని రక్షించుకార్యమందరికిఁ గావలసినదే. దానికే యోజించుచుంటిని. ముందాదానవుని పురంబుఁజేరుటయే దుర్ఘటము. ఆపట్టణంబునకు మార్గంబెట్టులన.

మ॥ కలదీలంకకు బశ్చిమంబునను బా ♦ గైనట్టి యుద్యానమా
వలఁగాన్పించెడు దానమధ్యకొలన ♦ వ్వారి ప్రపూరంబునం
గలదబ్జంబు మనోహరంబగుచు నా ♦ కంజంబునంజొచ్చి యం
దలి నాళంబున సూక్ష్మరూపియగుచుం ♦ దాఁబోవఁగాన్పించెదుం!

ముందివ్విధంబున నిన్నిటి నిర్గమించినఁగాని వానిపురంబునఁ జేరలేము. చేరిననేమాయె! లోనికిజనుటదుష్కరము. రావ

ణునిలంకయందుకంటె వానిలంకయందిబ్బడి రాక్షససైన్యంబు కలదు. వారెల్లప్పుడు గడునప్రమత్తులరై యప్పట్టణంబుఁ గాచుచుందురు. వారల వధియించి లోనికిఁ జనినను రాఘవులఁ జాడలరయుట బహు దుర్ఘటము. ఇఁక మైరావణుండన్ననో రావణునికన్న బలపరాక్రమములయం దధికుఁడు. విరించిచే సంగరంబున శస్త్రాస్త్రంబులఁ జావకుండ వరంబులందెఁ గాన వానిని యుద్ధంబున గడతేర్పవలెనే కాని శస్త్రాస్త్రంబులఁ జావఁడు. కావున మనయందు బాహుబలధైర్యస్థైర్యంబులయం దధికుం

డగువాని నిప్పనికి నియమింపవలె. అట్టివానికై యోజింపుఁడు.

సుగ్రీ—ఇంతటికార్యమొనర్పఁగల ధీరులీ వానరసైన్యంబునఁ గలరా?

ఆంజ—ఇది సాధ్యమగుపనికాదు.

విభీ—ఆజంనేయా! ఈపని నీకుఁదప్ప నితరులకు సాధ్యమగునా?

సీ॥ ఉదయించు నాఁడెయ ♦ య్యుదయార్కుఁ గన్గొని
ఫలమని బట్టిన ♦ భవ్యమతివి
విశ్వరూపముఁ దాల్చి ♦ వేఁడివేలుపునొద్ద
విద్యలునేర్చిన ♦ విమలమతివి
జానకీసతిఁ గాంచ ♦ శతయోజనాబ్ధిని
క్షణములో దాటిన ♦ సత్త్వనిధివి
లెక్కకు మించిన ♦ రక్కసులను ద్రుంచి
సంజీవిఁ దెచ్చిన ♦ శౌర్యనిధివి

తే॥ గీ॥ తలఁప నీకసాధ్యంబు లీ ♦ ధరణిఁ గలవె?
నేఁడు మమ్ములఁ దయఁ జూచి ♦ నేర్పుమీఱి
రామచంద్రుని రక్షించి ♦ భూమి నేరి
కందరానట్టి కీర్తిని ♦ బొందుమయ్య!

కావున నీవుదక్క మమ్మీవిపదంబుధినుండి దాటింపనింకొరులు సమర్థులుగారు.

సుగ్రీ—(తనలో) ఈమహాత్ముని కొరులెఱింగించినగాని దనసత్వంబెఱుంగనేరఁడు.

ఆంజ—(విజృంభించి) నిజము విభీషణా! నిజము.

ఉ॥ ఏఁగలుగంగ రాఘవుల ♦ నెట్టివిపత్తులుఁ జేరనేర్చునే?
వేగమపోయి దానవుని ♦ వేడబమంతయుఁ దూలఁజేసినే
నాగడిదొంగఁ బట్టి పరి ♦ మార్చెదఁ దెచ్చెదరాజపుత్త్రులన్
ఈగతి శోకమందుటది ♦ యేటికిఁ జూడుఁడి మత్ప్రతాపమున్.

మఱియు

శా॥ గాలింతున్ దిశలన్ని క్రోధమడర ♦ గారింతు దైత్యాళిను
న్మూలింతున్ గులపర్వతంబులను ని ♦ ర్మూలింతు లోకంబులన్
దూలింతున్ సురకోటి భీతిఁ బఱవన్ ♦ దోరంబుగా నేఁడు నే
సోలింతున్ గ్రహతారకాది గణమున్ ♦ జూపింతు మద్వీర్యమున్.

విభీ—అందుకు సందియమేమి. నీవు నిక్కంబుగాఁ దలంచిన నీకసాధ్యంబెద్ది? కాని "ఆలస్యా దమృతంవిషం" బన్నట్లు కార్యమాలసించినఁ జెడును.

చ॥ త్వరపడుమయ్య కార్య మది ♦ తప్పునొ! యేమొ! గరాసిచూడ భూ
వరు నటుగొంచుఁబోయెఁ గడుఁ ♦ బాతకుఁ డాతఁడిఁకేమిసేయునో!
కరుణ యెఱుంగఁ డించుకయుఁ ♦ గాలమువ్యర్థము సేయకుండ నీ
వఱిగినగాని లేనియెడ ♦ నాదుట కష్టముసుమ్ము వారలన్.

కావున సత్వరంబ చనవలయు.

ఆంజ—ఇదే పోయివచ్చెద, మీరిక్కడ జాగరూకులై యుండుడు. సుగ్రీవా! ఇఁక నేనరుగుదునా?

సుగ్రీ—పోయి కార్యసాఫల్య మొనర్చుకొనిరమ్ము.

మ. కడు మాయావియటంచు విందుమతనిన్ ♦ గార్యంబు సాధించుచుం
డెడి పట్లాతనిమాయలోఁ బడక నీ ♦ డెందంబునన్ భ్రాంతి కె

ప్పుడు దావిత్యేక జాగరూకతను సం ♦ పూర్ణంబుగాఁ గార్యమిం
పడరఁ జేయుచు మాకునెల్లరకు నీ ♦ వానందమున్ గూర్పుమీ!

కార్యంబు సాధించునప్పు డెంతవానికైనను భుజబలంబొక్క దానిచేఁ గార్యంబు సఫలంబు కానేరదు. చతురుపాయంబులు వలయు. సకలరాజనీతి కోవిదుఁడవగు నీకు నెఱిఁగింపఁ బనిలేదు. కావున గడునప్రమత్తుఁడవై కార్యంబు సాధించి రాఘవులం దోడ్తెమ్ము. నిన్ను సకలదేవతలును రక్షింతురుగాక. నీజనకుం డగు వాయుదేవుండు నిన్ను రక్షించుగాక. మేమేగి వానరులు కలఁగకుండ నేర్పాటుఁ గావించెదము. నీవిఁక పోయిరమ్ము.

విభీ—ఆంజనేయా! రావణుని పురంబునకేగు మార్గంబు తెఱంగెఱింగించితినిగదా. అయ్యది నీమనంబుననిడి జాగరూకతతో కార్యసాఫల్యమునర్పుకొనిరమ్ము, (సుగ్రీవవిభీషణులు నిష్క్రమింతురు)

ఆంజ—(ముందుకువచ్చి) ఆహా! ఇప్పటికి రాత్రిమూడు యామములు గతించుచున్నవి. ఇచ్చటికామాయదారి రక్కసుఁడు వచ్చి యొక్క ముహూర్తము కావచ్చినది. వాఁడేదైన పాపచింతనకుఁ జొరఁడుగదా! (ఆలోచించి) భగవంతుండగు రామచంద్రునేమి చేయఁగలఁడు. అయిన నేను బోవుచుంటిని గదా! (యోచించి) ఇంతటికార్యంబు నావలనఁ గాఁగలదా? ఆఁ! ఏమీ! శ్రీరామచంద్రుని యనుగ్రహంబున్నచో నాకిది యొకలెక్కా!

కవిరాజ విరాజితము.

పరమదయాకర - పాపభయంకర -పద్మజసేవిత - పాదయుగా।
సురమునిపూజిత - సూరిజనావన - శోషితదానవ-దోషహరా।
పురహరరక్షక - భూరికృపాకర-మోక్షవిధాయక-భూమిధరా।
సరగునఁ బ్రోవుము - సారెకు నిన్నిదె - సన్నుతిఁ జేసెద -చక్రధరా॥

ఇఁక నేనాలసింపఁజనదు. పోయెద (అనినిష్క్రమించును)

తృతీయాంకము సంపూర్ణము.

A B M High Sch... Ongo...

శ్రీ

శ్రీకాకుళరమణసహాయం.

శ్రీ ఆంజనేయస్వామినేనమః.

మారుతి విజయము.

చతుర్థాంకము

ప్రథమరంగము.

రంగము—సరోవరము.

[ఆంజనేయుఁడు ప్రవేశించును.]

ఆంజ—(ప్రవేశించి) ఆహా! ఏమీ? యీతటాకరామణీయకము.

మ॥ కరమొప్పారెడి నీసరోవరము చ ♦ క్రాంగాది నానాద్విజ
స్ఫురణన్ బొల్చుచు చంద్రకాంతపు శిలా ♦ సోపానముల్ గల్గి భా
స్వర వజ్రోపలసైకతంబులడరన్ ♦ సౌవర్ణపంకేజ వి
స్ఫురమై కన్నులకింపుగాల్పడినహా! ♦ చోద్యంబుగాముందటన్.

ఇత్యాదియేకాంబోలు! విభీషణునిచే నిర్దేశింపఁబడిన కొలను. దీనియందా సువర్ణపద్మంబు నెమకవలయును. (పరికించిచూచి) అల్లదే కన్నులకింపగుచు సువర్ణకోణంబులుగల్గి చుక్కలయందుఁ జంద్రునిగతి గన్పట్టెడిని.

ఉ॥ చుక్కలయందు జంద్రుగతి ♦ శోభిలుచున్నది పుష్పరాజిలో।
నక్కజమైనకాంతినల ♦ రారెడి దీనసరోవరంబు నెం।

పెక్కు నశోభ జెందెడిని ♦ నేనిఁక వేగమే సూక్ష్మరూపినై ।
యిక్కమలంబుఁ జొచ్చితిన ♦ యేని సురారిపురంబు కన్పడున్.

అట్లొనర్చెదఁగాక (నిష్క్రమించును)

ద్వితీయరంగము — పాతాళలోకము.

[ఆంజనేయుని ప్రవేశము]

ఆంజ—(ప్రవేశించి) ఎట్టకేలకు నేనిప్పుడు పాతాళలోకముఁ జేరితిని. ఆహాహా ఏమీ! యీరసాతలప్రభావము.

సీ॥ హాటకేశ్వర జటా ♦ జూటాగ్రసంస్థిత
శుభ్రాంశుకిరణ సం ♦ శోభితంబు
బలిసద్మరక్షక ♦ పద్మాక్ష ఘనవక్ష
కౌస్తుభదీప్తి ప్ర ♦ కాశితంబు
ప్రక్షాళనోద్వేల ♦ పాపక్షయాంచిత
భోగవతీ జల ♦ పూరితంబు
మూర్ఖసగరసుతో ♦ న్మూలనోన్మీల న
ప్రౌఢకపిలతపో ♦ రక్షితంబు

తే॥ గీ॥ సంకటహరంబు రోగభ ♦ యంకరంబు
పాపరహితంబు పుణ్యప్ర ♦ దీపితంబు
అర్థసహితంబు ధర్మసం ♦ వర్ధనంబు
గాంచఁగలిగె పాతాళలో ♦ కంబు నేఁడు !

ఈలోకవాసులకు రోగభయంబుండదు. (పైకిచూచి) అప్పుడే సూర్యోదయమైనట్టున్నదే? అయ్యో! పొరఁబడితిని. ఈ సూర్యబింబదర్శన మెక్కడిది? ఈలోకంబున రాత్రింబవళ్లను భేదమెక్కడిది! సంతతంబీ లోకవాసులగు నురగపుంగవుల శిరోరత్నంబుల దీప్తియే పట్టపవలుగా నొనర్చుచుండు (ప్రక్క—

కుఁ జూచి) అల్లదే భోగవతీనది. భగవతియగు భాగీరథి లోకంబున, భోగవతీ నామంబునఁ బ్రవహించుచు నీలోకవాసుల పాపంబులనుండి యుద్ధరించుచున్నది.

మ॥ హరిపాదంబున జన్మమంది హరజూ ♦ టాగ్రస్థలిన్ నిల్చి దాఁ
గరుణన్ లోకములెల్లఁ బ్రోవఁగను నా ♦ కంబందు మందాకినీ
వరనామంబున బూజఁగొంచు ధరణిన్ ♦ భాగీరథీనామయై
బరఁగెన్ భాసిలుచుండు భోగవతి నా ♦ పాతాళలోకంబునన్.

అల్లదే! ఈయెడమవైపునఁ గాన్పించునదే విభీషణవచనానుసారంబుగా దానవుని పురంబుగావచ్చు. ఇఁక నేనచ్చటికేగి కర్తవ్యమాలోచించెదఁగాక.

తృతీయరంగము.

రంగము—మైరావణుని కొలువుకూటము.

[మైరావణుఁడు, సుచర్ముఁడు, వ్యాఘ్రదత్తుఁడు ప్రవేశింతురు.

మైరా—అమాత్యశేఖరులారా!

చ॥ ఉరగులు పాయసంబులను ♦ నూర్జితరీతి నొసంగుచుండిరే?
గరువముపీఁకి పన్నగులు ♦ కామిత వస్తుచయంబులిత్తురే?
యరమరలేక దానవుల ♦ హంకృతిమాని మెలంగుచుండిరే?
కొఱంతలిఁకేమి లేవుగద! ♦ కోవిదులార! యెఱుంగఁదెల్పరే?

సుచ—అప్రతిహతప్రతాపులగు దేవర భుజాసంరక్షితులమగు మాకే కొఱంత లేలగల్గెడిని.

తే॥ గీ॥ ఉరగులతిభక్తిఁ గప్పంబు ♦ లొసఁగినారు
భయమున భజింపుచుండిరి ♦ పన్నగేంద్రు
లసుర లాహ్లాదయుక్తులై ♦ యలరుచుండి
రీకుపాలింపఁ గొఱంత లిఁ ♦ కేలగల్గు!.

మైరా—మంచిది. ఇంతకును రాజ్యకళాధురంధురులగు మీవంటి మంత్రిపుంగవులుండఁబట్టియే సర్వంబును నిర్విఘ్నంబుగ సాఁగుచున్నది.

తే॥ గీ॥ అధిపుఁడెంతటి కార్యజ్ఞుఁ ♦ డైనఁగాని
మహితకార్యగతులుఁ దెల్పు ♦ మంత్రివరుఁడు
లేనియెడవాని రాజ్యంబు ♦ లేశమైన
వృద్ధినొందంగఁ జాలదు ♦ వేయునేల ?

వ్యాఘ్ర—ఇదంతయు దేవరయనుగ్రహము. దేవా ! దేవరయాజ్ఞయెల్లయెడల నిరాతంకముగాఁ గొనసాగుచున్నది; కాని బలియొక్కండు మాత్రము

తే॥ గీ॥ బలియుఁడనటంచు ♦ పద్మాక్షుప్రాపుదనకుఁ
గలదటంచును దలపోసి ♦ గర్వమునను
సరకుసేయఁడు మనలను ♦ హరిభజించి
నలువుఁగావించె రాక్షస ♦ కులమునెల్ల.

మీకునిక్కలి మనకొనర్చు కార్యంబులన్నియు దూష్యంబులని యాక్షేపించుచుండు.

మైరా—అవు నాసంగతి మాకును దెలియును. మున్నొకప్పుడు మనవాఁడే కదా ! యను తలంపున నాతనిఁ జూడఁబోయితిని. కాని యందనకొనసునట్లాతని గృహద్వారంబున విష్ణుఁడుఁగాని జిష్ణుఁడుఁగాని నాకుఁ గనిపింపలేదు. లోనికిఁ బోవ నాతండు నన్నెంతయో మన్నించెను. కాని నే నొనర్చుపనులన్నియు దుష్టకార్యంబులనియు, మునులను హింసింపరాదనియు భగవంతుండగు విష్ణుని భజింపవలయు ననియు, నేవో నోరికి వచ్చినట్లెల్ల వదరఁదొడఁగెను. నేనును నుచితరీతిని నుత్తరం బొసఁగి వచ్చితిని.

సుచ—"తాఁజెడ్డకోతి వనమెల్లఁ జెఱిచినదన్నట్లు" మన కులవిరోధి

యగు నాదొంగను దాను బూజించి రాక్షసకులంబునకెల్ల నప్రతిష్ఠఁ దెచ్చినది చాలక తమనుగూడఁ బ్రోత్సహించెను గాఁబోలు !

వ్యాఘ్ర—అవును ! పూర్వము మనవారిధాటి కోర్వఁజాలక పాతిసంద్రంబునఁ దాఁగిన నీచుని భజింపవలసినదే !

సుచ—తాను భజించినందు కొనర్చిన మేలునే మనకుఁగూడ సమకూర్చును గాఁబోలును. పేదపాఱునిరీతిని దఱిఁజేరి మూఁడడుఁగులనేల నిమ్మని యాచించి పుచ్చుకొని పిమ్మట జగమంతయు నాక్రమించి సర్వస్వము హరించి దేవతల కొసంగిన వంచకునేనా ! భజింపవలసినది !

మైరా—కానిమ్ము. వీనికిఁగూడ మత్ప్రతాపం బించుక చవిఁజూపినఁగాని త్రుళ్ళడఁగ నేరఁడు.

వ్యాఘ్ర—దేవా ! తమరు నిన్నటిదినంబున కొలువుకూటంబున నున్నయట్లుండి యదృశ్యులౌటకుఁ గతంబేమి ? ఇయ్యది తెలిసికొనఁ గోరుచుంటిమి. కాన సాదరభావంబున నయ్యది యెఱిఁగింపఁ బోలునేని యానతీయ వేఁడెద.

సుచ—తమ రదృశ్యులౌటకుఁ గతం బరయఁజాలక మేమందఱము తలకొక విధంబుగఁ దలఁచితిమి.

మైరా—అదియా ! చెప్పమఱచితిని ! వినుఁడు

చ॥ కలఁడుగదా మహీస్థలిని ♦ కైకసినందనుఁ డుగ్రవైరి దో
ర్బల పరిశోభమానముఁడు ♦ రాక్షసవర్యుఁడు రావణుండు దా
జలమునఁబోరు శాత్రవుల ♦ సంగరమందున నోర్వలేక యా
యలజడిమాన్చి బ్రోచుటకు ♦ నై తలఁచెఁ జనుఁడెల్మి పెంపునన్.

సుచ—దేవా ! రావణునకుఁగూడ వెఱపుఁ గలిగించునంతటి వైరి వీరుఁడెవ్వఁడు ?

శా॥ గీర్వాణాధిపుఁడాది కల్గుసురలన్ ♦ గేళీగతిన్ గెల్చె నా
శర్వాణీపతి మెచ్చ రౌప్యగిరి ను ♦ త్సాహంబుతో నెత్తె దో
ర్గర్వంబొప్పఁగ నెల్లలోకముల వీఁ ♦ కన్ గెల్చిసాధించె నా
దుర్వారోద్యమ శక్తిఁగొల్పఁగల శ ♦ త్రుండెవ్వఁడో చూడఁగన్.

మైరా—అవును. నిజమతఁడట్టివాఁడే! కాని యాతఁడొక్కపొరబాటుఁ గావించెను. ఏమన పద్మగర్భునిచే వరంబులు గొనునపుడు నరవానరులచేఁ జావకుండఁగ వరంబుగొనుట మఱచెను. దానికిఁ దార్కాణముగా—

చ॥ చెలియలిముక్కుఁ గోసెనని ♦ చేతమునందుఁ దలంచి రావణుం
డెలమినిఁ దెచ్చె రాముసతి ♦ నిద్ధచరిత్రను దానరాఘవుం
డలుకజనింప వానర స ♦ హాయముఁ గొంచును వార్ధి దాటి దాఁ
జలమునఁ బోరఁగాఁ దొడఁగె ♦ శాత్రవసైన్యము దైన్యమొందఁగన్.

అట్లా రాముండు పోరి

చ॥ అనుదగురీతిఁగూల్చె నపు ♦ డాహవమందున కుంభునిన్ మహో
దరు నల మేఘనాధు నతి ♦ దారుణ విక్రముఁ గుంభకర్ణునిన్
దురమునఁగూలిరింకఁ బటు ♦ దోర్బలశాలురు దైత్యవర్యులీ
సరణిఁ దలంచి రావణుఁడు ♦ సాయముఁ గోరెను నన్నునాజికై॥

ఈరీతిఁదన వారందరునుగూలి తుదకుఁ దాను నా రామునిచే నాహవంబునఁ బరాభవింపఁబడి భీతచేతస్కుండై బాల్యసఖుఁడనగు నన్నుఁదలంచె. నేనును నాతని దైన్యంబూహించి సాయమొనర్ప నెంచి యిట్లంటి—

తే॥ గీ॥ సమయ మొనరింతుఁ జూడు ని ♦ శాచరేంద్ర!
శీఘ్రగతి మీఱ నేటి ని ♦ శీథమందు
భ్రాతృసహితంబుగా రాముఁ ♦ బట్టి తెచ్చి
కరుణఁ దిగనాడి బలియిత్తు ♦ గాళికకును.

వ్యాఘ్ర—ఓహో! దానవభోజ్యంబులగు నరవానరాధము లెంతవారలైరి? దానవవీరుల వధించునంతటి పరాక్రమ మెచ్చటినుండి వచ్చెనో? ఔరా! కాలవైపరీత్యము!

మైరా—కాలవైపరీత్యముకాక మఱేమున్నది. కడచినరాత్రి నేనన్నవిధంబున నా రామలక్ష్మణుల మాయామోహితులఁ గావించి తెచ్చి మన కాళికాలయంబున నుంచితి. బలినొసంగుటకు సర్వము సిద్ధమొనర్చుటకై మన చార్వాకుని నియమించితి. నేనటకుఁ బోవలయు. నేటికిఁ గొలువుఁ జాలింతమా?

వ్యాఘ్ర, సుచ—(ఇద్దఱాశ్చర్యముతో) శబాష్! దానవకులసార్వభౌమా! శబాష్! ప్రతిజ్ఞానిర్వాహణమన్న నట్లుండవలయు. నీవుతలంచిన పనికెట్టివిఘ్నంబు లేలకల్గును?

మైరా—నేటికిఁ గొలువుఁ జాలింతమా! (తనలో) అంతఃపురంబునకరిగి దేవితోఁ గొంతవడి ముచ్చటించి పదఁపడి బలివిధానం బాచరించెదఁగాక (ఆలోచించి) ఓహో! ప్రమాదమె! దేవిపాటికి దేవాలయంబున కరిగియుండు. అచ్చటి విశేషంబును జూచిన నామె ఖేదంబునొందు. కానఁ బ్రస్తుతమందు బలివిధానంబు విరమించి దేవి దేవతాదర్శనమొనర్చి యరిగిన వెనుక నే నిర్వర్తించెదఁగాక. మదీయ మాయామోహితులగు నా నరాధము లెచ్చటికిఁబోగలరు? (ప్రకాశముగా) వ్యాఘ్రదత్తా!

వ్యాఘ్ర—దేవా! ఏమి సెలవు.

మైరా—నీవాలయంబునకరిగి మనచార్వాకునితో దేవిగారాలయంబునకు వచ్చువేళయయినది గనుక బలివిధానంబు ప్రస్తుతంబు నిలుపవలసినదనియు సందులకై సేకరించిన వస్తుచయంబుల నక్కడ నుంచవలదనియు నాయాజ్ఞయైనదని చెప్పుము.

వ్యాఘ్ర—చిత్తము. (అని నిష్క్రమించును)

మైరా—సుచరిత్రికా! నేనిదే యుద్యానవనంబునకుఁ జని దేవితోఁ గొంతవడి ముచ్చటించి అచ్చటినుండి దేవాలయంబునకు వచ్చెద నీవరుగుము. నే నిదే చనెద.

(అని యిద్దరు నిష్క్రమింతురు)

చతుర్థరంగము—యుద్యానవనము.

(మదనమాలిని ప్రవేశించును.)

మద—(నిట్టూర్పు విడిచి) ఛీ! దుర్మార్గుఁడగు మగని కట్టుకొని కాపురము చేయుట బహుకష్టము. క్రూరుఁడగు నాజనకుండు నన్నీ దానవుని కంటఁగట్టె. జన్మంబున గంధర్వాంగననగు నాకీతని చేష్టితంబులు సరిపడవు.

సీ. ఒకనాఁడు పన్నగ ♦ ప్రకరంబు బాధించు
నురగుల నొకనాఁడు ♦ దెఱలఁజేయు
నొకనాఁడు మానుల ♦ వికలాంగులను జేయు
యక్షుల నొకనాఁడు ♦ శిక్షఁ జేయు
నొకనాఁడు భుజఁగుల ♦ సకలంబు హరియించుఁ
జెఱఁబట్టు నొకనాఁడు ♦ స్త్రీలనెల్ల
నొకనాఁడు దివిజుల ♦ నోడించి బంధించు
మనుజుల నొకనాఁడు ♦ మడియఁ జేయు

తే॥ గీ॥ సకట! యీరీతి దైత్యుఁడ ♦ హర్నిశంబు
సాధుజనులకుఁ దలుగని ♦ బాధఁ జేయుఁ
జెప్పిజూతమటన్నను ♦ జెవినిఁ జొఱఁడు
పుడమి రోసిక్కి సత్యంబు ♦ పడనిభంగి.

అయినను పతి సతి కేడుగడయని యెంత సమర్థించుకొందమన్నను సాఁధుదాననగుటచే, నేయాఁడుదాని యసురుతగులునో! యేమునీంద్రుఁడు శపించునో! యని నామనంబు తల్ల

డిల్లుచుండును. (కుడిభుజము, కుడికన్నదరుటను సూచించి) ఓహో! ఏమిది? నాకు నేటియుదయంబునుండియు సవ్యభుజనేత్రంబు లదరుచున్నవి. ఇయ్యది యశుభసూచకంబులు గదా? అదియునుగాక, నామనసు నేఁడేమియోగాని జెయ్యివెట్టి కలఁచినట్లున్నది. ఏదియేని కీడు మూఁడదుకద! పుష్పములు దెచ్చుటకై యరిగిన నాచెలు లింతదనుక రాకుండుటకు గతం బేమియో? దేవపూజకు వేళ మించుచున్నదే? ఆహా! యేమి యీచల్లగాలి!

చ॥ కరము మనోహరంబయిన ♦ కాయజుకేళిని డస్సినట్టియా
యురగవధూజనంబులకు ♦ నూర్జితరీతి సపర్యఁ జేసి దె
ప్పరమగు ప్రాణభీతివిడి ♦ వారి తనుస్థిత గంధమూని దా
గరువముతోఁ జెలంగెడిని ♦ గంధవహుండదె సార్థనాముఁడై.

ఈచల్లగాలికతంబున నొడలు పరవశత్వంబునొంది నిదురవచ్చుచున్నది. పుష్పంబులు దేనరిగిన నాచెలులు వచ్చువరకు నీచంద్రకాంతశిలావేదికపై నించుక విశ్రమించెద. (అని నిద్రపోవును.)

[కుందలతిక ప్రవేశించును.]

కుంద—సువర్ణకంజంబులు గొనివచ్చుటకై పంపఁబడినమనోరమయింతదనుక రాకుండుటకుఁ గతంబేమి చెపుమా? దానికేదైన మార్గమధ్యంబున నిక్కట్టు సంభవించియుండదుగదా? (ముందుకుఁజూచి) ఏమిది! దేవి! యీ యసమయంబున నిద్రించుచున్నది. (పరికించి చూచి) గాఢనిద్రావశురాలైనట్లు గాన్పించుచున్నదే. (సమీపించి) ఏలొకో! యీదేవి ముఖపద్మంబు వాడియున్నది. కారణంబేమొ? కారణంబున కేమున్నది. పాపము తనప్రియుండొనర్చు కొఱగాములు నిరంతరంబుఁ దలంచికొని పరితపించుచుండును. కాని యెప్పటికిని యిట్టి

మనస్సు కలయని దాంపత్యంబువలన సుఖంబుండనేరదు. జన్మమున గంధర్వాంగనయగు నీదేవికి రాక్షసకులజుండగు దన ప్రియుండొనరించు దుష్కృత్యంబులెట్లు సరిపడు? అల్లదె! చెలియగు మనోరమవచ్చుచున్నది. (పూలబుట్టతో మనోరమ ప్రవేశించుచున్నది.)

కుంద—మనోరమా! యింతతడవేలఁ జేసితివి? నీకొఱకై చాలసేపచ్చట వేచియుండి యెంతకును నీవురాకున్న విసిగివచ్చితిని.

మనో—మంచిపనిచేసితివి. నీకొఱకై నేనచ్చట వెదకి విసిగి యచ్చట నుండవని తలఁచివచ్చితిని.

కుంద—ఇంతకు బుష్పములేమైనఁ గోసితివా?

మనో—పుష్పములకొఱకు నేజనలేదు. మార్గమధ్యంబున నొకవిశేషంబునువిని దాని నీకెఱిఁగింపవచ్చితిని.

కుంద—సరే! బాగుగనే యున్నది. దేవికి పూజాసమయమైనది. పుష్పములఁ గొనిరాకున్న దేవి కోపగించుననియైన భయంబుఁ గూడ లేక వట్టిచేతులతోఁ దిరిగివచ్చితివా? నీకు మొదట నుండియు నిట్టి మాంద్యమేకదా?

మనో—నేనంత వెఱ్ఱిదాననా? ఏదియేని గొప్పవిశేషము లేకుండిన నేనుమాత్రము దేవియాజ్ఞ మీఱుదునా?

కుంద—ఏమిటంత విశేషము? చెప్పుము.

మనో—(కుందలతిక చెవిలోఁ జెప్పును.)

కుంద—అయ్యో! నిజమేనా? అట్లెన్నటికినిఁ జరుగనేరదు. వారీదానవాధముని చేతులలోఁ జావరు. రావణవధార్థము జన్మించిన భగవంతుండగు రామచంద్రుం డాకార్యము ముగింపకమున్నీదనుజునిచే మరణ మొందునా? ఇది నీకెవ్వరు చెప్పిరి?

మనో—దారిలో మన మందకర్ణుఁ డెదురుపడి చెప్పెను.

కుంద—సరి! సరి! మన మందకర్ణుని మాటలా? అయితే నమ్మదగినవే. అందుకనే యింత యాలస్యమైనది. మందకర్ణుని శుష్కప్రియములకేనా నీవింత యాతురతతోఁ జెప్పవచ్చితివి?

మనో—కాదమ్మా! నేఁజెప్పిన మాటలయం దబద్ధము లేదమ్మా! నేను స్వయముగాఁ జూచివచ్చినాను.

కుంద—నీవు స్వయముగాఁ జూచినావా?

మనో—నేను స్వయముగాఁ జూచి వచ్చినాను. బలికై ప్రయత్నమొనర్పఁబడుచున్నది.

కుంద—నీవెన్ని చెప్పినను వారుమాత్రము వీనిచేఁ జావరు. ఏదేని యంతరాయము కలిగితీరును. దానవునకే దప్పక కీడు వాటిల్లు. ఇది నిశ్చయము.

మనో—అగుఁగాని యీసంగతి దేవి కెఱింగించిన,

కుంద—వద్దు. వద్దు. ప్రాణేశ్వరుని యెడఁబాటున కీవఱకే ఖిన్నయగు దేవికీసంగతి దెలిసిన మఱింత సంతాపకారణం బగు.

మనో—మనము చెప్పకున్న దేవికి తెలియకుండునా? ఆమెకీదానవుని చెయ్దంబులు పరిపాటియైనవి. చెప్పెదను.

కుంద—సరే! నీయిష్టము. (మదనమాలినివైపునకుఁ దిరిగి) దేవి నేఁడీసమయంబున నింత గాఢనిద్రాపరవశురాలవగుటకుఁ గారణంబేమొ? దేవిపూజకు వేళ మించుచున్నదే!

మద—(నిద్రలో) అయ్యో! అయ్యో! (అని కలువరించును.)

కుంద—మనోరమా! దేవి కలువరించుచున్నదే!

మద—(నిద్రలో) అయ్యో! కుందలతికా! నేనిఁక జీవింపనే! నేనును నాప్రాణేశ్వరు ననుసరింతునే!

కుంద—ఇదేమి! దేవినోట నెన్నడును నెడలని యశ్లీలంబులు వచ్చు

చున్నవి. ఏదేని చెడుకలఁ గనియుండును. మేల్కొలిపెద. (అని మదనమాలిని సమీపించి) అమ్మా! అమ్మా!

(మదనమాలిని తుళ్ళిపడి లేచును.)

కుంద—అమ్మా! కలువరించుచుంటిరేమి?

మద—(లేచి నలుదిక్కులను జూచి) ఏమే! నేను కలువరించుచుంటినా? అయ్యో! నాశరీరము వణఁకుచున్నదే! అమ్మయ్యో! ఎంత భయంకరమే! ఎంత ఘోరమే! నిక్కముగా జరిగినట్టున్నదే!

మనో—ఏమమ్మా! ఏమి జరిగినది? ఏల మీరింత భయపడెదరు?

కుంద—అమ్మా! భయమువిడచి యేమి జరిగినదో సెలవిండు.

మద—అమ్మయ్యో! ఆసంగతిఁ దలఁచిన నాశరీరము కంపమొత్తుచున్నదే!

కుంద—అమ్మా! కలలో జరిగినసంగతు లెన్నటికిని నిజముగునా? భీతి విడిచి యేమి జరిగినదో సెలవిండు.

మద—చెప్పెదను వినుండు.

మ॥ కలలోనన్ సఖులార! నావిభుని దాఁ ♦ గారుణ్యహీనాత్ముఁడై
చలమొప్పంగ వనేచరుండొకఁడు కే ♦ శాకర్షణన్ ద్రోచి తా
నిలపై నీడ్చెదయంచు దోఁపనిక మీ ♦ కేమంచు వాక్రుచ్చెదన్
దలఁగెన్ బ్రాణములన్ విభుండపుడు నే ♦ దైన్యంబుతోఁ జూడఁగన్.

ఈ స్వప్నముఁ గాంచినది మొదలు నామనంబుఁ జేయి వెట్టి కలఁచినట్టున్నది. ఇందు కేమనెదరు? ఇది యశుభసూచకము కాదా?

కుంద—అమ్మా! ఏలమీకీవెఱ్ఱి! సంగరంబున జావులేకుండ విరించిచే వరంబులందిన నీవిభుని కేమిభయమమ్మా? ఈ యరిష్టమున కేదో కొంచెము శాంతిఁ జరిపిన జాలును, ఇంతదూరమేల?

నీయిష్టదైవమగు శాంకరి నిన్నుఁ గాపాడుచుండ నీకెట్టి కొఱఁత లేల కలుగునమ్మా!

మద—అయ్యో! ఈ పాడునిద్రచే దేవిపూజకు వేళయతిక్రమించెను గదా! ఓసీ! కుందలతికా! పూజకు సర్వము సిద్ధముఁ జేసితివటే?

కుంద—అమ్మా! అంతయు నిదివఱకే సిద్ధముఁ గావింపఁబడినది.

మద—ఓసీ! మనోరమా! నీవేగి పూజాద్రవ్యంబుల సిద్ధపఱచి దేవి నలంకరింపుమని మనచార్యకునితో నాయాజ్ఞయైనదని చెప్పుము.

మనో—చిత్తము (అని నిష్క్రమించును)

మద—కుందలతికా! ఈస్వప్నంబు గాంచినది మొదలు నామనంబు కలఁత నొందుచున్నదే? ప్రాణేశున కేయపాయము వాటిల్లదు గదా! అన్నిటికిని మనకేడుగడయైన శాంకరీదేవియే గలదు.

(చేతులుజోడించి కన్నులుమూసికొని దేవినుద్దేశించి)

శా॥ ఓకాత్యాయిని సర్వలోకజననీ! ♦ యుష్మత్పదాంభోజచిం
తైకన్యస్త మనంబునన్ సతమునిన్ ♦ ధ్యానించుచుందున్ గదే!
నీకారుణ్యముఁ జూపి నేఁడు నిదురన్ ♦ నేఁగన్న స్వప్నంబుచే
నాకేయెగ్గులుఁ జెందకుండఁగను వి ♦ న్నాణంబులోఁ బ్రోవుమీ.

హే జగజ్జననీ! లోకమాతా! పిన్నటనుండియు నిన్నే ధ్యానించుచుండు నన్నుఁ గాచుభారము నీదే. నేఁడు నేఁగాంచిన దుస్వప్నంబువలన నాకును నాప్రాణేశునకును నేమియుఁ గీడు కలుగకుండ రక్షించుభారము నీయందే కలదు.

మనో—(తొందరగా ప్రవేశించి) అమ్మా! అమ్మా!

మద—(కన్నులు తెఱచి) ఏమే? ఏమి సంభవించినది?

మనో—(సిగ్గుపడి) ఏమీ లేదు.

మద—ఏమీ లేదనెదవేల? ఏదియో చెప్పఁదొడగితివి గదా? యూరకుండెద వేల?

మనో—ఏమీ లేదమ్మా? ఊరకయే యుంటిని.

మద—(కోపముతో) ఛీ! అబద్ధమాడెదవేల? చెప్పుము. లేకున్న నిన్నేమి చేసెదనో చూడు.

మనో—అమ్మా! చెప్పెద వినుము. నీప్రాణేశుఁడు రామలక్ష్మణులను నిద్దరు నరులను బట్టితెచ్చి మనకాళీ కాలయంబున దేవికి బలి యిచ్చుటకై యుంచెను. కాన నీదినంబున తమ రాలయంబున కరుగ వీలుండదని విన్నవింపవచ్చితిని.

మద—(విచారముతో) అయ్యో! ఆదురదృష్టవంతు లెవరో?

కుంద—అమ్మా! యెఱుఁగవా! వెనుక మీతండ్రిగారి గృహంబున మనముండఁగ నారదమహర్షి యచ్చటికే తేర మీతండ్రిగా రాయనతో రావణుని బాధ లెప్పటికంత మొందునని ప్రశ్నింప నాయన భగవంతుండగు నారాయణుఁడు భూలోకంబున సూర్యవంశంబున దశరథరాజ పుత్త్రుండై జన్మించెననియు, నాతనిచే రావణుండు పుత్రమిత్రాదులతో నశించుననియుఁ జెప్పలేదా? ఆ దశరథరాజ నందనులే వీరు.

మద—అవును. వారినేనా? వీరిని నానాథుఁ డెట్టుకొని తెచ్చెనో?

మనో—మాయచే మోహితులఁ గావించెనఁట.

మద—వీరు తమచే నిగ్రహింపఁబడుదురనియే తెచ్చెనా! అయ్యో! నాస్వప్నఫల మూరక పోవలేదు. కొఱవిచేఁ దలగోకికొనినట్లే! బలవద్విరోధ మేటికి దెచ్చిపెట్టుకొనెనో? మొదటినుండియు నది యేమిమాయయోగాని మన్నాథుఁడిట్టి దురంతములనే చేయుచుండును. దీనివలన మనలంకకేదియో కీడుమూఁడనున్నది. ఈ రాముని భార్యను దెచ్చియేకదా రావణుఁడు తనలంకకంత ముప్పుఁ దెచ్చుకొనెను.

కుంద—అమ్మా! ఇవి మందకర్ణుని మాటలు. వీనియందెంత యుదారమున్నదో!

మద—ఏమే! మనోరమా! ఇవి మన మందకర్ణుని మాటలా?

కుంద—(అట్లు చెప్పుటకు సైగచేయును)

మనో—అటులైన విశ్వసనీయములు కావు. ఆలయంబునకేగిన నన్నియు దెలియును.

మనో—(పరికించి చూచి) అల్లదే! మన మహారాజుగారు వచ్చుచున్నారు,

మద—(సంభ్రమముతో) మహారాజుగారే! సరే! కుందలతికా! ఆ యాసన మమర్పుము.

(మైరావణుని ప్రవేశము)

మైరా—(తనలో) దేవి నేఁడింతదనుక యుద్యానంబుననుంటకుఁ గతంబేమి? అనుదినంబీవేళ కాలయంబున కరుగుచుండెడిదిగదా? (ఆలోచించి) నా యుద్యమం బీమెకెవ్వరైన జెప్పియుండరుగదా! ఈమె యీవేళకుఁ గాళికాలయంబున కరుగుననిగదా! బలివిధానంబిప్పటికి విరమింపవలసె.

(పరికించి చూచి) ఔరా! ఏమి యీసుందరి లావణ్యము,

సీ॥ జిలుగు పయ్యెదలోన ♦ నిలువక తమిమీఱఁ
దొంగిచూచెడు చన్ను ♦ దోయితోడ!
మోవిమాటునడాఁగి ♦ మోమున మొలకెత్తి
మవ్వంబుఁగను లేఁత ♦ నవ్వుతోడఁ!
గోలుకల నునుగెంపు ♦ తళుకులీనుచుఁ దలఁ
జొట్టివచ్చెడు మేలి ♦ చూపుతోడఁ!
నరవిందమనిమూఁగు ♦ నళులన మోమున
మురువునఁ జెలఁగు ముం ♦ గురులతోడ
తే॥ గీ॥ కలదు లేదను గతిఁదోఁచు ♦ కౌనుతోడ!
బసిడికాంతి మీఱెడుమేని ♦ మిసిమితోడ!

విలువలేనట్టి జిలుగు దు ♦ వ్వలువతోడ!
నింతి గనుపట్టు మరుని చా ♦ దంతియనఁగ!

ఈ సుందరి యిప్పుడే స్నానమొనరించెను గాఁబోలు!

తే॥ గీ॥ స్నానమొనరించెఁ గాబోలు ♦ సకియమిన్న
వెడదవే నలిఁజాఱిచి ♦ వింతఁగొల్పు
జారుముడివైచె నదిగో యీ ♦ సరణిఁజూడ
పూజకాయత్తమైనట్టి ♦ పొలుపుతోఁచు.

కాని యీసుందరి నేఁడేలొకో విచారాక్రాంతచేతస్కయైనట్టు కాన్పించెడిని.

తే॥ వాడుఁబారినగతిఁ దోఁచు ♦ వనితమొగము
వేడి నిట్టూర్పుగాడ్పులు ♦ వెడలఁదొడఁగె
వింతరీతినిగన్పట్టె ♦ చింతఁగదుర
గారణంబది యేమొకో ♦ కానరాదు.

మద——(ఎదురుగావచ్చినమస్కరించి) నాథా! ఈయాసనమధిష్ఠింపుఁడు.

మైరా——(ప్రకాశముగ) సుందరీ! నీవదనారవిందం బేలొకో! విన్నఁ బోయినది. కారణంబు సత్వరంబ దెల్పుము

మ॥ సురవిద్యాధర నాగకామినులలోఁ ♦ జూడంగ నీయాన దా
శిరమందుల్ ధరియించి చేయనిసతిన్ ♦ శీఘ్రంబుగాఁ దెల్పు నే
కరుణాలేశములేక యాసతిని వే ♦ ఖండించి శీర్షంబు నీ
చరణద్వంద్వము చెంతఁజేర్తు తక్షణీ ♦ సానందవై చూడుమీ.

మద——[తనలో] అందుకు సందియమేమి? త్రిజనంబుల వధియించుటయం దప్రతిహతప్రతాపులమే గదా!

మైరా——దేవీ! నీడెందంబునన్ గల కుందునకు కారణం బెఱిఁగింపవు గదా?

తే॥ గీ॥ ఏటికీరీతి వెతనొంద ♦ నింతిమిన్న
మూఁడులోకంబులందున ♦ ముదిత నీకు

వలయుదానిని వేఁడుము ♦ వారకిపుడ
గొంచువచ్చెద నీదగు ♦ కోర్కెదీర్ప.

ఈమూఁడు లోకంబులయందే గాదీపదునాల్గు లోకంబులయందైనను నీవెద్ది గోరిన దానినిఁ గాదనక సంఘటింప నీదాసుండిదె సంసిద్ధుఁడై యుండ నీవిట్లు కించనొందనేల! వైళంబ దెల్పుము.

మద——(శిరము వంచి యూరకుండును.)

మైరా——(తనలో) ఏమిది నేనెన్నివిధంబుల బ్రతిమాలినను దన సంతాపకారణం బెఱిఁగింపకున్నది., ఈకుందలతిక నడిగిచూచెద. (ప్రకాశముగా) కుందలతికా! మీచెలి విచారహేతు వెయ్యదియో నీవైన నెఱిఁగింపఁగలవా?

కుంద——చిత్తము. మహారాజా! మఱేమియును లేదు. ఇంతకుఁ బూర్వమే దేవి యొకదుస్స్వప్నముఁ గాంచినది. దానిఫలితంబు తమకుఁ గీడును సూచించుచున్నదఁట. అదియే దేవికి విచారకారణము.

మైరా——(నవ్వుచు) ఇదియా! సరే! బాగున్నది. దేవీ! నీకే వెఱ్ఱిమానదుగదా? (వీఁపుపైఁ జెయ్యివైచి) కలలందేటి నమ్మకము? మనమనంబుల ననుసరించియే కలలు వచ్చుచుండును. స్వప్న శుభాశుభంబుల నిజమని నమ్మినవారలు దప్పిఁగొనినవారెండమావుల నీరని భ్రమించి తిరుగు వెఱ్ఱివారిరీతి పరిహాసాస్పదులగుదురు. కాన నీమనంబునఁగల విచారంబుఁ దక్కుము.

మ॥ బలిమిన్ సర్వదిగీశులన్ గెలిచి ద ♦ ర్పంబొప్పఁ గప్పంబు లిం
పలరన్ గొంచుఁ జరించువాఁడ నిఁక నీ ♦ వార్తిన్ విచారింపఁగా
వలెనే? స్వప్నశుభాశుభంబులను మ ♦ హ్యాహాశిమాయించెడిన్
వలవంతన్ దపియించుటింక విడుమీ ♦ భావంబునన్ సుందరీ.

అదియునుగాక సర్వలోక భయంకరంబగు తపంబొనర్చి విరించిని మెప్పించి సంగరంబున శస్త్రాస్త్రంబులఁ జావులేకుండ వరంబులు వడసిన నన్నీ స్వప్నదోషంబు లేమిసేయు ?

మద—నాథా ! దీనికేమిగాని నాకు మీయెడగల చనువుబలిమిని నొక్కటడిగెద. సాదరభావంబునఁ జెప్పవేఁడెద.

మైరా—దేవీ ! నీసేవకు నింత బ్రతిమాలవలెనా !

మద—మీరీదినంబున గాళికకు బలియిచ్చుటకునై యిద్దఱు మనుజులను దెచ్చితిరఁట నిజమేనా ?

మైరా—(తనలో) ఓహో ! ప్రమాదమే. ఈసంగతీమె కెట్లు తెలిసినదో ? (ప్రకాశముగా). అగుఁగాక. అయిననేమి ?

మద—అక్కటా ! ఇది యెట్టిపని. అయ్యో ! ముజ్జగంబుల గెలిచి, జగంబులయం దెందును బ్రతివీరుఁగానక చరించు మీరాతివీరు లైన మీరీరీతి వైరులమాయామోహితులఁ గావించి కూల్చుటేటి ధర్మము. శూరులగువారు యుద్ధములయందు శత్రువుల నెదుర్కొని కూల్తురేగాని మీవలె నీరీతి నిద్రఁజొక్కినవారిని వధియింతురా ? అదియునుంగాక.

చ. అరయఁగఁ బ్రాణిసంతతుల ♦ కన్నిటికిన్ మనువాంఛ యొక్కటే !
వెరవుననైన బ్రాణముల ♦ పీడకయుండుట కెంచుసేకదా !
ఒరులను హింసచేయుటది ♦ యొప్పునె ? బాధసమంబకాదె ! ము
ష్కరమగుకార్యమేటికిఁక ♦ జాలును మానుము రాక్షసేశ్వరా!!

మఱియు—

ఉ॥ అక్కట ! వన్నెవాసిగల ♦ యట్టికులంబున జన్మమందితి
వెక్కుడు బాహుశక్తి జగ ♦ మెల్లడఁ బేరువహించి కీర్తిఁ బెం
పెక్క రసాతలంబిటుల ♦ నేలెడి ధర్మవిదుండవిట్టి నీ
వక్కజమైన కానిపని ♦ కారయఁబూనుట పాడియౌనొకో !

ఇదియునుగాక నేనొక్కదుస్స్వప్నంబుఁగంటి దానిఫలమంతశుభావహమ్ముగ లేదు. స్వప్నంబు లొకానొకప్పుడు భావిఫలసూచకంబులని పెద్దలు చెప్పుచుందురు. స్వప్నంబున మనకశుభంబు గలిగినంతమాత్రమున నీదాసనగు నేనింత వందురుచుండ నిక్కంబైన భర్తృమరణవార్త విన్నవారెంత దురపిల్లుదురో ! దానినైన మీమనంబున నూహించి యీదురుద్యమంబు మానుఁడు. ఇదియిట్లుండ మున్నొకప్పుడు మజ్జనకుని గృహంబున నేనుండ నారదమహర్షి యచ్చటికరుదెంచి ప్రసంగవశంబున మజ్జనకునితో భగవంతుఁడగు నాదినారాయణుఁడు భూమియందు మనుజుండై సూర్యవంశంబున దశరథరాజనందనుండై రాముండనుపేర జన్మించెననియు రావణాద్యఖిల రాక్షసుల సంహరించుననియు వినియుంటి. ఆరాముఁడే యీతఁడు. మీరనుకొనినట్లంత సులభంబుగ మీచేఁజావఁడు. తప్పక యేదియేని యంతరాయము తటస్థించు; దాన మనలంకకు ముప్పువాటిల్లు. ఇదియును గాకిదివఱకు వారికిని మనకును నెట్టివైరంబును లేదు. ఉడిచికూర్చుండి యేల యిట్టి యకారణవైరముఁ దెచ్చిపెట్టుకొనవలె ? కావుననావిన్నపమాలించి యిప్పటికీయుద్యమంబు మాని వారిని యథాస్థానంబును జేర్పుఁడు.

మైరా—ఓసీ ! బేలా ! ఏలయీరీతి నాకు పిఱికిమందుఁ బోసెదవు. నీవొనర్చిన హితోపదేశమంతకును నేను బ్రత్యుత్తరంబొసంగెద వినుము. శూరులకుఁగూడ శత్రుని మాయోపాయంబున వధింపవలసివచ్చు. ఇందుకు మీదేవతలె తార్కాణము. అందును మీరెల్లప్పుడు భగవంతుఁడని పూజించు నావిష్ణుఁడే యెట్లనిన.

సీ॥ సూకరరూపంబు ♦ జేకొని మాహిర
ణ్యాక్షుని ద్రుంపఁడే ♦ న్యాయమనక

మూఁడడుగులభూమి ♦ వేఁడుచు బలిఁజేరి
రాజ్యంబుఁగొనఁడె ధ ♦ ర్మంబువిడి
బృందపాతివ్రత్య ♦ పూజ్యతఁ జెఱచి జ
లంధరుఁ జంపఁడే ♦ లజ్జలేక
మునిసతియనినైన ♦ మనమునఁ దలఁపక
భృగుపత్నిఁ దునుమఁడే ♦ భీతివిడిచి
తే॥ గీ॥ అతని మీవారలెల్లరు ♦ సతతముభక్తి
దైవమంచని మనములఁ ♦ దలఁపరో కో!
యసురు లన్యాయవర్తను ♦ లనుచుకాని,
కానిపనులన్ని జేసెడి ♦ ఘనులె సురలు.

ఇఁక ఘోరుఁడగువానికిఁ గరుణ యెట్లు చొప్పడు! రణమున శత్రుమారణ మొనర్చునప్పుడు కరుణ యనునదికల్గిన విజయ మెట్లు చేకూరు! అబలవగుటచే నింటఁ గూర్చుండుదానవు గాన నీకెఱుకపడదు. కాని రణంబున మరణాపన్నులగువారి బాధలఁ జూచునెడ జాలివొడమిన ముందున కొక్కయడుగైన నిడ శక్యమే? ఇఁక నన్నిమనుజుఁడు భగవంతుండని నీవు బెదరించిన పల్కులెన్న నీతఁడు భగవంతుండేనైన నేనొనర్చు మాయకు వశుండగు నెట్లు? అదియునుగాదు. పోనిమ్ము. ఒకవేళ నీతండు నీవనినట్లు భగవంతుఁడే యగుఁగాక.

క. దేవుఁడెయగుఁగా కాతఁడు
జావక మఱి యేలతప్పుఁ ♦ జయ్యన నాచేఁ
గావఁగ శక్యముకాదిఁక
భావజవైరికినినైన ♦ బద్మదళాక్షీ!

ఈనరుండు నిరపరాధుం డని యంటివా? అదియును గాదు, వీఁడు పరమనీచుఁడు. ఏమన,

సీ. స్త్రీయని దలఁపక ♦ చేరి శూర్పణఖను
ముక్కుఁగోసినయట్టి ♦ మూర్ఖుఁడితఁడు

చెట్టుమాటున డాఁగి ♦ నెట్టన వాలిని
నేలఁ గూల్చినయట్టి ♦ నీచుఁడితఁడు
వాలి సతీమణిఁ ♦ వాని సోదరునకు
భార్యగాఁజేసిన ♦ పాపియితఁడు
ఆబాలవృద్ధంబు ♦ హా! యని ఘోషిల్ల
లంకఁగాల్పించు ని ♦ ర్లజ్జుఁడితఁడు
తే॥ గీ॥ ఉపద యేమనుకొంటివో ♦ యుల్లమందు
పాపపుంజంబులకు నాట ♦ పట్టువీఁడు
వీని వధియింపకున్నను ♦ వెలఁదిముందు
మా కులంబంతయును వేరు ♦ మాఁపుఁజుమ్ము.

వీనినిప్పుడు వధియింపకున్న ముందుముందేమునియో యేపాడు దేవతలో తమ్ము బాధించుచుంటినని జెప్పిరేని మనలంకమీదికిఁగూడ దాడివెడలును. అప్పుడు గోళ్ళతోఁ జీలెడుపనికి గొడ్డళ్ళతోఁ జిమ్మవలసివచ్చు. కాన మా కులంబునకంతయు వేరుపురుగయిన నీమానవాధముని వధియించి నిశ్చింతనుండెద. నీవు విచారంబుఁదక్కి యంతఃపురంబున కరుగుము.

మద—అయ్యో! నాథా! నేజెప్పిన దోకించుక నైనను వినిపించరు కదా? మీకేదైన ముప్పువాటిల్లిన నాగతి యేమికావలయు. నాపలుకాలకింపుఁడు. మీకిదే మ్రొక్కెద. (అని నమస్కరించును.)

చ॥ కరములుమోడ్చి వేఁడెద న ♦ కారణమింతచలంబు మానుమీ
నరులని నీమనంబునను ♦ నాథ! తలంపకుమయ్య వీరి నా
సరసిజనేత్రుండీ కరణి ♦ సంభవమందెను రాముఁడై ధరన్
మరణములేదు నీవలన ♦ మానుము వైరము దానవాగ్రణీ!
మీవలన వారు చావరు పై పెచ్చు యేదేని ముప్పువాటిల్లు.

మైరా—(కోపముతో) ఓసీ! యేటికీరితి వ్యర్థప్రసంగంబుల్లుఁ గావించెదవు. నాకేలకీడువాటిల్లును నీవెంతచెప్పినను నేను వీరివిడువను.

ఉ॥ భావమునందు భీతివిడు • భర్గుడుఁగాచిన నేటిరేయి నే
నేవిధినైన రాఘవుల • నిత్తు నికన్ బలి కాళికంచు నా
రావణుముందటన్ బలికి • రాక్షసులెల్లను నవ్వ వీరినే
లావుఁదొలంగి వీడినను • లాఘవమౌఁగద! శూరకోటిలోన్.
కావున వీరినేవిడువ.

మద—అయ్యో! "తనకుమాలిన ధర్మము మొదలుచెడ్డ బేరము" నుండ దన్నట్లు యెవరిబాగోగులు వారివిగాని యితరులకేల? ఆరావణుఁడు వారితో వైరముపెట్టుకొని తానుచెడినదిగాక మనలనుగూడఁ జెరుపనెంచెను గాఁబోలును. రావణునిముందట నాడినంతమాత్రమున మనకేమియెగ్గు? కావున నామాటలు మన్నించి వీరిని విడువుఁడు.

వైరా—(మహాకోపముతో) ఆ! ఏమీ? శూరులగువారికీరీతి నాడి తప్పుటకన్న నీచమున్నదే? ఏల యీరీతి నోటికివచ్చినట్లెల్లఁ బేలెదవు?

ఉ॥ ఓసి దురాత్మురాల! యిటు • లోడక నోటికివచ్చినట్లుగా
దోసములాడ సాగితివి • తుచ్ఛనిమానవుఁ జెడ్డ జేసినా
వాసిఁదొలంగిపోవఁగను • వారకయీగతి నాడుచుండినన్
గోసెద నీదునాలుకను • గోమలిపంచుఁదలంప నియ్యెడన్.
నాకేమో కీడువాటిల్లునని యొకమానవాధము నేమోపెద్దఁ గావించి యేమేమో కాఁకులు గూయసాగితివి. అపును నీకింత చనువొసంగుట నాదేలోపము. ఆఁడుదానవగు నీకేలయీప్రసంగము. ఇఁక నీవిషయంబును గురించిమాటలాడిన నిన్నుమన్నింపను. నేనిదే పోవుచుంటిని. నీవరుగుము.

(అని నిష్క్రమించును.)

(మదనమాలిని నివ్వెరపడి చూచుచుండును.)

కుంద—అమ్మా! యీయనమనన్నెరింగియుండియు నేలయింతదూరము చెప్పితిరమ్మా!

మద—(నిట్టూర్పువిడచి) నిజము! కుందలతికా! నిజము.

తే॥ గీ॥ కరుణయనుమాట యెఱుఁగని • కఠినుఁడనుచు
మనముజెప్పెడి మంచిని • వినఁడటంచు
మొదటినుండియు నెఱిఁగినే • మోసపోతి
బేలనైతిని నాబుద్ధి • కాలిపోను.
అకటా! ఎట్టి కట్టిదంపువల్కుఁ బల్కెనో? నేనాడిన దుర్భాషలకు నానాలుకఁ గోయునట. ఔరా! ఏమి! మూర్ఖత్వము. కానీ! కానున్నది కాకమానదు.

మనో—ఆలయంబున కరుగుదమా?

మద—వలదు వలదు. నేఁ డెచ్చటికినిఁ బోవలదు. అచ్చట జరుగఁబోవు ఘోరమును మనము చూడఁజాలము. ఉదకంబులఁ దెమ్ము. శుచినై యిచ్చటనే దేవిని ధ్యానించి మనసాధంబున కరుగుదము.

మనో—(నిష్క్రమించి పాత్రతో [illegible] ప్రవేశించి పాత్ర[illegible]ను.)

మద—(కాళ్లు చేతులు తుడిచికొని, కన్నులు మూసికొని చేతులు జోడించి)

శా॥ ఓసర్వేశ్వరురాణి! విశ్వసృజనీ! • యోపాపవిధ్వంసినీ!
యోసర్వామరపూజితాంఘ్రికమలా! • యోభక్తసంపూజితా
యోసర్వాయుధశోభితాంచితకరా! • యోరాజరాజేశ్వరీ!
నీసేవాలసనై మెలంగెడి నన్ • నిత్యంబు రక్షింపుమా
మఱియు నోజగన్మాతా!

ఉ. నీకరుణావిశేషమది • నెక్కొననేని జగంబులందుఁ దా
నేకలుషాత్ముఁడైనను స • శే గుణవంతుఁడు కాకపోవునే?
నీకరుణావిలోకనము • నిల్పి మదీయవిభున్ గుణాఢ్యుఁగా
వేకఁదలిర్పఁజేయఁగను • వేఁడెదనమ్మ జగత్కుటుంబినీ!

హేజననీ! యనుదినంబును నిన్నతిభక్తిం బూజసేయు నన్నను గ్రహించి పూర్వభవార్జిత పాపసంచయంబున కనుగుణంబుగ లభించిన మత్ప్రాణేశ్వరుని దుష్టకృత్యంబులనుండి విముఖునిగాఁ జేయ నిన్నిదే ప్రార్థించెద, (కన్నులు దెఱచును.)

కుంద—అమ్మా! సౌధంబున కరుగుదుమా?

మద—పోదము పద. (అందరు నిష్క్రమింతురు. తెఱపడును.)

చతుర్థాంకము సంపూర్ణము.

శ్రీ ఆంజనేయార్పణమస్తు.



శ్రీ

శ్రీకాళగమణసహాయం.

శ్రీ ఆంజనేయస్వామినేనమః.

మారుతి విజయము.

పంచమాంకము

ప్రథమరంగము—పాతాళలోకము

[ఆంజనేయుని ప్రవేశము]

ఆంజ—ఆహా! ఏమీ! ఈదానవుని పురరామణీయకము. రావణుని పురంబుకన్న వేయిమడుంగులు వైభవంబుచే నలరారుచున్నది. ఇంతవర కెచ్చటను రాక్షసుల వత్తిడి కలుగలేదు. అల్లదే! దానవుని నగరద్వారము. అచ్చట రాక్షసవీరులు గాపుండి నట్లు కాన్పించుచున్నది. కానిమ్ము. "రోట దలనుంచి రోఁకటిపోటునకు వెఱచువెట్టి" రీతి నీదానవులకే భీతిల్లిన ముందు జరుగవలసినదంతయు నెట్లులగు? (పరిక్రమించి) ఆహా! ఈదానవులు మద్యపానమత్తులై దేహంబులు మఱచి యెట్లు దంతులు వైచుచున్నారో!

సీ. సురలోనఁ దనరూపుఁ ♦ జూచి మోసలుదువ్వి
తలయూఁచి తనుమెచ్చు ♦ దనుజుఁ డొకఁడు
నీడనుజూచి యి ♦ ట్లాడుమా యనిపల్కి
యాడెడు నల్లదే! ♦ యసురుఁ డొకఁడు
పెఱవాని వీఁపుపైఁ ♦ జఱచుచు నెలుగెత్తి
పాడుచుండెడు సుర ♦ వైరియొకఁడు

సురపాత్రఁగొని త్రాఁగఁ • జూచి పైకొని, కొంచు
పలుగువాతెడు రాత్రి • చరుఁడొకండు
తే॥ గీ॥ చాల వెడమాటలాడు పి • శాచియొకఁడు
లావుదఱుఁగ నిలఁబడు ప • లాశియొకఁడు
ఔర! కాదంబరీపాన • హర్షమునను
దనువు తెలియఁగనిగతిఁ దోఁచు • దనుజు లరిగో!!

ఇట్లు మదిరాపాన విహ్వలమానసులగు వీరిని వధియించు టెంత పని! ఇంతకును రామచంద్రుని కేమియుకీడు వాటిల్లకుండినగద? నేనుండగ రామచంద్రున కెట్లు కీడువాటిల్లును? వాటిల్లకుండఁ జేయునదేమి? ఈదానవునివీట రామచంద్రుని జాడ నరయుట దుస్తరముగదా? అడుగడుగునకును రక్కసులతోఁ బోరు నేనెట్లు రామచంద్రుజాడ నరయఁగలను? అదిగో! ఎవ్వరో వచ్చుచున్నారు. (పరికించి చూచి) స్త్రీవ్యక్తివలె నున్నది. ఈమెనడిగిన రామచంద్రునిజాడఁ దెల్పునేమో? మఱి! ఈమె కూడ రాక్షసాంగనయై యుండనోపు. అట్టియెడ [illegible] ద్రునిజాడ నెఱిఁగించునా? కానిమ్ము. అడిగిచూచెద.
(దోర్దండి బిందెపుచ్చుకొని ప్రవేశించును.)

దోర్దం—(ఆంజనేయుని జూడకయె) అయ్యో! రామచంద్రా! నీవి మాయదారి రక్కసునిచేత నెట్లుచిక్కితివి తండ్రీ! నినుఁగన్న సీతలిదండ్రు లెంత దుఃఖించుచుండిరో కదా! ఈ కఠినాత్ముని కెన్నటికిని చావు లేకున్నది. నాభర్తను జంపించి నాకొమరుని బందిగా నొనరించిన నీ కఠినాత్మునకు సోదరుఁడైననేమి? మఱొకఁడైన నేమి? వీనినుండగముల కంతము లేకున్నదికదా?

ఆంజ—(తనలో) ఏమిది! ఈమె రామచంద్రుని స్మరించుచున్నది. ఈమె పైకిఁజూడ రాక్షసాంగనవలె నున్నది. ఈదానవుని వీటనుకూడ రామనామము స్మరించువారలు గలరని తోఁచు

ఆహా! దానవుని శాంబరీవిద్యాప్రభావంబుచే నొడలెఱుంగక నిశ్చేష్టులైయుండు వీని నెంతమేల్కొలిపిన నేమిలాభము. ఇంక కర్తవ్యమాలోచించుట మేలు.

ఉ. కంటిని రామచంద్రుని పె • కార్యము మించకమున్నె యింకము
క్కంటియెదిర్చినన్ వెఱవఁ గష్టములన్ని దొలంగిపోయె నా
కొంటెను దానవాధముని గ్రొవ్వడఁగించుటదక్కఁగాన నా
తుంటరి బచ్చుగాని నిదె • ద్రుంపఁగ యోజనసేయఁగావలెన్.

ఇంక దానవుని వధించుట కెట్లు చొప్పడు? పోనీ! రాజపుత్త్రులు సుఖులై యుండిరకదా! వీరిఁగొని చనిన— ఛీ! యివి యేటి మాటలు? అట్లయిన మైరావణునికంటె నాంజనేయుఁడే దొంగయని లోకులనఁగలరు? శ్రీరామచంద్రుని యనుగ్రహ మున్నచో యీదానవుఁడొక లెక్కయా? సచరాచరంబగు నీజగంబంతయు నొక్క క్షణంబులో భస్మంబొనర్పనే? (ఆలోచించి) నేనీదానవులతోఁ బోరుచుండిన మాయావినిఁ డగు దైత్యుండు వీరల కేదైన నపాయమొనర్చునేమో కదా? యిప్పుడేమి చేయవలసియుండును? (ఆలోచించి) భక్తజనవత్సల యగు నీదేవిఁ బ్రార్థించెదఁగాక! హే జననీ! ఇదే భగవంతుండగు రామచంద్రుఁ డనుజునితోఁగూడ దైత్యనిర్మిత మాయావాగురంజిక్కి మిసిమింతుఁడై యున్నవాఁడు. ఈసమయంబున వీరిఁగావ నీదే భారము.

ఉ॥ తల్లిరో! నీప్రభావము వి • ధాత్రుఁడు సైతమెఱుఁగజాలఁడు
త్ఫుల్ల సరోజనేత్రి! నినుఁ • బూనిభజించినవారి నెల్ల నీ
చల్లనిచూపులన్ దనిపి • సర్వసుఖంబుల నిత్తుగాదె సం
పల్లలితాంగి ప్రోవుమిఁక • భావమునందు దలంతు గాళికా!

మఱియు—

ఉ. మొక్కలుఁడైన రక్కసుఁడు • ముచ్చిలి దెచ్చెను వీరిదాఁచు నీ
నక్కటికంబుమాని నుప • హారముసంగఁగ నంతెగాదె నే

మక్కువమీఱ నీకిపుడు ♦ మానుగ రక్కసిజేనితోడ నీ
రక్కసిమూఁకనంతయును ♦ రమ్యగతిన్ బలియిత్తుజూడుమా!

కావున నీకు బలిదానంబు సమకూర్చునెడ వీరినిర్వుర శత్రువులకుఁ జిక్కకుండ నిరతము నాక్రిందనునిచి కాపాడవేఁడెద.

కాళి—ఆంజనేయా! రామభక్తుఁడవై రామకార్యార్థివై యేతెంచిన నీవు మాకెంతయుమాన్యుండవు. కావున వీరినిఁ నేగాపాడుచుండెద. నీవరిగి దానవులవధియించి విజయుండవై రమ్ము. పొమ్ము.

ఆంజ—మహాప్రసాదము. ఇప్పటికి కృతకృత్యుండనైతి. రాజపుత్రులు సురక్షితులైరి. ఇఁక సన్నద్ధుండనై దానవులపై కరుగవచ్చు.

శా॥ ఓహో! దానవులార! మీవిభుఁడు గ♦ర్వోన్మత్తుఁడై చోరతన్
ద్రోహస్వాంతముతో రఘూద్వహులఁ దాఁ♦దోడ్తెచ్చెఁగా? మున్న నే
సాహాటంబుగ వారినిర్వుర నిదే ♦ వైళంబ గొంపోయెదన్
బాహాబాహ్యుద్రేకమెలర్ప నష్టపముఁడీ ♦ వారింపఁగాఁ గల్గినన్.

ఆ వీరాలాపంబుల నాలకించి యాధ్వజస్తంభము నొద్దఁగాపుండిన రక్కసులందరుఁ గలవరమొంది యీదెసకే వచ్చుచున్నారు. వీరితో నీవిషమతలంబున బోరుటకంటె నాసమతలంబున బోరెదఁగాక. (అని నిష్క్రమించును)

—♦ తృతీయ రంగము ♦—

రంగము—పాతాళలంక

[లంబకర్ణుని ప్రవేశము]

లంబ—నేటికి బదునైదుదినములక్రిందట దేవిగారి యానతిచొప్పున నామెజనకుని గృహంబునకరిగితిని. ఇచ్చటి విశేషంబులేమియు దెలియవయ్యె. ఇచ్చటివిధంబునుజూడ నెద్దియో సమరంబొనఁగూడినట్లు తోఁచుచున్నది. ఎవ్వరినిజూచినను నాయుధంబులఁబూని యటునిటు పరుగెత్తువారుగానుండిరి. అల్లవె! రక్కసుల సింహనాదంబులు. తప్పకేదియో సంగరంబు తటస్థించినట్టు తోఁచుచున్నది. ఎవరిని బలుకరించినను నొక్కరుఁ బలుకకుండిరి! ఎవ్వరితో నీసమరము సంభవించెనో? దేవతలందరిదివరకే మా మహారాజుగారిచే నోడింపఁబడిరికదా! తిరుగ వారెన్నటికి రాఁజాలరు. అల్లదె! ఎవఁడో తల విఱియఁబోసికొని రొఁజుచు నీవైపునకే పరుగెత్తుకొని వచ్చుచున్నాఁడు. వీనివైఖరిఁజూడ యుద్ధభటునివలెఁ గాన్పించుచున్నాఁడు. వీనినడిగి తెలిసికొనెదఁగాక (పరికించిచూచి) ఎవరోయనుకొంటిని మాపంచజనుఁడే (అప్పుడు రొఁజుచు తల విరియబోసికొని ఖడ్గము చేతఁబట్టుకొని పంచజనుఁడు ప్రవేశించును)

లంబ—ఓరీ! పంచజనుడా! ఏల రొఁజుచువచ్చుచున్నావు?

పంచ—ఉండు. ఇప్పుడుకాదు (అని పోబోవును)

లంబ—(చెయ్యిఁబట్టుకొని) ఆఁగు నీవెచ్చటనుండి వచ్చుచున్నావు? ఏమివిశేషము జరుగుచున్నదో చెప్పు. నేను యీమధ్య గ్రామములో లేను.

పంచ—వదలు నేను యిప్పుడేపోయి మన మహారాజుగారితో మన వ్యాఘ్రదత్తుని మరణవార్త నెఱింగింపవలయు.

లంబ—ఏమీ! మన వ్యాఘ్రదత్తుని మరణవార్తయే? ఆతఁడెట్లు మరణించెను.

పంచ—నీ గ్రామములో లేవా? ఎచ్చటికరిగితివి?

లంబ—లేను! దేవిగారి పనుపున నామెజనకుని గృహమునకు.

పంచ—అట్లయిన చెప్పెదవినుము. మన మహారాజుగారు నిన్నటిరేయి యెచ్చటినుండియో యిద్దఱునరులను మన కాళికాదేవికి బలియిచ్చుటకై తెచ్చి వారినిర్వురను గాళికాలయంబున నునిచి నేటియుదయంబున బలియిచ్చుటకు నిశ్చయించెను.

లంబ—నరులనా? బలియిచ్చుటకా? ఏల? ఎవరువారు?

పంచ—ఏమో అదంతయు నాకుఁ దెలియదు. వారిపేర్లు రామలక్ష్మణులఁట.

లంబ—సరే! అటుపిమ్మట!

పంచ—ఇదియిట్లుండ నేటియుదయంబున నెచ్చటినుండియో యొక కోఁతి మనవీడుసొచ్చి యెవ్వరికిన్ గనుపడకుండ కాళికాలయంబునన్ సొచ్చి యందున్న సరుల నిర్వారను దాఁచి యంత విజృంభించి మనరాక్షసవీరుల ననేకుల వధియించెను.

లంబ—(ఆశ్చర్యముతో) కోఁతి మనరాక్షసవీరుల ననేకులఁ జంపెఁగా?

పంచ—కోఁతియనఁబోకు! వాఁడెక్కడకోఁతి ధ్వజస్తంభమునొద్దఁ గల రాక్షసవీరుల దొంబదికోట్లమందిని సంహరించె. ఇంక ఘటికి, సుచర్మిక, వ్యాఘ్రజిత్తాది మంత్రులను, తక్కిన దండనాథులను మడియించె. మహారాజుగారొక్కఁరు మాత్రము మిగిలియున్నారు.

లంబ—అయ్యో! మంత్రులందరు నశియించిరే! దేవతలతోఁ బోరు సల్పినప్పుడైన నింతమంది చావలేదే? వీఁడు వానరుఁడుగాఁడు. ఇది యేదోమాయగానున్నది.

పంచ—కాకపోయిన మనమిదివరలో వాలి మొదలయిన వానరులను జూచియుండలేదా? వారిపరాక్రమములను వినియుండలేదా? వారికింత బలపరాక్రమములెక్కడివి?

(తెరలో) ఓరోరి! తుచ్ఛదానవులారా! పాఱకుఁడు.

ఉ॥ పాఱెదరేల? భీతిమెయిఁ ◆ బ్రాణము లింతటితీపి తోఁచెనే?
దారుణభంగి జీవతతి ◆ దద్దయు మున్నటు మ్రింగినప్పుడీ
తీరుఁ దలంపఁగూడదొకొ ◆ తేకువనీడి తొలంగినంతనే
దీరునె మీకు మృత్యువది ◆ ధీరతనిల్వుఁడు పాఱిపోకుఁడీ!!

పంచ—(వణఁకుచు) వింటివా! ఆవానరాధముని కంఠధ్వని!

లంబ—పిడుగుబోలిన యీకంఠధ్వని వానిదేనా?

పంచ—అదిగో! ఈవైపునకే వచ్చుచున్నాఁడు.

లంబ—అయ్యో! ఏమిగతి. మనమీవైపునకు బరుగెత్తుదము పద!

(నిష్క్రమింతురు)

(ఆంజనేయుఁడు "పాఱెదరేల" అను పద్యముచదువుచుఁ బ్రవేశించును.)

ఆంజ—(వీరావేశముతో) ఎఁడీ! ఒక్కదానవాధముండును గాన్పింపఁడే? వీరునుగూడముందు వారిమార్గమునే యనుసరించిరి. కానున్న నీపిపీలికపందలా! నన్నుఁ జయించునది? ఇప్పటికిఁ బేరుగల్గిన దానవవీరులందరును మడసిరి. వీరును రావణుని లంకయందలి రక్కసులకెందును దక్కువకారు. ఇప్పుడు నాచేమడిసినవ్యాఘ్రజిత్తుని పరాక్రమ మత్యంతస్తోత్రజనకమైయున్నది. మున్నింద్రజిత్తాదులతోడఁ బోరినప్పుడుఁ గూడ నీ లాఘవలక్ష్యశుద్ధులచ్చటఁ గానఁబడలేదు. (తెరలో గలకలము) ఏమిటీకలకలము తిరుగ దానవుండెవ్వఁడైన యుద్ధంబునకుఁ గడంగెనా? వచ్చిన నింకెవ్వరువత్తురు? నారాక్షసాధముండగు మైరావణుండే రావలెను. కానిమ్మెవ్వరు వచ్చిననేమి?

(తెరలో) ఓహో! దానవవీరులారా! ఏల యీరీతి భయవిహ్వలులై పాఱెదరు. నిలుఁడు నేనిదేవచ్చుచున్నాను.

శా॥ ఏమీ? దానవులార! మీర లిటు ◆ మున్నింద్రాదులన్ గెల్చుసం
గ్రామోత్సాహములెల్ల వీడి యనిబా ◆ ఱన్ జెల్లునే? వైరిమీ
సామర్థ్యంబులఁ జూచి నవ్వఁడొకొ మీ ◆ శౌర్యంబు లేమాయె? ని
స్సీ! మీకేటికి పాఱఁగన్నడి వి ◆ స్ఫీతంబుగాఁ బోరుఁడీ!!

ఆంజ—వీఁడే మైరావణుఁడు. రానిమ్ము వీనిపనిఁ బట్టించెద.

(మైరావణుఁడు పంచజనుఁడు ప్రవేశింతురు.)

మైరా—ఓరీ! పంచజనుఁడా! వీఁడేనా యావానరాధముఁడు.

పంచ—చిత్తము దేవా! వీఁడే యావానరాధముఁడు.

మైరా—(ఆంజనేయుని దిక్కై) ఓరోరి! వానరాధమా?

ఉ॥ ఎవ్వఁడవీవు? ఏమిపని ♦ కిచ్చటకున్ జనుదెంచినావు ని
న్నెవ్వరు బంపినారలిటు ♦ లేటికిఁ జంపితి నాదుసైన్య మిం
దెవ్వరు నీకుఁగూర్తురివు ♦ డింతయుఁ దెల్పుము దెల్పవేని నీ
క్రొవ్వడఁగించి ప్రొద్దు కొమ ♦ రుండు వసించెడిచోటి కంపెదన్.

నిక్కంబించుకైన దాపకుండ నెఱింగించిన నినుమన్నించెద.

ఆంజ—ఓరోరి! నిశాచరాధమా! నీవా నన్ను మన్నించువాఁడవు?

చ. దనుజకులాధమా! వినుము ♦ తస్కరురీతినిఁ జొచ్చి మాయచే
దినకరవంశవర్యులగు ♦ దెచ్చుట లిచ్చట సాగవింక మ
త్సునిశితవాలరోమమున ♦ జట్టి జగంబులు బిచ్చలింప న
న్ననజభవాదులడ్డపడ ♦ వచ్చినఁ జంపెదఁ గాచికొమ్మికన్.

అయినను నాకులగోత్రంబు లడిగినప్పుడు జెప్పకుండుట పాడి
గాదుగావునఁ జెప్పెద వినుము.

చ॥ అడిగితివీవుగాన విను ♦ మంజనికిన్ బ్రియనందనుండ! నా
యొడయఁడు రామచంద్రుఁడు! మ ♦ దోద్ధతి నాతనిదెచ్చువిన్న వే
మడియఁగఁజేతుఁ బేరు హను ♦ మంతుఁడు మాటలిఁకేల? రోరి! నీ
దుడుకుఁదనంబు పోకడలఁ ♦ ద్రుళ్ళడఁగించెద సంగరంబునన్.

మైరా—ఏమీ! నీవా! నాత్రుళ్ళడఁగింపునది!

శా॥ ఔరా! యెంతటివింతగాంచె నిపుడా ♦ హా! వానరుల్ శూరతన్
ఘోరాజిన్ సురవైరివీరుల వెసన్ ♦ గూల్పంగ మున్నెన్నడీ
తీరుల్ జూడఁగలేదు మేమెచట నీ ♦ ధీరోక్తులింకేల? నో
శూరమ్మన్య! చలింపకింక నిలుమీ ♦ శూరుండవే యైనచోన్.

మఱియు.

ఉ. చోరునిరీతి నాపురము ♦ జొచ్చితి వంతటఁబోక దేవికా
హారము సేయఁదెచ్చిన న ♦ రాధములన్ గొని డాఁచినాఁడవీ

బీరములేలబల్కెదవు ♦ భీతిఁ దొలంగక నిల్వుమింక నీ
శూరతయెట్టిదో గనెదఁ ♦ జూపఁగరమ్మిఁక వానరాధమా.

ఆంజ—నిజము.

శా॥ ఔనౌ! వింతగఁదోఁచు నీకిపుడు ముం ♦ దాలంబునం దద్ధటిన్
బ్రాణంబుల్ వెసఁగోలుపోవునెడలన్ ♦ భావంబునం దెంతువో!
కీనాశాధమ! మద్బలంబుఁ జలమున్ ♦ గేడింతువే? మమ్ములన్
గానీ! చూచెదవీవనేచరుని వి ♦ క్రాంతింక యుద్ధంబునన్.

మత్తకోకిల.

పాటిపోకుము నిల్వుమింకను ♦ పల్కెనాఁడవు బీరముల్
చోరుగీతిని రాముఁ దెచ్చెడి ♦ చొప్పలిచ్చట సాగునే
వీరు లెప్పుడు వట్టిమాటల ♦ వేరమీఁగఁ దలంతురే?
మోగయెత్తి మొఱుంగు కుక్కది ♦ ముచ్చునెప్డు గలంచునే?

మైరా—ఓరోరి వనేచరాధమా! ఎంతవాఁడవైతివి?

ఉ. నీవిటు కండక్రొవ్వున గ ♦ ణింపక నన్నుఁ దృణీకరించెదే
నీవనెంత దేవతలు ♦ నిక్కము నన్నునిఁ గెల్వఁజాలరా
రావణుఁడంచు నెంచితివో! ♦ రజ్జులు ప్రేలితి వింక వీఁడు మై
రావణుఁ డీతనిన్ జెనక ♦ రాదనమీ హరికైన వానరా.

ఉ. అంజలిఁజేసి వేగశర ♦ ణార్థిని నన్నికఁ బ్రోవుమన్న నీ
యంజికఁదీర్చి ప్రోచెద న ♦ హంకృతితోడ మెలంగితేని వే
భంజనసేతు నాలమున ♦ భర్గుఁడు తోడయి వచ్చెనేనియున్
గొంజక వేఁడు మల్లయినఁ ♦ గోపమువీడి త్యజింతు నాజిలోన్.

ఆంజ—ఓరోరి! విశాటా! ఏమంటివి?

చ॥ శరణని వేఁడు మాయన ని ♦ శాచర సిగ్గదియోలలేదు నీ
శరయఁగ నెందరీగతి ర ♦ ణావనిఁగూలిరి రాక్షసాధముల్
గరువమువీడి వీనిటు ♦ గన్గొనియైనను జావునందు సు
స్థిరమగుపూన్కితోడ నరు ♦ దెమ్మిఁక బీరములేల పల్కఁగన్.

రావణునికంటె నీవుమాత్ర మెక్కుడువాఁడవా?

సుగంధి.

వీరివారి మాటలేల ♦ వీరమున్న దిమ్మెఁగన్
పాఱుబోతుఁ దనముదోఁపఁ ♦ బల్కనేల వీరముల్
పౌరుషంబు జూపినన్ను ♦ పారఁదోలితేనియున్
శూరుఁడంచు నిన్ను మెత్తు ♦ జల్కుఁ జూతు లేనిచోన్.

మైరా—(కోపముతో)

సుగంధి.

వారివీరి కూల్చితంచు ♦ పల్కనేల కోరి నీ
వీరమంత నేటఁగల్పి ♦ బిల్కుమార్తు నాజిలో
నూరకింక ప్రేలనేల ♦ నుక్కడంతు నిన్నిదే
పాఱిపోకనిల్వుమింక ♦ పాఱుబోతువానరా.

అల్లదే! ఆసమస్థలమునఁ బోరుదమురమ్ము.

చతుర్థరంగము—కాళికాలయము.

[ఆంజనేయుఁడు ప్రవేశించును]

ఆంజ—ఆహా! ఇది యేమి చోద్యము? ఈదానవు నెన్నిమాఱులు వధించినను వెనువెంట సజీవుఁడై యుద్ధమునకుఁ గడంగును.

ఉ॥ అక్కట చోద్యమయ్యెడ్ని ♦ నాహవమందిటు లెన్నిమాఱులీ
రక్కసు నుక్కడించినను ♦ గ్రమ్మఱజీవమువచ్చి లేచునా
కక్కజమయ్యె వీనివిధ ♦ మారసిజూచిన దీని మర్మమిం
కక్కట దెల్పువారెవరు? ♦ హా! యిఁక వీనివధించుటెట్లొకో!

సకలదానవ మర్మవిదుండగు మావిభీషణుండైన నిచ్చట లేఁడయ్యెనే! అతఁడు జెప్పినదంతయు నిక్కవంబ. వీఁడు సంగరంబునఁ జావఁడు. దీనికేదయిన మర్మముండితీఱవలయు. దాని

నెఱిఁగించువారెవరు? (ఆలోచించి) భక్తాభీష్టప్రదాయినియగు నీకాళికనడిగెద. హే! జగజ్జననీ!

ఉ॥ తల్లిరో! నీవెఱుఁగని యు ♦ దంతము లీ భువనంబులందు లే
వెల్లజగంబులన్ గరుణ ♦ నేలెడి మేల్దొరసానివీవ నీ
ప్రల్లదుఁడిట్లు చావమికిఁ ♦ బ్రాణములీగతి వచ్చుచుంటకున్
దెల్లముగాఁ గతంబెఱుఁగఁ ♦ బల్కుము వేఁడెదనమ్మ శాంకరీ॥

కాళి—ఆంజనేయా! ఈరక్కసుండు తపంబాచరించి పరమేష్ఠిన్ బ్రసన్నునిఁ గావించుకొని సంగరంబునఁ జావులేకుండఁగను వరంబుఁబడసి తన తపోమహాత్మ్యంబున దన ప్రాణంబులైదింటిని నైదుభృంగంబులుగా నొనర్చికొని సప్తసముద్రంబుల కవ్వలనొక తాళవనంబునందొక వల్మీకంబున నొకబరిణయందునిచి సురక్షితంబుఁగావించె. ఈదానవునికిఁ దిరుగ జీవంబువచ్చునంతలో నెవరిగి యీభృంగంబులన్ బరిణె గొనివచ్చి వీనిపై నునిచి యా భృంగంబుల వధించితివయేని వీఁడంతంబునొందు. గాన సర్వరంబయట్లుగావింపుము. నీకు మేలయ్యెడిని. (అనియంతర్ధానమొందును)

ఆంజ—అహో! ఈదానవుని చాతుర్యము. ప్రాణంబులైదింటిని తుమ్మెదలుగావించి సప్తసముద్రంబుల కవ్వల నొరులెఱుఁగకుండ దాచెఁగా! ఈదేవి నెఱిఁగింపకున్న వీనివధియించుటకు సాధ్యముగాదు. వీఁడన్నిటన్ సమర్థుండు. వీనినిచ్చటనే డించి యేనేగిన సజీవుండై యింకేమియొనర్చునో? గాన వీనిమచ్చరంబులకుఁగట్టి గొంపోయెద. ఇంకనాలసించినఁ గార్యంబుఁ జెడును. ఇదేపోయెద. (తెరపడును)

—* పంచమరంగము. *—

(ఆంజనేయుండు చేతనొక బరిణెను ధరించి కాలికి మైరావణుని గట్టుకొని ప్రవేశించును.)

ఆంజ—ఇప్పటికిఁ గార్యసాఫల్యమైనది. ధన్యుఁడనైతి. ఈదానవుం డింకను సజీవుండు కాలేదు. (కాలికట్టువిప్పును. మైరావణుండు లేచును.)

మైరా—ఓరోరి! వానరాధమా! నిలునిలు! నిన్నిపుడె యంతమొందించెద.

ఉ. ఓరి వనేచరాధముఁడ! యోరి దురాత్ముఁడ! యోరి ద్రోహి యీ
సారి నినుం వధించెదను సాగవు ముందటిరీతులింక నీ
తీరున నింతవట్టులిటు ధీరత నిల్చితి సంతసించితిం
శూరుఁడవైన నిల్వుమిఁకఁ జూపెద నీకిదె మత్ప్రతాపమున్.

(అని సమీపించి చేతియందలి బరిణెఁజూచి తనలో) అక్కటా! ఇఁకఁ జచ్చితిని. వీనికీమర్మ మెవ్వరు చెప్పిరో! ఈ తెఱంగు నాకుఁదక్క నింకొరులకు దెలియదు! వీనికెట్టు దెలిసెనో! ఇంకేదిదిక్కు! పుట్టిననాటనుండి నేనొనర్చిన దుండగంబుల కిది నేఁ తుదికాఁబోలును? ఈలేనిపోని కలహంబు నేనేల తెచ్చిపెట్టుకొనవలె. నా ప్రియసతి నాకెంతయో బోధించెనుగదా? ఆమెపల్కులు గూడ పెడఁజెవిం బెట్టి మీఱుమిక్కిలి యామె ననరాని మాటలంటినే! ఆమెమనసెంత నొచ్చెనో? ఇప్పుడేమి సేయుదును? వీని నేవిధంబున మాయఁజేతును. (ప్రకాశముగా) వానరవర్యా! నీపరాక్రమము నాకెంతో యాశ్చర్యముఁగల్గించుచున్నది. నిక్కముగ నీతోఁ బోరవలెననుత్సాహములేదు. ఇంతటి పరాక్రమవంతుఁడవైన నీతో నెయ్యమొనర్ప నామనం బుత్సహించుచున్నది. నీకేమి కావలయునో చెప్పుము. శీఘ్రంబున నొసంగెద. నీకును నాకును వైరంబుతోఁ బనిలేదు.

ఆంజ—(తనలో) ఓహో! ఏమీ! ఈదానవుని నక్కనైచ్యములు తనకవసానకాలము సమీపించినదని నిశ్చయించుకొని నాచేతి

యందలి బరిణెనుగాంచి దానినెట్టులైన మాయచేత హరియింపనెంచి యీప్రసంగమునకు దిగినాఁడు. కానిమ్ము తలంచిన కార్యంబుచెడును. (ప్రకాశముగా) ఓరోరి! నీచా! నీమాయలింద్రజాలంబులిదివరకే యంతరించె. ఇంకను మాయఁజేయనేల యుంకించెదవు. ఇదివరకొనర్చిన దుండగంబులు చాలవా! దేవతలను హింసించుటా! మునులను బాధపెట్టుటా! స్త్రీలను చెఱఁబట్టుటా! ఇవియవి యననేల! నీవొనర్పని దుష్కృత్యంబులెచ్చటను గానరావు. ఇట్లు ప్రతిజీవ భయంకరుండవై కాలంబు జరిపితివిఁక నీయంత్యకాలంబాసన్నమైనది. గాచికొమ్ము. నీచే హింసింపబడిన జీవరాసులన్నియుఁ దమకసిందీర్చుకొనుటకై గాచికొనియున్నవి! ఓరీ! తుచ్ఛుఁడా! ఇప్పుడైన నీయంతరాత్మ నిన్నుఁబీడించుచుండుట లేదా! ఆజన్మప్రభృతియొన్నడును దలంపని భగవంతుని యిప్పుడైన దలంపుము. ఇదేసిద్ధముఁగమ్ము

అనిజుట్టుపట్టి పడవైచి గుండెలపైఁ గూర్చుండి బరిణెతో తుమ్మెదల నలుపును, తెరపడును.]

పమాంకము సంపూర్ణము.



శ్రీ

శ్రీకాకుళరమణసహాయం.

శ్రీ ఆంజనేయస్వామినేనమః.

మారుతి విజయము.

—* షష్ఠాంకము. *—

రంగము—పాతాళలోకము.

(రాముఁడు, లక్ష్మణుఁడు, యాంజనేయుఁడు ప్రవేశింతురు.)

రాము—వత్సా! ఆంజనేయా! మనమిప్పు డెచ్చటనుంటిమి?

ఆంజ—దేవా! విన్నవించెద. తమరట్లు నాటిరేయి పేటికఁ బొందుంచఁబడి కాపఁబడుచుండ మైరావణుండు మిమ్ములఁ గికురించి మిమ్ము మాయచే మోహితులఁ గావించి యిచ్చటికిఁ గొని తెచ్చె.

రాము—ఏమీ! వాఁడు మమ్ములఁ గొనితెచ్చెనా? తరువాత.

ఆంజ—తరువాత నేను విభీషణునిచేఁ దెలుపఁబడి కొంతవడి శోకించి యావిభీషణునిచే దెలుపఁబడిన మార్గంబున నీపాతాళలంకఁ జేరితిని.

లక్ష్మ—ఇప్పుడు మనమున్నది పాతాళలంకయా?

ఆంజ—చిత్తము. అట్లీలంకఁ జేరి మైరావణుని చెలియలగు దోర్దండి తోడ మైత్రిఁ జేసికొని సూక్ష్మరూపంబున నామె జలకలశ

బున జేరి ముందు మిమ్ముల నాదైత్యాధముండు బలినొసంగుటకై సిద్ధమొనర్చియుంచిన కాళికాలయంబుఁ జేరి యాదేవిఁ బ్రసన్నురాలనుగాఁ జేసికొని మిమ్ముల నాదేవి రక్షణక్రింద నునిచితి.

రాము—ఔరా! ఆరాక్షసునిమాయ! ఇంతయొనర్చినను మేమెఱుంగఁ జాలమైతిమి. పిమ్మట?

ఆంజ—అటుపిమ్మట విజృంభించి యీలంకయందలి రాక్షసులనెల్ల సంహరించి తుదకు మైరావణునిఁగూడ నంతమొందించితిని.

రాము—ఆంజనేయా! నీవొనర్చిన యుపకృతికి విలువయెక్కడిది?

ఉ॥ వీరవరేణ్య! నిబుణాము ♦ వేయిభవంబులనైన దీర్పఁగా
భారముగాద మాకరయ ♦ భానుకులంబునకెల్ల నీవె యా
భారము నీ వనారతము ♦ ధారుణి మాయెడఁ జూపు ప్రేమకుం
మేరదలంప నెక్కడిది ♦ మేలిటు మెచ్చితి వానరాగ్రణీ!

ఆంజ—దేవాదిదేవా! శ్రీరామచంద్రా! ఏల యీరీతి మాయఁ జేసెదవు?

చ॥ మనుజవరేణ్య! నీవరయ ♦ మానవమాత్రుఁడవే దలంప న
వ్వనరుహగర్భ ముఖ్యసుర ♦ వందితపాదసరోజుఁడైన నా
వనజదళాక్షు నంశమున ♦ వారక జన్మమునందినాఁడ వీ
దనుజులఁ ద్రుంచుటెంతపని ♦ దారుణినాయక నీకుఁజూడఁగన్.

మఱియు

చ॥ అనఘచరిత్ర! నీవు జయ ♦ మంతయు నాకొడఁగూర్పనెంచి యీ
యనువున మిన్నకుంటివని ♦ యాత్మఁదలంచెద నట్లుగానిచో
మనుకులవర్య! యీజగము ♦ మన్పగఁ ద్రుంపగఁ జాలు నీవు చ
య్యనఁ గనువిప్పిచూడ దను ♦ జాధముమాయలు నిల్వనేర్చునే.

సకలజగజ్జాలంబులను నీమాయచే మోహితంబులుగా నొనర్చు

నిన్నారులు మాయలేమి చేయఁగలవు. భర్తృఁడగు నాకీర్తిఁ దెప్పింపనెంచి దనుజుని మాయకు వశుండవైనట్టు నటించితివి.

రాము—వత్సా! నీభక్తికి సంతసించితిని.

(దోర్దండి ప్రవేశించి)

దోర్దం—రామచంద్రా! శరణు. శరణు.

రాము—ఆంజనేయా! ఈమెయెవరు?

అంజ—స్వామీ! ఈమెమైరావణుని సోదరి. ఈమెభర్తయుఁ గొమరుండును విష్ణుభక్తులగుటచే నాదనుజుండీమెభర్తను జంపించి కొమరుని గారాగృహంబుననునిచె! నేనీమె సాయంబువలననె నిర్బాధకంబుగ నీలంకఁబ్రవేశింపగల్గితి. ఈమె దనుజకాంత యైనను చాలయోగ్యురాలు.

రాము—అటులనా? దనుజులయందుమాత్రము యోగ్యులగువారు లేరా? మనవిభీషణుఁడెవడు? ప్రహ్లాదాదులమాట వినుచుండుటలేదా? ఈమెపుత్రు డిప్పుడెచ్చటనున్నాఁడు.

అంజ—కారాగృహంబున.

రాము—ఆంజనేయా! వానిని కారాగృహమునుండి విముక్తునిగావించి నాయొద్దకుఁ దీసికొనిరమ్ము. వానిని నీలంకారాజ్యమున కభిషిక్తుని గావించెద.

అం—చిత్తము. అదియేనాకోరిక (అని నిష్క్రమించును)

లక్ష్మ—అన్నయ్యా! ఈ యాంజనేయుండు మనకొనర్చిన యుపకృతు లగణ్యములుసుమా!

చ॥ మునుపొకతూరి నేనటుల ♦ మ్రుక్కుడి రక్కసుశక్తిచేత మే
దినిప్రాణముల్ దొలుఁగ ♦ ధీరత జీవములిచ్చి కాచె నీ
దనుజునిచేత నేఁడిటుల ♦ దైన్యమునొందినఁ జూచి ప్రోచె నీ
ఘనభుజుప్రాపెగా! మనకుఁ ♦ గష్టములన్నిటిఁ బాయఁ జేయఁగన్.

రాము—నిజము లక్ష్మణా! నిజము. ఈ మహాత్ముని యవ్యాజకారుణ్యము చేతనే మనకి తవఱ కెంతలెంతటి యాపదలు వచ్చినను సులభముగాఁ దప్పిపోవుట తటస్థించినది.

(సుమతి యాంజనేయుఁడు ప్రవేశింతురు)

అంజ—వత్సా! సుమతీ! అదుగో! శ్రీరామచంద్రమూర్తి! దర్శన మొనర్చి జన్మసాఫల్యతఁ గాంచుము.

సుమ—చిత్తము (తనలో) ఆహా! ఏమీ! నాభాగ్యము.

మ॥ అరయన్ బద్మభవాదు ♦ లాత్మలను నత్యంతంబుఁ జింతించియే
పరమార్థిన్ గనఁజాలరట్టి ఘను నిన్ ♦ బద్మాక్షు లక్ష్మీపతిన్
సురసంస్తుత్యు మునిమానసాంబురుహహంసున్ గేశవున్ రాఘవున్
బరమేశున్ జూడఁగాంచఁగల్గితిని మ ♦ ద్భాగ్యంబు సామాన్యమే?

ఇట్టి యీమహానుభావుని దర్శన మొనర్చి నాజన్మము ధన్యము నర్చుకొనెద. (ప్రకాశముగా) హే! రామచంద్రా! శరణు. శరణు.

శా॥ ఓ కాకుత్స్థకులాన్వయార్ణవశశీ! ♦ యోధానువంశాగ్రణీ!
యో కోదండకళాప్రవీణచతురా? ♦ యోభక్తకల్పద్రుమా!
యో కంజాతభవామరార్చితపదా! ♦ యో జానకీవల్లభా!
నీకారుణ్యరసదృష్టిఁ దేల్పుము నన్ను ♦ నీవాడనో రాఘవా.

(అని పాదములపైఁ బడును.)

రాము—(లేవఁదీసి) వత్సా! నీభక్తికి సంతసించితి. నిన్నీలంకారాజ్యంబునకుఁ బట్టభద్రునిఁ గావించెద. ఆచంద్రతారార్కము మన్నామంబు జపియించుచు న్యాయంబుఁదప్పక ప్రజల బాలింపుచుండుము. దేవబ్రాహ్మణులయెడ నత్యంతభక్తితో మెలంగుము. ఆంజనేయా! భోగవతీజలంబులఁ దెమ్ము. (ఆంజనేయుఁడు నిష్క్రమించి జలకలశంబుతోఁ బ్రవేశించును. రాముండు కలశంబు నందుకొని సుమతిపైఁ జల్లును.) వత్సా!

నిన్నీ లంకారాజ్యంబునకు నధిపుంగావించితిని. నీకేమి కావలయునో వేఁడుము.

సుమ — దేవా! ఇంకను గోరఁదగిన దేమికలదు? పురాణపురుషుండవైన నీదర్శనభాగ్యంబు లభించె. నాకింక గోరఁదగినదేమియును లేదు. అయినను నిట్లగుఁగాక.

తే॥ గీ॥ ధరణి న్యాయంబుఁదప్పక ధరణిధవులు
పాలనము సేయుదురుగాత ♦ ప్రజలనెల్ల
నవని సస్యాఢ్యమై కడు ♦ నలరుఁగాత
క్షామరోగంబు లెల్లెడ ♦ సమయుఁగాత.

రాము — తథాస్తు! ఆంజనేయా! మనకొఱకు సుగ్రీవాదు లెదురు చూచుచుందురు. పోదము పద.

ఆంజ — చిత్తము. (అందరు నిష్క్రమింతురు.)

ఇది శ్రీకాళహస్తి రమణ వరప్రసాదసమాసాదిత కవితావిచిత్ర
సర్వసుధీజనమిత్ర, కోపల్లెవంశపయఃపారావారరాకా
సుధాకరాయమాన, కోదండరామయాభిదాన, సుధీ
మణిపుత్రరత్న, వేంకటరత్నాభిధేయ ప్రణీతం
బైన మారుతివిజయ మను దృశ్యప్రబంధం
బున షష్ఠాంకంబు సర్వంబును
సంపూర్ణము.

శ్రీకాళహస్తి రమణార్పణమస్తు.

శ్రీ శ్రీ.

28—9—41 ఆదివారము

'మధ్యయుగమునాటి ఆంధ్రదేశము' (ఉపన్యాసము)—

శ్రీయుత DR. మారేమండ రామారావుగారు,
M.A., Ph. D.,
(గుంటూరు హిందూకళాశాలోపన్యాసకులు.)

29—9—41 సోమవారము

'తులసీదాసు' (ఉపన్యాసము)—

శ్రీయుత పండిత కర్లపాలెం నాగేశ్వరరావుగారు.

'ప్రేమచందుని కళానైపుణి' (ఉపన్యాసము)—

శ్రీయుత ఇలిండ్ర రంగనాయకులు గుప్తగారు,
M.A., LL. B.,
(గుంటూరు హిందూకళాశాలోపన్యాసకులు)

ఉపన్యాసములన్నియు సాయంత్రము ౬ గంటలకు ప్రారంభింపబడుచుండును.

ప్రతి దినమునను నికేతనపాఠకసభ్యులలో నొకరిద్దరు యేదే నొక విషయముపై ప్రసంగించుచుందురు.

అవకాశమునుబట్టి హరికథలు, పురాణకాలక్షేపములు గూడ యేర్పాటుకావింపబడుచుండును.

30-9-41 మంగళవారము

23 వ వార్షికసభాకార్యక్రమము

(సాయంత్రం 4-30 గంటలకు ప్రారంభము)

ఫొటో

దైవప్రార్థన

అధ్యక్షుని ఎన్నిక

వార్షికనివేదికాసమర్పణము

అధ్యక్షుని తొలిపలుకులు

ఆటల విజయులకు బహూకరణము

శబ్ద, నేత్రావధానములు — చి॥ కర్ణ రాజా శేషగిరిరావు, చి॥ బెళ్ళ వేంకటేశ్వర్లు } విద్యార్థులు

'గ్రంథాలయములు - స్త్రీవిద్య' — చి॥ కర్ణ ఆదిశేషభూషణాంబ
(ఉపన్యాసము) (8 సంవత్సరముల బాలిక)

ఇతర యుపన్యాసములు

అధ్యక్షుని సభాముగింపు వచనములు

వందన సమర్పణము

లక్ష్మీ పవర్ ప్రెస్, తెనాలి.

END OF
TITLE